# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 122 | గురువారం 1 -05 -2025 | పేజీలు : 12 | వెల - 3


## యునిసెఫ్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ఒప్పందం



**యువతకు నైపుణ్యాభివృద్ధి, సాధికారతకు యునిసెఫ్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం**

**2 లక్షల మంది విద్యార్థులకు వ్యాపార నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యం**

**మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎంవోయూ**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ, యువకులకు నైపుణ్యాభివ ృద్ధి మరియు సాధికారత కల్పించేందుకు యునిసెఫ్‌తో ఏపీ నైపుణ్యాభివ ృద్ధి సంస్థ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా ప్రభుత్వం, యూనిసెఫ్ మూడు ప్రధాన యువశక్తి అభివ ృద్ధి కార్యక్రమాలను ప్రారంభించాయి. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఏపీఎస్ఎస్‌డీసీ, యునిసెఫ్ యువాహ్ ప్రతినిధులు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా యునిసెఫ్, ఏపీఎస్ఎస్ డీసీ పరస్పర సహకారంతో యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ (వైఎఫ్ఎస్ఐ), యూత్ హబ్, పాస్‌పోర్ట్ టు ఎర్నింగ్ (పీ2ఈ) కార్యక్రమాలను అమలు చేయనున్నారు. ఇంటికో వ్యాపారవేత్త, స్వరా?ంధ్ర లక్ష్య సాధనకు ఇవి ఎంతగానో





'బాబూ, బుజ్జీ మమ్మల్ని విడిచి వెళ్లిపోయావా...నాకు ఏ బాధొచ్చినా అమ్మా అంటూ పక్కనే ఉండేవాడివి. ఇప్పుడు నన్ను ఎవరు చూస్తారు నాన్నా. నేనెందుకు బతకాలి రా. ఆ దేవుడు నన్నైనా తీసుకుపోయాడు కాదే'...అంటూ గుండెలు అవిసేలా రోదించారు గోడ కూలిన ఘటనలో మ ృతిచెందిన పిల్లా మహేశ్ తల్లి శాంతి. ఈ ప్రమాదంలో శాంతి కుమారుడు, కోడలితోపాటు వియ్యపురాలు, కోడలి మేనత్త ప్రాణాలు కోల్పోయారు. గోడ కూలిన ఘటనలో మొత్తం ఏడుగురు మ ృతిచెందగా, అందులో నలుగురు ఒకే కుటుంబానికి చెందిన నలుగురు కావడం గమనార్హం. మ ృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించడానికి కేజీహెచ్ మార్చురీకి తీసుకువచ్చారు. మ ృతుల కుటుంబ సభ్యులు భారీగా తరలివచ్చారు. విగతజీవులుగా మారిన తమ వారిని చూసి కన్నీరుమున్నీరైన తీరు అక్కడ ఉన్న వారి హ ృదయాలను ద్రవింపజేసింది. మ ృతిచెందిన వారి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భోరున విలపించారు. బాధిత కుటుంబ సభ్యులను మంత్రులు వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామక ృష?బాబు, గణబాబు, విష?కుమార్‌రాజు, వంశీక ృష? శ్రీనివాస్, ఓదార్చేందుకు ప్రయత్నించారు.

**కొడుకు, కోడలు వెళ్లిపోయారు...ఎవరి కోసం బతకాలి పిల్లా శాంతి, మహేశ్ తల్లి**

'నా బిడ్డను నా నుంచి దూరం చేసిన దేవుడికి దయలేదు. స్వార్థం చూసుకుని గోడలు కట్టి నా బిడ్డను నాకు కాకుండా చేశారు. బంగారంలాంటి కొడుకు, కోడలు వెళ్లిపోయారు. వాళ్లను ఎవరు తెచ్చిస్తారు. ఇక నేను ఎవరి కోసం బతకాలి.

**అంతులేని వేదన, మిన్నంటిన రోదన**

**కేజీహెచ్‌కు సింహగిరి ఘటన మృతదేహాలు**

**విగతజీవులైన తమ వారిని చూసి కన్నీరుమున్నీరైన కుటుంబీకులు**

**స్వామి ఇది నీకు తగునా అంటూ విలపించిన మహేశ్ తల్లి శాంతి**

**భార్య, కుమార్తె, సోదరిని కోల్పోయి తీవ్ర విషాదంలో పైలా కనకారావు**

**ఓదార్చిన ప్రజాప్రతినిధులు**

## తెలంగాణ సర్కార్ విజయం

**కేంద్రం కులగణనపై మంత్రి పొన్నం**

**ముస్లింల వెనుకబాటుతనం స్పష్టమవుతుంది: ఒవైసీ**

**ప్రతిపక్షాల విజయం: కూనంనేని**

**కులగణన నిర్ణయం బీసీల పోరాట ఫలితమే: జాజుల**





జనాభా లెక్కలతో పాటే కులగణన చేపడతామని కేంద్రం ప్రకటించడంపై పలువురు రాజకీయ నేతలు, బీసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కేంద్రం తీసుకున్న నిర?యాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టడం ద్వారా సామాజిక, ఆర్థిక, విద్య రంగాల్లో ముస్లింల

## మేమెలా బతికేది.. దేవుడా!

**అండగా జనసేన: పవన్**







### 97.80శాతం ఉత్తీర్ణత

జిల్లాలో పదో తరగతి పరీక్షల ఫలితాల్లో బాలికలు సత్తా చాటారు. బాలికలు 98.05 శాతం ఉత్తీర?త సాధించారు. గత ఏడాదికం టే ప్రస్తుతం మెరుగైన ఫలితాలు వచ్చాయి. గత ఏడాది జిల్లాకు రాష్ట్ర స్థాయిలో 25వ స్థా నం రాగా, ప్రస్తుత ఫలితాల్లో 97.80శాతం ఉత్తీర?తతో రాష్ట్ర స్థాయిలో ఏడో స్థానం దక్కించుకుంది. జిల్లాలో మొత్తం 8,622 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 8,432మంది (97.80శాతం) ఉత్తీర?త సాధించారు. బాలురు 4,215మంది పరీక్షలకు హాజరుకాగా, 4,111మంది

### మెరుగుపడిన ఫలితాలు

(97.53శాతం) ఉత్తీరు?లయ్యారు. బాలికలు 4,407మంది పరీక్షలకు హాజరుకాగా 4,321మంది (98.05శాతం) ఉత్తీరు?లయ్యారు. బాలుర కంటే బాలికలు 0.52శాతం అధికంగా ఉత్తీరు?లయ్యారు.

జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 156, మోడల్ స్కూళ్లు ఏడు, కస్తుర్బాగాంధీ పాఠశాలలు 11, రెసిడెన్సియల్ 14, ఎయిడెడ్ ఒకటి, ప్రైవేట్ పాఠశాలలు 73 వరకు ఉన్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్‌తోపాటు అన్ని యాజమాన్యాల పరిధిలోని పాఠశాలల్లో గతంతో పోలిస్తే మెరుగైన ఫలితాలు


### బాలికలదే హవా

వచ్చాయి.

**పక్కా ప్రణాళికతో ముందుకు**

పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యాశాఖ చర్యలు తీసుకుం ది. పదో తరగతి సిలబ్‌సను జనవరిలోనే పూ ర్తిచేశారు. ఆ తరువాత విద్యార్థులకు పునశ్చరణ (రివిజన్) తరగతులు నిర్వహించారు. గత అనుభవాలను ద ృష్టిలో పెట్టుకుని విద్యార్థులను ఉపాధ్యాయులు పూర్తి సంసిద్ధులను చేయడంతో ఫలితం లభించింది.

## అమరావతి పునఃప్రారంభానికి ప్రధాని మోదీ శంకుస్థాపన



**మే 2న జరిగే ఈ కార్యక్రమానికి అందరూ తరలి రావాలని సీఎం పిలుపు**

**పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామన్న చంద్రబాబునాయుడు**

**టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో టెలికాన్ఫరెన్స్**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. మే 2వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమరావతిలో పర్యటించి రూ. 49,040 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయనున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో ముఖ్యమంత్రి టెలికానారెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో డీఆర్డీవో, డీపీఐఐటీ, ఎన్‌హెచ్ఏఐ, రైల్వేలకు సంబంధించిన మరో రూ.57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు కూడా ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని సీఎం వివరించారు. గత ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఇచ్చిన హామీ మేరకు, ప్రజలు కూటమికి అఖండ విజయాన్ని అందించారని గుర్తుచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పది నెలల్లోనే అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామని, విశాఖలో టీసీఎస్, వేగంగా నిర్మిస్తున్న భోగాపురం విమానాశ్రయం, శ్రీసిటీలో ఎల్జీ కంపెనీ

# అమరావతి పునఃప్రారంభానికి ప్రధాని మోదీ శంకుస్థాపన

రూ.5 వేల కోట్ల పెట్టుబడి వంటివి రాష్ట్ర అభివ ృద్ధికి దోహదపడతాయని సీఎం పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల సమగ్రాభివ ృద్ధే ఎన్డీఏ లక్ష్యమని, స్వరా?ంధ్ర విజన్-2047తో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో అమరావతిని నిర్వీర్యం చేసిందని, రైతుల త్యాగాలను వ ృధా చేసిందని విమర్శించారు. ప్రపంచ బ్యాంకు, ఏడీబీల సహకారంతో, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ఇతర రాష్ట్రాల ప్రజలు తమ రాజధానుల గురించి గర్వంగా చెప్పుకున్నట్లే "మా అమరావతి" అని ప్రతి ఆంధ్రుడు గర్వపడేలా రాజధానిని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. రాజధాని నిర్మాణం ద్వారా వచ్చే ఆదాయంతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యకర్తలే పార్టీకి మూలస్తంభాలని, వారిని అన్ని విధాలా గుర్తిస్తామని, నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని సీఎం భరోసా ఇచ్చారు. వచ్చే నెలలో అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభిస్తామని ప్రకటించారు.

**సింహాచలం ఘటనపై ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి**

సింహాచలంలో ప్రహరీ గోడ కూలి ఏడుగురు భక్తులు మరణించడం అత్యంత బాధాకరమని ముఖ్యమంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాను సంఘటనా స్థలానికి వెళ్తే భక్తుల దర్శనాలకు అంతరాయం కలుగుతుందని స్థానిక నేతలు సూచించడంతో అమరావతి నుంచే పరిస్థితిని సమీక్షించినట్లు తెలిపారు.

మంత్రులు సంఘటనా స్థలానికి వెళ్లి బాధితుల కుటుంబాలను పరామర్శించి, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారని చెప్పారు. తాను ఉదయం నుంచి ఇతర కార్యక్రమాలను రద్దు చేసుకుని ఘటన అనంతర పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించినట్లు ముఖ్యమంత్రి వివరించారు.

# కొండంత శోకం

బాబూ మహేషా ఎక్కడున్నావయ్యా. నా మంచిచెడుల గురించి ఆలోచించేవాడివి. ఇప్పుడు నాకు ఎవరున్నారయ్యా. శైలూ నన్ను వదిలి పెట్టి వెళ్లిపోయావా.. కూతుర్ని అంటివి కదమ్మా...నేను వెళ్లిపోయినా బాగుండేది. దేవుడు ఇలా ఎందుకు చేశాడో' అంటూ పిళ్లా మహేశ్ తల్లి శాంతి కన్నీరుమున్నీరు అయ్యారు. కొడుకు, కోడలి మ ృతదేహాలకు పోస్టుమార్టం చేయొద్దని, తన బిడ్డను చూపించాలని అక్కడకు వచ్చిన హోంమంత్రి అనితతోపాటు ఇతర ప్రజాప్రతినిధులను ఆమె వేడుకున్న తీరు గుండెలను బరువెక్కించింది.

**బాబూ ఎక్కడికి వెళ్లిపోయావురా**

**యడ్ల యర్రయ్యమ్మ, వెంకటరావు తల్లి**

సింహాచలం ఘటనలో మ ృతిచెందిన యడ్ల వెంకటరావు కుటుంబ సభ్యులు మార్చురీ వద్ద భోరున విలపించారు. వెంకటరావు తల్లి యర్రయ్యమ్మ కుమారుడిని పదేపదే తల్చుకుంటూ బాబూ ఎక్కడికి వెళ్లిపోయావురా అంటూ భోరున విలపించారు. ఇక నాకు దిక్కెవరు రా బిడ్డ అంటూ కన్నీరు మున్నీరయ్యారు. భర్త చనిపోయిన విషయాన్ని తట్టుకోలేక భార్య రామలక్ష్మి, నాన్న ఎక్కడ అంటూ పిల్లలు ప్రవీణ్, ప ృథ్వీ భోరున విలపించారు. బంధువులు కన్నీళ్లుపెట్టుకుంటూ వారిని ఓదారుస్తున్నారు.

**నా బిడ్డకు దైవ భక్తి మెండు**

**పత్తి వీర వెంకట సత్యనారాయణ (దుర్గాస్వామినాయుడు తండ్రి)** 'నా బిడ్డకు దైవభక్తి ఎక్కువ. తరచూ ఆలయాలకు వెళ్లి దైవదర్శనం చేసుకుంటుంటాడు. ఇప్పుడు ఆ భక్తే అతడిని మా నుంచి దూరం చేసింది' అంటూ పత్తి దుర్గా స్వామినాయుడు తండ్రి వీర వెంకట సత్యనారాయణ విలపించారు. కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మాచవరంలో ఉంటున్న ఆయన కుమారుడు మ ృతి విషయాన్ని తెలుసుకుని మధ్యాహ్నంకల్లా కేజీహెచ్ మార్చురీ వద్దకు వచ్చారు. కుమారుడి మ ృతదేహాన్ని చూసి భోరున విలపించారు. ఆ సమయంలో అక్కడ ఉన్న మంత్రులు నాదెండ్ల మనోహర్, వంగలపూడి అనిత, ఇతర నేతలు ఆయనను ఓదార్చారు.

**కుటుంబమంటే తమ్ముడికి ఎంతో ఇష్టం**

**శేషారావు సోదరుడు లక్ష్మీనారాయణ** కుటుంబమంటే తమ్ముడికి ఎంతో ఇష్టమని, నాన్నకు చేదోడు వాదోడుగా ఉండేవాడని ప్రమాదంలో మ ృతిచెందిన ఈశ్వర శేషారావు సోదరుడు ఆది లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మాచవరం నుంచి కేజీహెచ్ మార్చురీ వద్దకు చేరుకున్న ఆయన తమ్ముడి మ ృతదేహాన్ని చూసి భోరున విలపించారు. మమ్మల్ని విడిచి ఎలా వెళ్లిపోయావు రా తమ్ముడూ అంటూ కన్నీరుమున్నీరయ్యారు. శేషారావు ఇక లేడంటే అమ్మ, నాన్న నమ్మలేకపోతున్నారని వాపోయాడు.

**ముగ్గురిని కోల్పోయి..తీవ్ర విషాదంలో కనకారావు**

సింహాచలం ఘటనలో ముగ్గురిని (కుమార్తె శైలజ, భార్య పైలా వెంకటరత్నం, సోదరి గుజ్జరి మహాలక్ష్మి) కోల్పోయిన పైలా కనకారావు షాక్‌లోకి వెళ్లిపోయారు. మార్చురీ వద్దకు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన ఆయన కన్నీరు,మున్నీరుగా విలపించారు. తనకు ఇంకెవరు దిక్కు అంటూ బంధువులు, కుటుంబ సభ్యులతో చెప్పుకుంటూ కుమిలిపోయారు. గుజ్జరి మహాలక్ష్మి కుమారుడు గురుప్రసాదరావు తల్లిని కోల్పోయి తీవ్ర విషాదంలో మునిగిపోయారు. భోరున విలపిస్తున్న అతనిని కుటుంబ సభ్యులు, బంధువులు ఓదార్చారు.

# మేమెలా బతికేది.. దేవుడా!

## సింహాచలం ఘటనలో ఇద్దరు కోనసీమ వాసుల మృతి
## రెండు కుటుంబాల్లో విషాదం
## కన్నీరుమున్నీరైన కుటుంబీకులు
## మాచవరంలో విషాదఛాయలు

ఎంత పనిచేశావ్ దేవుడా.. నిన్ను చూద్దామని వస్తే.. నీ దగ్గరకే తీసుకుపోయావా.ఎలా బతి కేది అంటూ కన్నీటిపర్యంతమయ్యారు. నాన్నా లేవరా ఇంటికెళ్లిపోదాం.. తమ్ముడూ లేవరా అంటూ ఇద్దరి మ ృతదేహాలను పట్టుకుని విశాఖ కేజీహెచ్ వద్ద రోదిస్తున్న తీరు చూప రులను కంటతడిపెట్టించింది.. విశాఖ కేజీ హెచ్ ప్రాంగణం బంధువుల రోధనలతో నిండి పోయింది. విశాఖ జిల్లా సింహాచలం సింహాద్రి అప్పన్న ఆలయం వద్ద గోడకూలిన దురైట నలో ఎనిమిది మంది మ ృతిచెందగా.. ఇద్దరు కోనసీమ జిల్లాకు చెందిన వారు ఉన్నారు. బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అంబాజీపేట మండలం మాచవరం గ్రామానికి చెం దిన పత్తి దత్తుడు- వెంకటరమణ దంపతుల రెండో కుమారుడు పత్తి దుర్గాస్వామినాయుడు(28) వైజాగ్‌లో డైమండ్ ఇంటీరియర్స్ వర్క్ చేస్తున్నాడు.అదే గ్రామానికి చెందిన కుంపట్ల శ్రీనివాసరావు-సీతామహాలక్ష్మి దంపతుల ప్రథమ కుమారుడు మణికంఠ ఈశ్వరశేషారావు(శివ)(29) వైజాగ్‌లోని మెట్రో కంపెనీలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. వీరిద్దరిది ఒకే ఊరు.. స్నేహితులు కావడంతో ఎక్కడకు వెళ్లినా ఇద్దరూ కలిసే వెళతారు. మంగళవారం మధ్యాహ్నం ఇద్దరూ కలిసి అప్పన్న చందనోత్సవానికి వెళ్లారు.సింహాచలం ఆలయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడంతో ప్రమాదవశాత్తూ ప్రహరీ కూలిన ఘట నలో ఈ ఇద్దరూ మ ృతిచెందారు. ఈ వార్త టీవీలోను, సామాజిక మధ్యమాల్లోను రావడంతో కుటుంబీకులు చూసి షాక్‌కు గుర య్యారు.చేతికంది వచ్చిన కొడుకుల మ ృతివార్త తెలుసుకుని విషాదంలో మునిగిపోయారు. వెంటనే సింహాచలం బయలుదేరి వెళ్లారు. అనుకోని ఘటనతో ఇద్దరు యువకులు మ ృత్యువాత పడడంతో ఆ రెండు కుటుంబాలు కన్నీటిపర్యంతమయ్యారు. అందివచ్చిన కొడుకులు ఇకలేరని.. తిరిగిరారని తలచుకుంటూ రోధిస్తున్న తీరు అందరినీ కలచివేసింది. మ ృతులకు కేజీహెచ్‌లో పోస్టుమార్టం నిర్వ హించి కుటుంబీకులకు అప్పగించారు. బాధిత కుటుంబీకులను మంత్రులు వంగల పూడి అనిత, నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామక ృష? బాబు,గణబాబు, విషు?కుమార్‌రాజు, వంశీ క ృష? శ్రీనివాస్ పరామర్శించారు. ఓదార్చారు.

**జనసైనికుల మ ృతి బాధాకరం**

**డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్**

జనసైనికులు పత్తి దుర్గాస్వామినాయుడు, కుంపట్ల మణికంఠ ఈశ్వరశేషారావు మ ృతి బాధాకరమని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణి? ప్రార్థిస్తున్నా నని,జనసేన పార్టీ తరపున ఎంతో అభిమానంగా పనిచేశారన్నారు. మ ృతుల కుటుంబాలకు జనసేన అండగా నిలుస్తుందన్నారు.

**దైవ భక్తే.. దూరం చేసింది..**

'నా బిడ్డకు దైవభక్తి ఎక్కువ. తరచూ ఆల యాలకు వెళ్లి దైవదర్శనం చేసుకుం టుంటాడు. వాడపల్లి వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు ప్రతి వారం వచ్చేవాడు.. అంబాజీపేట వచ్చి అందరినీ పలికరించి వెళ్లేవాడు.. ఇప్పుడు ఆ భక్తే అతడిని మా నుంచి దూరం చేసింది' ఇంటీరియర్ డెకరేషన్‌లో ఎంతో పేరు తెచ్చుకున్నాడు. మా కుటుంబా నికి చేదోడు..వాదోడుగా ఉంటున్నాడు అంటూ పత్తి దుర్గా స్వామినాయుడు తండ్రి వీర వెంకట సత్యనారాయణ విలపించారు.

**-పత్తి వీర వెంకట సత్యనారాయణ (దుర్గాస్వామినాయుడు తండ్రి)ఎలా వెళ్లిపోయావురా** మమ్మల్ని విడిచి ఎలా వెళ్లిపోయావు రా తమ్ముడు.నువ్వు ఇక లేడంటే అమ్మ, నాన్న నమ్మడం లేదు..ఏం చేయమంటావు రా అం టూ శేషారావు సోదరుడు లక్ష్మీనారాయణ కన్నీటి పర్యంతమయ్యాడు. కుటుంబమంటే తమ్ముడికి ఎంతో ఇష్టం..ఏడాదికాలంగా వైజాగ్ మెట్రో కంపెనీలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తూ కుటుంబానికి ఆస రాగా ఉంటు న్నాడు. నాన్నకు చేదోడు వాదోడుగా ఉండే వాడు. వాడే మా కుటుంబానికి అండ..

## ప్రధాని సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సవిత




**పెనుగొండ సత్యసాయి జిల్లా ఏప్రిల్ 30 పల్లె వెలుగు ప్రతినిధి** ప్రధానమంత్రి నరేంద్రమోడి రాజధాని అమరావతి పనుల పున: ప్రారంభానికి వస్తున్న సందర్భంగా ఏర్పాటు చేస్తున్న సభా ప్రాంగణాన్ని మంత్రి ఎస్. సవిత పరిశీలించారు. బుధవారం రాష్ట్ర ఆర్యవైశ్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేశ్ తో కలిసి ఆమె. ప్రధాని సహా ముఖ్య అతిథులు ఆశీనులయ్యే వేదికతో పాటు సభికుల కోసం ఏర్పాటు చేస్తున్న ప్రాంగణాన్ని పరిశీలించారు. పనులు ఎంతమేరకు జరిగాయని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.

## బాల్య వివాహాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన




**నల్లమాడ సత్య సాయి జిల్లా ఏప్రిల్ 30 పల్లె వెలుగు ప్రతినిధి** నల్లమాడ కేంద్రం సచివాలయంలో బుధవారం సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న బాల్యవివాహాలు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలు సైబర్ నేరాలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ బాల్య వివాహాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ నరేందర్ రెడ్డి, డి. ఎస్. పి విజయకుమార్, సర్పంచ్ రమావత్ భారతి, డిప్యూటీ తహసిల్దార్ సునీత, పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## గొప్ప సామాజిక విప్లవకారుడు బసవన్న: కేసీఆర్

కుల, వర?, లింగ వివక్షను వ్యతిరేకించి పోరాడిన సామాజిక అభ్యుదయవాది, వీరశైవ లింగాయత్ ధర్మ వ్యవస్థాపకుడు బసవేశ్వరుని జయంతి నేడు. ఈ సందర్భాన్నే పురస్కరించుకుని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సామాజిక సేవను స్మరించుకున్నారు.

ధార్మిక ప్రవచనాలు, వచన సాహిత్యం, వాటి కార్యాచరణ ద్వారా సమానత్వం కోసం పాటుపడిన గొప్ప సామాజిక విప్లవకారుడు బసవన్న అని కేసీఆర్ కొనియాడారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడిన దార్శనిక పాలకుడిగా ప్రజల మన్ననలు అందుకున్నారని అన్నారు. బసవేశ్వరుని ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని చెప్పారు.

## ఆర్థిక సమస్యపై కేంద్ర హోంమంత్రికి లేఖ రాసిన మంత్రి




**అనంతపురం జిల్లా ఏప్రిల్ 30 పల్లె వెలుగు ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఆర్డిటి సంస్థ ఎఫ్ సీ ఆర్ ఏ రెన్యువల్ పునరుద్ధించాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ చేస్తున్న క ృషికి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి సంస్థకు అనుకూలంగా చర్యలు తీసుకుంటోంది. గతంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ హోంమంత్రి, హోం వ్యవహారాల సహాయ మంత్రులకు ఆర్డిటి సంస్థ పై లేఖ రాశారు. ఆర్డిటి సంస్థ కొత్తగా ఎఫ్ సి ఆర్ ఏ అనుకూలంగా వారు స్పందించారు.

## మరోసారి డిప్యూటీ సీఎం పవన్‌పై శ్యామల సంచలన వ్యాఖ్యలు

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మ ృతిచెందిన దురైటన తీవ్ర విషాదాన్ని నింపింది. అయితే, ఈ ఘటన నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల సంచలన వ్యాఖ్యలు చేశారు. పిఠాపురం పీఠాధిపతి పవన్ కల్యాణ్ సనాతన ధర్మ పరిరక్షణ ఏమైందని ఆమె ప్రశ్నించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి హైందవులు విశ్వాసం కోల్పోయేలా, హైందవ ధర్మానికి వ్యతిరేకంగా వరుస సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని శ్యామల అన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో జగన్‌పై సీఎం చంద్రబాబు అబద్ధపు ప్రచారం చేసినప్పటి నుంచి స్వామివారు కన్నెర్ర చేసినట్టు ఉందని ఆరోపించారు. ఆ తర్వాతనే వరుస ఘటనలు భయపెడుతున్నాయని అన్నారు. వైకుంఠ ఏకాదశి టికెట్ల కోసం జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు చనిపోవడం, 40 మంది వరకు గాయపడడం... టీటీడీ గోశాలలో వందకు పైగా గోవులు మ ృతిచెందడం, శ్రీకుడుమంలో తాబేళ్లు మ ృత్యువాత పడడం వాటిని ఈఓ కార్యాలయం వెనుక కాల్చివేయడం ఇలా వరుస ఘటనలు చోటుచేసుకున్నాయని ఆమె విమర్శించారు.

## యునిసెఫ్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ఒప్పందం

తోడ్పాటును అందించనున్నాయి. యువతలో నవీన ఆవిష్కరణలు, ఇంక్లూజన్, స్థిర జీవనోపాధి అవకాశాలను పెంపొందించనున్నాయి. యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ ద్వారా పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ అభ్యసించే 2 లక్షల మంది యువతకు వ్యాపార నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు ఉద్యోగ స ృష్టి, సమస్యల పరిష్కార నైపుణ్యాలను అందించేందుకు యూనిసెఫ్ గ్లోబల్ ఫ్రేమ్‌వర్క్ ద్వారా శిక్షణ ఇవ్వనున్నారు. యూత్ హబ్ ద్వారా ఆంధ్రప్రదేశ్ నైపుణ్యం పోర్టల్‌తో అనుసంధానించిన బహుభాషా డిజిటల్ వేదిక ద్వారా యువతకు ఉద్యోగాలు, నైపుణ్యాభివ ృద్ధి, వాలంటీర్‌షిప్ అవకాశాలను కల్పిస్తారు. పాస్‌పోర్ట్ టు ఎర్నింగ్ (పీ2ఈ) కార్యక్రమం ద్వారా 15 నుంచి 29 సంవత్సరాల మధ్యగల యువతకు ఉచితంగా అంతర్జాతీయ స్థాయిలో డిజిటల్, ప్రొఫెషనల్ నైపుణ్య శిక్షణను అందిస్తారు.

# తెలంగాణ సర్కార్ విజయం

వెనుకబాటుతనం స్పష్టమవుతుందని మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. 2021 నుంచి మజ్లిస్ కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో కులగణనను అమలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి బుధవారం ఎక్స్ వేదికగా ఒవైసీ క ృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం కులగణన చేపడతామని నిర?యించడం తెలంగాణ ప్రభుత్వ విజయమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కులగణన చేసి దేశానికి దిక్సూచిగా మారిందని పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ సంఘాల పోరాట ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం ఈ నిర?యం తీసుకుందని అన్నారు. ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు. జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ నిర?యించడం ప్రతిపక్షాల విజయం అని, కేంద్ర ప్రభుత్వ నిర?యాన్ని స్వాగతిస్తున్నామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇప్పటికే కులగణన సర్వే చేపట్టి తెలంగాణ దేశానికి మార్గదర్శిగా నిలిచిందని జనగణనలో కులగణన చేయాలని కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర?యం చారిత్రాత్మకమైందని రాజ్యసభ సభ్యుడు ఆర్ క ృష?య్య అన్నారు. జనాభా లెక్కల ప్రక్రియలో కులగణన చేపట్టాలనే కేంద్ర ప్రభుత్వ నిర?యాన్ని తెలంగాణ బీసీ కమిషన్ స్వాగతిస్తుందని కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ పేర్కొన్నారు. జనాభా లెక్కల్లో కులగణనను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వ నిర?యం చారిత్రాత్మకమని రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం క ృష?మోహన్‌రావు అన్నారు. కులగణనతో భవిష్యత్‌లో రాజకీయ ముఖ చిత్రం మారుతుందని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసుసురేశ్ అన్నారు.

## ఆర్డీటీ సంస్థను కొనసాగించాలని కలెక్టర్కు వినతి:జె. ఏ. సీ.నాయకులు




**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 30 పల్లె వెలుగు ప్రతినిధి** అనంతపురం జిల్లాలో ఆర్డీటీ సంస్థను యథావిధిగా కొనసాగించాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్కు జేఏసీ నాయకులతో కలిసి టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ సమస్య పరిష్కరించేందుకు క ృషి చేస్తానని తెలిపారు. వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ.. కరవు జిల్లాలో పేదలకు ఎంతో తోడ్పాటు అందించిన సంస్థ ఆర్డీటీ సంస్థ అన్నారు.

## ముగ్గురు నకిలీ పోలీసుల అరెస్ట్




**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 30 పల్లె వెలుగు ప్రతినిది** కిరాణా దుకాణం యజమానిని బెదిరించి సరకులతో ఉడాయించిన ముగ్గురు నకిలీ పోలీసులను అనంతపురం 1 టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. సీఐ రాజేంద్రనాథ్ వివరాల మేరకు.. అనంతపురం-1లోని సీఐ పేరు చెప్పి మంగళవారం యజమానిని బెదిరించి సరకులకు కారులో తీసుకెళ్లాడు. ఈ కేసులో ప్రధాన నిందితుడు కనగానపల్లి మండలానికి చెందిన లక్ష్మీనారాయణ గుర్తించారు. లక్ష్మీనారాయణపై గతంలో పలు కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

## వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన: సీఐ శ్రీనివాస్




**అనంతపురం జిల్లా ఏప్రిల్ 30 పల్లె వెలుగు ప్రతినిధి** అనంతపురం రూరల్ మండలంలో " సివిల్ రైట్స్ డే " (పౌర హక్కుల దినోత్సవం) ను సీఐ శ్రీనివాస్ నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో పోలీసులు రెవెన్యూ, తదితర ప్రభుత్వ విభాగాలు సంయుక్తంగా వెళ్లి రాజ్యాంగంలోని చట్టాలు, పౌర హక్కుల గురించి ప్రజలకు అవగాహన చేశారు. తాజాగా ఏవైనా సమస్యలు ఉన్నాయా అంటూ ఆరా తీశారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రజలకు అవగాహన కల్పించామన్నారు.

## సీఎంను కలిసిన అనంత జిల్లా ఎమ్మెల్యేలు



**అనంతపురం జిల్లా ఏప్రిల్ 30 పల్లె వెలుగు ప్రతినిధి** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు బండారు శ్రావణి, దగ్గుబాటి వెంకటేష్ ప్రసాద్, పరిటాల సునీత, అలీమినేని సురేంద్ర బాబు, కాల్వ శ్రీనివాసులు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆర్డిటీ యఫ్. ఆర్. సీ. ఏ.రెన్యువల్ చేయించాలని కోరారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

## ఉరి వేసుకొని వ్యక్తి మృతి

**అమరాపురం పల్లె వెలుగు ప్రతినిధి** మండల పరిధిలోని పేలుబండ గ్రామం నందు చింత చెట్టుకు ఉరివేసుకొని వ్యక్తి నాగభూషణ ఆత్మహత్య చేసుకున్న సంఘటన చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు వ్యక్తి అనారోగ్యం కారణంగా బాధపడుతూ ఉండటంతో ఆత్మహత్య చేసుకునే ఉంటాడని తెలిపారు ఘటన స్థలానికి అమరాపురం మండలం పోలీస్ వారు చేరుకొని మ ృతికి గల కారణాలు సేకరిస్తున్నట్లు వారు తెలిపారు. మ ృతికి గల కారణాలు పోలీసు దర్యాప్తుల్లో తెలియాల్సి ఉంది.

# ఉత్తమ ఫలితాలు సాధించిన గీతాంజలి స్కూల్ విద్యార్థులు

**జమ్మలమడుగు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 30** 2024-2025 విద్యా సంవత్సరం నకు సంబంధించి పదవ తరగతి పరీక్ష ఫలితాలు వెలువడిన నేపథ్యంలో జమ్మలమడుగు పట్టణంలోని కొయిలకుంట్ల రోడ్డులో ఉన్న గీతాంజలి స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మంచి ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించి 100% శాతం విద్యార్థులు పాస్ అయ్యారని అత్యధిక మార్కుల సాధించిన టీ. శ్రీ సాయి నిఖిల్ 592 మార్కులు, ఎన్. శివమహాలక్ష్మి 590 మార్కులు, సి. లలితాంబిక 588 మార్కులు, సి. భవ్య శ్రీ 586 , మార్కులు కె.వి. మౌనిక 586 మార్కులు పి. జితేంద్ర 5883 మార్కులు జి. ఉషశ్రీ 581 మార్కులు ఏ.ఎల్ .రంగనాయకుల వర్మ 581 మార్కులు ఐ. మేఘన 580 మార్కులు ఉత్తమ ఫలితాలు సాధించారని గీతాంజలి స్కూల్ కరస్పాండెంట్ సి. శేషారెడ్డి తెలిపారు. గీతాంజలి స్కూల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ( 2025 - 2026) కార్పొరేట్ స్కూల్స్ హాస్టల్ కు దీటుగా, వేరే ఎక్కడికి వెళ్లనవసరం లేకుండా మన జమ్మలమడుగు లోనే బాల, బాలికలకు వేరువేరుగా హాస్టల్ వసతి మరియు కేర్ టేకర్స్ ను కల్పిస్తున్నామన్నారు. సీసీ కెమెరాల ద్వారా హాస్టల్ పర్యవేక్షణ, త్రాగడానికి మినరల్ వాటర్ , ప్రశాంత వాతావరణంలో ఇంటిని మరిపించే సువిశాలమైన హాస్టల్ భవనం,ప్లే గ్రౌండ్, ఐఐటి స్పెషల్ ఫోకస్ చేయబడును అని కావున ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అడ్మిషన్స్ మొదలయ్యాయని లిమిటెడ్ సీట్స్ కనుక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.మరిన్ని వివరాలకు సెల్. 8019115498 నెంబర్ కి సంప్రదించలన్నారు.




# 10 ఫలితాలలో సత్తా చాటిన విశ్వ జ్యోతి హైస్కూల్ విద్యార్థులు




**జమ్మలమడుగు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 30** 2024-2025 విద్యా సంవత్సరమునకు సంబంధించి పదవ తరగతి పరీక్ష ఫలితాలు వెలువడిన నేపథ్యంలో జమ్మలమడుగు పట్టణంలోని విశ్వ జ్యోతి పాఠశాల పదవ తరగతి పరీక్ష ఫలితాలో ప్రతిభ కనపరిచి సత్తా చాటరని 100% పాస్ అయ్యారని టౌన్ సెకండ్ జి అమృత 595 /600 మంచి మార్కులు సాధించారని విశ్వ జ్యోతి హైస్కూల్ కరస్పాండెంట్ మా రెడ్డి తెలిపారు. పదవ తరగతిలో జి .అమృత 595 మార్కులు, ఎస్ చంద్రకాంత రెడ్డి 592, మార్కులు, టి, నివేదిత 591, మార్కులు వై. లక్ష్మీ శ్రీజ 590 మార్కులు, ఎం .సుస్మిత 590 మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ మారెడ్డి , డైరెక్టర్ పరిమళ, ప్రిన్సిపల్ గురు కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# 11.నెలల పాలనలో ఈ ప్రభుత్వం ఏమి చేసింది..?

**సంక్షేమాన్ని గాలి కొదిలేసింది...!!**

**అభివృద్ధిని అటకెక్కించింది...**

**ఉన్న పింఛన్లు తగ్గుతున్నాయి..??**

**కొత్త పింఛన్లు కరువవుతున్నాయి**




**మైలవరం పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 30** పదకొండు నెలల పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజలకు ఏమి చేసిందని లేదని మైలవరం మండల అధ్యక్షులు ధన్నవాడ దేవి రెడ్డి మహేశ్వర్ రెడ్డి ప్రశ్నింస్తున్నారు.అభివృద్ధిని ఆటకెక్కించేసి సంక్షేమాన్ని గాలికొదిలేసిన ఘతన ఈ ప్రభు %శ్రీ%త్వానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. ఈమేరకు మంగళవారం పలువురు పార్టీ ప్రతినిధులతో కలిసి తన ఛాంబర్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ తో పాటు అనేక అబద్ధపు హామీలిచ్చి అధికారంలో కి వచ్చిన కూటమి ప్రభుత్వ పెద్దలు అడుగడుగునా ప్రజల్ని వంచిస్తున్న పరిస్థితి దురదృష్టకరమన్నారు. సామాజిక భద్రత మాదని విషయంలో కూడా అర్హులైన వేలాదిమందికి అర్హులకు అన్యాయం జరుగుతుంద న్నారు. ఆయా కారణాలతో తగ్గుతూ వస్తున్న పింఛన్ స్థానే ఒక్క కొత్త పింఛను కూడా మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు. వృద్ధాప్య పింఛను అందుకుంటున్న వ్యక్తి చనిపోతే అతని భార్యకు వితంతు పింఛను ఇస్తున్నారు తప్ప అర్హులైన ఎంతోమంది కొత్తవారికి పింఛన్లు మంజూరు కాని దుస్థితి నెలకొందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి కొత్త పింఛన్లు మంజూరు చేసిన పరిస్థితి ఉండగా, కూటమి ప్రభుత్వం వచ్చాక కనీసం అర్హత బట్టి ఎంత మంది ఉన్నారో తెలుసుకునే ప్రయత్నం కూడా చేయలేదని అక్షేపించారు.

# మున్నెప్పనాయక్ తాండలో పర్యటించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**బనగానపల్లె. ఏప్రిల్ 30 . పల్లె వెలుగు )**:నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలం కొండమనాయునిపల్లె మజార మున్నెప్పనాయక్ తాండాలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి బుధవారం పర్యటించారు. మారుమూల గ్రామమైన మున్నెప్పనాయక్ తాండాలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పర్యటించి గ్రామస్థులతో, సుగాలి మహిళలతో సమావేశమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మీ సమస్యలు పరిష్కరిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. అదే గ్రామంలో రాయలసీమ ఉద్యమ యువనాయకులు సీమ కృష? సోదరుడు వెంకటేష్ నాయక్, భాగ్యలక్ష్మిబాయిల వివాహలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వాదించారు. చాంపావత్ వారి వివాహ వేడుకల్లో పాల్గొని గ్రామస్థులతో ఎంపీ బైరెడ్డి శబరి ఆప్యాయతగా పలకరించి వారి విన్నపాలు విన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**మే 2 నుంచి జూన్ 10 వరకు కిశోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్**

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి**

**- మహిళా సంరక్షణ కార్యదర్శి శ్వేత**

**దువ్వూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 30** దువ్వూరు మండల కేంద్రం లో బుధవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలకి18 సంవత్సరాలు పూర్తి కాకుండా వివాహం చేయడం నేరమన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకోవాలని సూచించారు. అదేవిధంగా చిన్న వయసులో పెళ్లి చేసుకోవడం వల్ల అమ్మాయిలకు కలిగే నష్టాలు గురించి ప్రసవ సమయంలో ఎదుర్కొనే సమస్యల గురించి కూలంకుషంగా వివరించారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే 1098 నెంబర్కు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. బాల్యవివాహ నిరోధక చట్టం, చైల్డ్ హెల్ప్లైన్ గురించి అవగాహన కలిగించారు. అలాగే పూజారులు, ఫోటో గ్రాఫర్ లు, సప్లైయర్స్,ముస్లిం మత పెద్దలు, పాస్టర్లు బాల్యవివాహాల నివారణకు సహకరించాలని తెలిపారు. అలాగే మే 2వ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు కిషోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ ప్రోగ్రాం జరుగుతుందని కావున ఈ కార్యక్రమంలో కిషోర్ బాలికలు చురుకుగా పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి శ్వేత, ముస్లిం మత పెద్దలు గౌస్ లాజం,పూజారి నరసింహ చారి, ఫోటోగ్రాఫర్ గౌస్,సప్లైయర్స్ నిర్వాహకులు, అంగన్వాడి వర్కర్స్ అయేషా,ప్రసన్న కుమారి, సునీత, కవిత, సుభద్ర, రూహ, కుమారి, ఆశా వర్కర్ సుజాత, గ్రామంలోని మహిళలు, కిషోరి బాలికలు పాల్గొన్నారు.



# అవుకు రిజర్వాయర్ ను పరిశీలించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**బనగానపల్లె. ఏప్రిల్ 30 . పల్లె వెలుగు )**:నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలంలోని అవుకు రిజర్వాయర్ ను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి బుధవారం పరిశీలించారు. అవుకు రిజర్వాయర్ ఇరిగేషన్ జె ఈ జయప్రకాశ్ రెడ్డిని అవుకు రిజర్వాయర్ ప్రస్తుత పరిస్థితిని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అడిగి తెలుసుకున్నారు. పాత మూడు తూములలో రెండు బ్లాక్ చేయగా ఒక తూము నుంచి నీరు లీకేజి అవుతుందని, రిజర్వాయర్ నిర్మాణం కేపాజిటి పెరగడంతో కొంత ఎత్తులో రెండు కొత్త తూములు ఏర్పాటు చేయడం జరిగిందని, రిజర్వాయర్ లోపల మట్టి కట్ట రాతి రివిట్ మెంట్ కొంత కుంగిందని వాటి మరమ్మతులకు ప్రభుత్వానికి నివేదిక పంపామని, అనుమతి రాగానే మరమ్మత్తు పనులు చెప్పడతామని ఇరిగేషన్ అధికారులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వివరించారు. అవుకు రిజర్వాయర్ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లుతానని ఎంపీ శబరి చెప్పారు.

# కొంతకాలం బ్రతుకుతాం ఆపై అన్నీ వదిలేసి వెళ్లిపోతాం

కొత్త కాపురాన్ని చూడటానికి వచ్చిన తండ్రిని బీచ్ కి తీసుకెళ్లాడు కొడుకు. అతడి భార్య కూడా వారితో వచ్చింది. ముగ్గురూ ఇసుకలో కూర్చుని మాట్లాడుకుంటున్నారు.

దూరంగా పిల్లలు తడి ఇసుకతో ఇళ్లు కట్టుకుంటున్నారు. బీచ్ అంతా రద్దీ గా ఉంది. "ఎలా ఉంది కొత్త సంసారం" అని అడిగాడు తండ్రి. కొడుకు మాట్లాడలేదు. కోడలు మొహమాటంగా నవ్వింది. ఇంతలో దూరంగా పిల్లల మధ్య గొడవ మొదలయింది. అందులో ఒక కుర్రవాడు పక్కవాడి గూటి మీద కాలు వేయటంతో ఆ ఇసుక ఇల్లు నేలమట్టం అయింది. అందరూ కలిసి వాన్ని కొట్టబోయారు. పెద్దలు వచ్చి వాళ్లను విడిపించి సర్ది చెప్పారు. "నిన్న రాత్రి చాలాసేపు మీరు ఏదో విషయంలో గొడవ పడుతున్నారు. అర్ధరాత్రి వరకూ మీ మాటలు నాకు వినిపిస్తూనే ఉన్నాయి" అని తండ్రి అన్నాడు. "అబ్బే అదేం లేదు మామయ్య గారు" అంది కోడలు. ఆయన నవ్వాడు "మీకన్నా పాతికేళ్ళ పెద్దవాన్ని నా దగ్గర దాచవద్దు. ఏ విషయంలో జరిగింది గొడవ" "నా కంప్యూటర్ ముట్టుకోవద్దని చెబుతూనే ఉంటాను. తనకి లాప్టాప్ ఉంది కదా. అనవసరంగా నా దాన్ని కెలుకుతూ ఉంటుంది. ఎంతో కష్టపడి తయారు చేసుకున్న ఫైల్ మొన్న డిలీట్ అయిపోయింది" నిష్ఠూరంగా అన్నాడు కొడుకు. కోడలు వెంటనే "ఎంతో నీట్ గా సర్దుకున్న నా అల్మరా లో బట్టలన్నీ మొన్న మీరు చిందర వందర చేయలేదా? అయినా మీ వాచ్ నా పట్టుచీరల మధ్యన ఎందుకుంటుంది?" అంది కోపంగా. "పట్టుచీరలు చిందరవందర చేయటం, కంప్యూటర్ లో ఫైల్ డిలీట్చే యటం ఒకటేనా?" అన్నాడు మరింత కోపంగా కొడుకు. ముసలాయన నవ్వాడు "నిన్న కూడా మీరు మొదట్లో చిన్న స్వరంతోనే మాట్లాడుకొని, ఆవేశం పెరిగాక పక్క గదిలో నేనున్నానని కూడా మర్చిపోయి నాకు వినిపించేంత గట్టిగా మాట్లాడుకున్నారు" ఇద్దరూ సిగ్గుతో తలవంచుకున్నారు. ఈలోపు అప్పటి వరకూ ఆడుకుంటూన్న పిల్లలు అక్కడ నుండి వెళ్లిపోయారు.

పెద్దాయన అటే చూస్తూ "ఆ పిల్లలు కొట్టుకోవడం చూసారు కదా. మీకేమైనా అర్థం అయిందా?" అని అడిగాడు. అర్థం కానట్టు చూసారు ఇద్దరూ. "ఎలాగూ కూలిపోయే ఇసుక గూళ్ల కోసం పిల్లలందరూ కొట్టుకున్నారు. చీకటి పడేసరికి ఆ గూళ్లని అలాగే వదిలేసి వెళ్లిపోయారు. మన జీవితాలు కూడా అంతే. కొంతకాలం బ్రతుకుతాం ఆపై అన్నీ వదిలేసి వెళ్లిపోతాం. ఈ కొద్దికాలం ఎంత సంతోషంగా ఉండాలి? ఎలా సంతోషంగా ఉండాలి? అని ఆలోచించాలి తప్ప డిలీట్ అయిపోయిన ఫైల్ కోసం, నలిగిపోయిన పట్టు చీరల కోసం కొట్టుకుని మనసులూ, జీవితాలూ పాడుచేసుకోకూడదు." వివాహం అంటేనే ఒకే వ్యక్తితో చాలాసార్లు ప్రేమలో పడటం

పెరుమాళ్ళ వెంకట సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)

# రోటీలు చేసే వ్యక్తికి రు 2లక్షలు జీతం!

**మంత్రాలయం ఏప్రిల్ 30 పల్లె వెలుగు (ప్రతినిధి)** ముఖేష్ అంబానీ ఇంట్లో రోజుకు 4000 రోటీలు తయారు చేస్తారట.ఇది కొంచెం వింతగా అనిపించవచ్చు కానీ ఇది నిజం. దీని వెనుక ఉన్న పెద్ద కారణం ఏమిటంటే, ముఖేష్ అంబానీ తన నాలుగు వందల మంది ఉద్యోగుల ఆహారాన్ని తన వంటగదిలో తయారు అయేటట్టు చూస్తాడట. అందుకే అతని ఇంట్లో రోజుకు కనీసం 4000 రోటీలు తయారు చేస్తారు. ముఖేష్ అంబానీ తన ఇంట్లో రోటీలు తయారు చేయడానికి ఒక యంత్రాన్ని ఏర్పాటు చేసుకున్నాడు, అది కష్టమైన పనిని క్షణంలో పూర్తి చేస్తుంది. ఇది మాత్రమే కాదు, ముఖేష్ అంబానీ తన ఇంట్లో రోటీలు తయారు చేసే వ్యక్తికి ప్రతి నెలకు రు 200000 జీతం ఇస్తాడట.



# ఆళ్లగడ్డ సబ్ జైల్ ను తనిఖీ చేసిన న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి







**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 30 పల్లె వెలుగు** ఆళ్ళగడ్డ పట్టణంలోని ఉపకారాగారాన్ని బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి లీలా వెంకటశేషాద్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జైలులో వున్న ముద్దాయిలతో సమావేశం నిర్వహించారు. సబ్ జైల్లో ఖైదీలకు కావాల్సిన కనీస సౌకర్యాల గురించి ఆరాతీశారు. వైద్య సదుపాయాలు,భోజన వసతులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక స్థోమత లేక న్యాయవాదిని నియమించుకోలేని వారికి న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చన్నారు. ఏవైనా న్యాయ పరమైన సమస్యలు వ్యుట్లయితే జైలులో ఉన్న న్యాయ సేవా కేంద్రం ద్వారా సహాయం పొంద వచ్చని వివరించారు. ఆన్ లైన్ నంబర్ 15100 కు కూడా తెలుపవచ్చన్నారు. ఆళ్లగడ్డ సబ్ జైల్లో పరిమితికి మించి ముద్దాయిలు ఉన్నారని గుర్తించి జైలు సూపరిండెంట్ షల్వంత్ కు సీనియర్ సివిల్ జడ్జి లీలా వెంకట శేషాద్రి పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రములో సూపరిండెంట్ శల్వంత్, ఫ్యానెల్ లాయర్లు లార్డ్ వర్డ్ మోషన్,షహీనా బేగం, మెడికల్ ఆఫీసర్ నాగమస్తాన్ లు పాల్గొన్నారు.

# పాఠశాల బిల్డింగ్ కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 30** ప్రొద్దుటూరు టౌన్ టీబి రోడ్డులో ఎద్దుల వెంకటసుబ్బమ్మ ఉన్నత పాఠశాల ప్రాంగణం నందు స్కూల్ బిల్డింగ్ కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఇ.వి. సుధాకర్ రెడ్డి, పాఠశాల చైర్మన్ ప్రధాన ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది నాయకులు పాల్గొన్నారు



# కొర్ర పంటకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.





**బేతంచెర్ల ఏప్రిల్ 30 ( పల్లె వెలుగు ).** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ రైతులను, రైతు సంఘం మండల కార్యదర్శి పి రామమోహన్ ఆధ్వర్యంలో రైతులను బుధవారం కలవడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎపి.రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్,జిల్లా ఉపాధ్యక్షుడు వి.సుబ్బరాయుడులు మండల గౌరవ అధ్యక్షులు ఎన్. కిష్టన్నలు హాజరయ్యారు. ఈ సందరరే గా రైతు సంఘం నాయకులు రాజశేఖర్,సుబ్బరాయుడులు మాట్లాడుతూ ప్రస్తుతం ఎయే పంటలను సాగుచేశారని రైతులను అడిగారు. రైతులు సంఘం నాయకులతో మాట్లాడుతూ,మా గ్రామము మరియు చుట్టుప్రక్కల గ్రామాల రైతులు సుమారుగా 5 వందల ఎకరాలలో, కొర్ర పంట సాగు చేశామని తెలిపారు. అలాగే కొర్ర పంట కోతలు మొదలయ్యాయని, రైతులు తెలిపారు.అయితే గత సంవత్సరం క్వింటాలు కొర్రలు 7వేల రూపాయలు ప్రకారం అమ్మామని తెలిపారు.అయితే ప్రస్తుతం క్వింటం 2వేల 5 వంద లనుండి2వేల 7వందలు రూపాయలు వరకు మాత్తమే ధర ఉన్నదని, వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్నారు.చెప్పు తున్నారు. గతానికి ఇప్పటికీ సాగు ఖర్చులు పెరిగాయని అన్నారు. ధర లేక పోవడంతో సాగుకు పెట్టిన పెట్టు బడి కూడా రాదని ఆవేదన వ్యక్తం చేశారు.సంఘం నాయకులు రైతులతో మాట్లాడుతూ రైతులు సంఘటితమై గిట్టుబాటు ధర కల్పించుటకొరకై,ప్రభుత్వ ద ృష్టికి తీసుకుపోయి, ప్రభుత్వంపై వత్తిడి పెంచి, గిట్టు బాటు ధరను కల్పించాలని,ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు గ్రామాల్లో ఏర్పాటు చేసి, రైతులను ఆదుకొనుటకుమనమందరమూ కలిసి పోరాటం చేసి సాధంచుకుందామని,మీ వెంట, మేముంటా మమని,రైతులకు హామీ ఇచ్చారు.అనంతరం రైతు సంఘం రంగాపురం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడడం జరిగింది. గ్రామ కమిటి అధ్యక్షులుగా నీలి రాంబాబు కార్యదర్శిగా పసుపుల మధుసూదన్, ఉపాధ్యక్షులుగా యామసాని ఈశ్వర్ రెడ్డి,పి.నారాయణరెడ్డి,కార్యదర్శులుగా జలాల్ మహమ్మద్ రఫి,టి మద్దిలేటిస్వామి, గోరుకల్లు భాష,కమిటీ సభ్యులుగా వడ్ల ఖాదర్ బాషా, వై మనోహర్,బి వెంకటసుబ్బయ్య,పి.రంగారెడ్డి వై మహమ్మద్, యు.శేఖర్,జీకే.మధు, పి.నబి రసూల్, మద్దిలేటిస్వామి, తదితరులను రైతుల సమక్షంలోఎన్నుకోవడం జరిగింది.

# ఏర్పాట్లు అన్ని పక్కాగా నిర్వహించాలి రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి



**తాడేపల్లి: చీఫ్ బ్యూరోఏప్రిల్:30 పల్లె వెలుగు** భారత ప్రధాని నరేంద్ర మోడీ మేనెల 2వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు రానున్న నేపథ్యంలో ప్రధానికి స్వాగతం తెలియజేసే కార్యక్రమ ఏర్పాట్లు పై తాడేపల్లి గొట్టిపాటి రవికుమార్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగానే సత్యప్రసాదు రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆధ్వర్యంలో మోడీ పర్యటన ఏర్పాట్లు మరియు స్వాగతం పలికే కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పక్కా ఏర్పాట్లు చేయాలని కార్యక్రమానికి వచ్చే కూటమి నాయకులు కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వేసవి ఎద్దడి ద ృష్టిలో పెట్టుకొని కార్యక్రమంలో పాల్గొనే కార్యకర్తలందరికి మజ్జిగ త్రాగునీరు అందే ఏర్పాట్లు అందరూ కలిసి సమన్వయంతో కలిసి పనిచేయాలని ఆదేశించిన మంత్రి కొలుసు పార్థసారధి,

# మహాత్మా శ్రీ బసవేశ్వర వారి బోధనలు స్ఫూర్తిగా తీసుకోండి





**-జిల్లాలో ఘనంగా మహాత్మా శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలు**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 30 .పల్లె వెలుగు ):** మహాత్మ శ్రీ బసవేశ్వర వారి బోధనలను సూర్తిగా తీసుకుని సమాజ శ్రేయస్సు కోసం క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాలులో మహాత్మా శ్రీ బసవేశ్వర 892వ జయంతి సందరరేగా జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణమూర్తి, వీరశైవ సంఘం నాయకులు తదితరులు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మహాత్మ శ్రీ బసవేశ్వర బోధనల ద్వారా సూర్తి పొంది సమాజ శ్రేయస్సుకు పాటుపడాలన్నారు. మహాత్మ శ్రీ బసవేశ్వర వారు 12వ శతాబ్దానికి చెందిన వారని ప్రపంచం, దేశమంతా వారి భావనలు, ఆలోచనల గురించి తెలియజే యాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతోత్సవాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లా విభజన తర్వాత మొట్టమొదటి సారి ఘనంగా మహాత్మ శ్రీ బసవేశ్వర 892వ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మహాత్మ శ్రీ బసవేశ్వర వారు శివతత్వాన్ని బోధించడంతో పాటు శివునికి రూపం లేదు, దేవుడు మనలోనే ఉన్నాడన్న విషయాన్ని బోధిస్తూ కుల, మత వివక్షత కోసం పాటుపడ్డారని కొనియాడారు. 12వ శతాబ్దంలో వరా?ంతర వివాహాలు కూడా చేయడంతో పాటు స్త్రీ, పురుష బేధ నిర్మూలన కోసం క ృషి చేయడం జరిగిందన్నారు. అన్ని కులాల వారు ఒకే చోట కూర్చుని భోజనం చేసే సాంప్రదా యాన్ని వీరి సమయంలో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అప్పటినుంచే కుల వివక్షతను కూకటి వేళ్ళతో తొలగిం చడానికి క ృషి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. దేశమంతా లింగాయత ధర్మ వ్యాప్తి కోసం క ృషి చేశా రన్నారు. వీరు సుమారుగా 64 లక్షలకు పైగా ప్రవచనాలు వ్రాయడం ద్వారా విశ్వగురువుగా ఖ్యాతి పొందడం జరిగిందన్నారు. మహాత్మ శ్రీ బసవేశ్వర వారి ప్రవచనాల ద్వారా ఉన్నతమైన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనిం చాలన్నారు.అంతకుముందు మహాత్మ శ్రీ బసవేశ్వర గుడిపూ జారి సాంబయ్య, నేషనల్ కళాశాల లెక్చరర్ మల్లిఖార్జున బసవేశ్వర ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం వీరశైవ సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ కు శాలువ, మోమెంటోతో సత్కరించారు.

# మున్సిపల్ కార్యాలయం లోని టాయిలెట్స్ లలో కంపు... కంపు.... దుర్గంధ భరితం.



**నంద్యాల ప్రతినిధి:: ఏప్రిల్ 30 పల్లె వెలుగు** స్థానిక నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం లో గత వారం రోజు లుగా బాత్రూంలో నీళ్లు లేక తీవ్రమైన దుర్గంధం వెదజల్లుతున్న బాత్రూంలు... మహిళా సిబ్బంది బాత్రూంలో నీరు లేక నరకయా తన అనుభవిస్తున్నట్లు తెలుస్తోంది. ...మున్సిపల్ కార్యాలయంలోని బాత్రూంలకు నీళ్లు లేక పది రోజులు గడుస్తున్న తగిన చర్యలు తీసుకోవడంలో మునిసిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు...మున్సిపల్ కార్యాల యం లోనే ఈ పరిస్థితి ఉంటే పట్టణంను ఏ విధంగా చక్క పెడతారో మరి అధికారులకే తెలియాలి..



# ప్రజల సామాజిక అవసరాలకు ప్రభుత్వఖాళీ స్థలాలను వినియోగించుకుంటాం



**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**కాళ్ళ: చీఫ్ బ్యూరో ఏప్రిల్ 30,పల్లె వెలుగు** ప్రజల సామాజిక అవసరాలకు ప్రభుత్వ ఖాళీ స్థలాలను వినియోగములోనికి తీసుకురానున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కాళ్ల మండలంలోని పెద అమిరం పంచాయతీ పరిధిలోని పలు ఖాళీ స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వీఆర్వోను వివరాలు అడిగి తెలుసుకున్నారు. టాటా మార్గ్ (పెద అమిరం పుంత రోడ్డు) లోని మూడు లేఔట్లను, గుడివాడ రోడ్ లోని వెంకటాద్రి రాయల్ ఎస్టేట్ లేఅవుట్ లలో పంచాయతీకి కేటాయించిన 10 శాతం స్థలాలను పరిశీలించారు. రానున్న వారం రోజుల్లో లే అవుట్ల యజమానులతో సమావేశమై ప్రభుత్వ స్థలాల అభివ ృద్ధికి సంబంధించి చర్చించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన, ఆహ్లాదకర జీవితాన్ని గడపాలనే లక్ష్యంతో ఖాళీ స్థలాలను పరిశీలించి వినియోగంలోనికి తీసుకురావాలని భావిస్తున్నట్లు తెలిపారు. అడ్వెంచరల్ స్పోర్ట్స్, పార్కు, వాకింగ్ ట్రాక్స్, అమ్యూజ్మెంట్ పార్క్, ప్లే గ్రౌండ్స్, స్కేటింగ్ కోర్ట్స్, స్విమ్మింగ్ పూల్స్, తదితరాలను పిపిపి మోడ్ లో అభివ ృద్ధికి ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందరరేలో పంచాయతీ సెక్రెటరీ నాగేంద్ర, వీఆర్వో కుమార్, తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్) మౌలిక సదుపాయాల కల్పనకు యూసీఐఎల్ విరాళం

**ఆకాంక్షిత జిల్లా అభివ ృద్ధిలో భాగంగా రూ53.67 లక్షల చెక్ అందజేత సంస్థ ప్రతినిధులను అభినందించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**



**వైయస్సార్ జిల్లా, చీఫ్ బ్యూరో ఏప్రిల్ 30:పల్లె వెలుగు** యురేనియం కార్పొరేషన్ లిమిటెడ్ వారు.. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్) మౌలిక సదుపాయాలు కల్పన, పరికరాల కొనుగోలు కోసం కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)నిధుల కింద రూ. 53.67 లక్షల విరాళ చెక్కును జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరికి అందజేశారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(యు.సి.ఐ ఎల్) డైరెక్టర్ (టెక్నికల్) మనోజ్ కుమార్, జనరల్ మేనేజర్ (మిల్ ) సుమన్ సర్కార్ యు.సి.ఐ ఎల్ సంస్థ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ను కలసి చెక్ ను అందజేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...వేముల మండలం తుమ్మలపల్లి యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు అందజేసిన నిధులతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రిమ్స్ లో ఆప్తమాలజీ, ఆర్థోపెడిక్స్, ఓబీజీ గైనిక్ ఇఎన్టి, రేడియాలజీ అనిష్టిసియా డిపార్ట్మెంట్స్ లలో పరికరాల కొనుగోలుకు వినియోగించనున్నట్లు తెలిపారు.ఆకాంక్షిత జిల్లా అభివ ృద్ధిలో భాగంగా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో మౌలిక వసతుల కల్పనలకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. చెక్కు అందజేసిన వారిలో యూసీఐఎల్ సిఎస్ఆర్ ఆఫీసర్ నవీన్ రెడ్డి, జియాలజిస్ట్ సురేంద్ర విజయ్ కుమార్, మేనేజర్ పీకే నాయక్ సంస్థ ప్రతినిధులు ఉన్నారు.

# జిల్లాలో పోలీ సెట్ ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి జిల్లా కలెక్టర్



**భీమవరం చీఫ్ బ్యూరో: ఏప్రిల్ 30,పల్లె వెలుగు** జిల్లాలో పోలీసెట్ ప్రవేశ పరీక్షలను ప్రశాంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి భీమవరం విష? కాలేజీ బి.సీతా పాలిటెక్నిక్ కాలేజీ నందు ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులు పరీక్షలు రాయడాన్ని స్వయంగా పరిశీలించారు. విష? కాలేజీ సెంటర్ కు ఎంతమందిని కేటాయించారు, ఎంతమంది హాజరయ్యారు తదితర వివరాలను చీఫ్ కోఆర్డినేటర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పోలీసెట్ -2025 ప్రవేశ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాటులను చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 18 సెంటర్లలో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయడం జరిగిందని, వీటిలో భీమవరంలో 4, తాడేపల్లిగూడెంలో 2, తణుకులో 8, నరసాపురంలో 4 పరీక్ష కేంద్రాలు ఉన్నాయన్నారు. జిల్లాలో 4,354 మంది విద్యార్థులు, 2,917 మంది విద్యార్థినులు మొత్తం 7,254 మంది పోలీసెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోగా, 6,489 మంది పరీక్షలకు హాజరయ్యారని, 782 మంది పరీక్షలకు గైర్హాజర్ అయినట్లు తెలిపారు. బుధవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఆయా సెంటర్లో పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తగిన పోలీసు బందోబస్తు, వేసవిని ద ృష్టిలో ఉంచుకొని వైద్య శిబిరాలు, త్రాగునీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రశాంత వాతావరణంలో పోలిసెట్ ప్రవేశ పరీక్షల నిర్వహణను పూర్తిచేసిన అధికారులు, పోలీసులు, ఇతర సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు.

ఈ సందరరేలో చీఫ్ కోఆర్డినేటర్ సిహెచ్ నల్లపు రాజు, సహాయ కోఆర్డినేటర్ రామక ృష?, తదితరులు ఉన్నారు.



# మే 2న భారత ప్రధాన మంత్రి పాల్గొనే రాజధాని పునఃనిర్మాణ పనుల కార్యక్రమ సభను సమిష్టిగా జయప్రదం చేద్దాం..



**ఏలూరు,చీఫ్ బ్యూరో ఏప్రిల్,30 పల్లె వెలుగు :** మే 2న భారత ప్రధాన మంత్రి పాల్గొనే అమరావతి రాజధాని పునఃనిర్మాణ పనుల ప్రారంభ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ప్రజలు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుంచి సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన టెలికానారేన్స్ లో మే 2న గౌ. ప్రదాని నరేంద్రమోది పాల్గొనే అమరావతి రాజధాని పునఃనిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి వెళ్లే ప్రజలకు చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. రవాణా, త్రాగునీరు సదుపాయం, ట్రాఫిక్ సమస్యలు లేకుండా సభా వేదికకు చేరుకోవడం వంటి సన్నాహక ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుండి 300 బస్సులో 13,250 మంది తరలి వెళ్లేందుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి వెళ్లే ప్రజలకు ఎటువంటి సమస్య లేకుండా మంచినీరు, వైద్య సదుపాయం, ఆహారం అందించడంతో పాటు రాక పోకలకు ఎలాంటి సమస్య లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. సమయానికల్లా బస్సులను సిద్ధం చేయాలని ఉప రవాణా కమీషనర్ ను ఆదేశించారు. ప3తి బస్సుకు మెడికల్ సిబ్బందిని కేటాయించాలన్నారు. ప్రధాని పర్యటనకు ప్రజలను తీసుకువెళ్లి తిరిగి తీసుకొచ్చేవరకు మోనాటరింగ్ చేసుకునేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రధాన మంత్రి పర్యటనలో భాగంగా జిల్లా ప్రజలను ఆయా బస్సుల్లో పంపేందుకు విధులను కేటాయించిన ప్రతిఒక్క అధికారి, సిబ్బంది, బాధ్యతాయుతంగా పనిచేసి జిల్లాకు మంచిపేరు తేవాలన్నారు. .

# దేవులపల్లి రమేశ్ కు రవీంద్ర భారతి లో సన్మానం

**సిద్దిపేట, నంగునూర్ ఏప్రిల్ 30** నంగునూరు మండల కేంద్రానికి చెందిన, కవి రచయిత దేవులపల్లి రమేశ్ ను హైదరాబాద్ రవీంద్రభారతిలో మహతి సాహితీ కవి సంగమం,5 వ వార్షికోత్సవం విశ్వవసు నామ ఉగాది కవి సమ్మేళనం పురస్కరించుకొని సాహిత్య సేవలు అందిస్తున్నందుకు గాను ముఖ్య అతిథి ఆంధ్రప్రదేశ్ జానపద కళా అకాడమీ తొలి చైర్మన్, పొట్లూరి హరిక ృష?, పద్మశ్రీ డాక్టర్ కులకలూరి ఇనాక్, సాధనాల వెంకటస్వామి నాయుడు, మహతీ కవి సంగమం, అధ్యక్షులు డాక్టర్. అడిగొప్పుల సదయ్య, చేతుల మీదుగా దేవులపల్లి రమేశ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా కవి రమేశ్ మాట్లాడుతూ నా సేవలను గుర్తించి నాకు సత్కారం చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ భాషగా సంస్కృత భాషను ప్రవేశపెట్టాలనే ఇంటర్ బోర్డు యోజనను విరమించుకోవాలని కోరారు. దీనివల్ల తెలుగు భాషకు అన్యాయం జరుగుతుందని తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి తెలుగు వారి పై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కవి పొర్ల వేణుగోపాలరావు, డా,వైరాగ్యం ప్రభాకర్,వివిధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి వచ్చిన కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# పిఎంఇజిపి కింద మంజూరైన యూనిట్లు త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలి..



## సింగిల్ విండో పధకం ద్వారా 23 పరిశ్రమలకు అనుమతులు.. 14 పరిశ్రమలకు రూ. 1. 25 కోట్ల ప్రోత్సాహకాలు.. ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్ల స్థాపనకు చొరవ చూపాలి.. కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశం..

**ఏలూరు,చీఫ్ బ్యూరోఏప్రిల్,30 పల్లె వెలుగు** ప్రధాన మంత్రి ఉపాధికల్పనా కార్యక్రమం కింద మంజూరైన యూనిట్లు స్థాపనపై ద ృష్టిపెట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం జిల్లా పారిశ్రామిక, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగింది. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గ్రామీణ, అర్బన్ ప్రాంతాల్లో నిరుద్యోగ యవతకు పిఎంఇజిపి కింద మంజూరైన ఉపాధియూనిట్లను త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలన్నారు. ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్లు ప్రోత్సహించే దిశగా జిల్లాలో కనీసం 30 స్వయం సహాయక గ్రూపులతో యూనిట్ల స్థాపనకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరులో కార్పెట్ క్లస్టర్ ఏర్పాటులో భాగంగా ఇప్పటికే భూమికి సంబంధించిన అంశాలు పూర్తయినందున తదుపరి విద్యుత్, ఎన్ఓసి విషయాలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐటిడిఏ పరిదిలో డాల్ మిల్, జీడిగింజల పరిశ్రమ, చింతపండు, తదితర యూనిట్ల స్థాపనకు చొరవచూపాలని ఐటిడిఏ, సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలవరం నియోజకవర్గ పరిధిలో ఉధ్యానవన, వ్యవసాయ రంగాల విస్తరణపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు భూమి అవసరత కలిగిన పారిశ్రామిక వేత్తలు ఏవిధంగా ధరఖాస్తు చేసుకోవాలనే విధి విధానాలను అవగాహన పరిచే కరపత్రాలను ముద్రించాలని పరిశ్రమల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిఎం విశ్వకర్మపథకం కు సంబంధించి ప్రగతి తీరుపై కలెక్టర్ సమీక్షించారు. శిక్షణా కార్యక్రమాలకు సంబంధించి స్థానిక పోర్టల్ లో కూడా వివరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లాలో సింగిల్ విండో కింద ధరఖాస్తు చేసుకున్న 33 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తల్లో 23 మంది పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేస్తూ సమావేశం ఆమోదం తెలిపింది. మిగిలిన 10 ధరఖాస్తులకు సంబంధించి లీగల్ అండ్ మెట్రాలజీ, ఫైర్ సర్వీసెస్, కాలుష్యనియంత్రణా మండలి అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల అభివ ృద్ధి పాలసీని అనుసరించి 14 పరిశ్రమలకు 1.25 కోట్ల రూపాయలను ప్రోత్సాహకాలుగా మంజూరుకు సమావేశం ఆమోదం



తెలిపింది. జిల్లాలోని గుర్తించిన 51 పరిశ్రమలను డిప్యూటీ ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ తో కూడిన బ ృందం స్పెషల్ డ్రైవ్ నిర్వహించిందని వాటిలో 47 పరిశ్రమలు పనిచేస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. తనిఖీ సమయంలో గుర్తించిన లోపాలను సంబంధిత పరిశ్రమల యాజమాన్యాలకు తెలియజేసి లోపాలు సవరించిన అనంతరం వాటినుంచి నివేదికలను పొందడం జరిగిందన్నారు. జిల్లాలో ఓఎన్ డిసి కార్యక్రమం కింద వివిధ యూనిట్ల స్థాపనలో భాగంగా ప్రతి మండలంలో ఆ మండలంలో అనువైన ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్లు స్థాపనకు సంబంధించి మే 15వతేదీ నాటికి యూనిట్ల గుర్తింపు ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ శ్రీనివాసరావు, డిఆర్డిడిఏ పీడీ ఆర్. విజయరాజు, ఎల్డిఎమ్ నీలాద్రి, కార్మిక శాఖ ఉప కమీషనర్ పి. శ్రీనివాస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ వెంకటేశ్వరరావు , నాబార్డు డిడిఎం టి. అనీల్ కాంత్, ఐటిడిఏ పివో రాములునాయక్, ఎపిఐఐసి జెడ్ఎం కె. బాబ్జి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ భాషా, జిల్లా ఫైర్ ఆఫీసర్ సిహెచ్ రత్నబాబు , జిల్లా స్కిల్ డెవలప్ మెంట్ ఆఫీసర్ ఎన్. జితేంద్ర, డిపివో కె. అనురాధ, వివిధ శాఖల అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు..

# ముస్లిం మైనారిటీల భారీ ర్యాలీ...










**పల్లె వెలుగు వెలుగోడు:** పట్టణంలో మైనార్టీల జేఏసీ ఆధ్వర్యంలో వక్ొ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ మైనారిటీలు భారీ ర్యాలీ నిర్వహించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా బీజేపీ మరియు కూటమి ప్రభుత్వాల తీరును నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలుచేస్తూ తమ నిరసన గళాన్ని వినిపించారు. ఈ సందరరేగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ.... భారత దేశం విభిన్న మతాలు, కులాలు, భాషలు కలిగి అందరు ఒకే కుటుంబంగా ఉన్న పరిస్థితుల్లో బీజేపీ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల హక్కులను కాలరాసేందుకు వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశపెట్టి తీవ్రంగా అన్యాయం చేసిందన్నారు. ముస్లిం మైనార్టీలను కేవలం ఓటు బ్యాంక్ రాజీకీయం కోసం, అధికారం కోసం వాడుకుంటున్నారని విమర్శించారు.. వక్ఫ్ బోర్డ్ లో ముస్లిమేతరులకు అవకాశం కల్పించడాన్ని తప్పుపట్టారు. దేశంలోని ప్రజలందరూ కలిసిమెలిసి సోదరుల్లా ఉంటే బీజేపీ ప్రభుత్వం మతాల మధ్య చిచ్చుపెట్టేందు కుట్రలు పన్నుతుందని ఆరోపించారు.. ప్రజాస్వామ్యదేశంలో స్వేఛకు భంగం కలిగించడం, అన్యాయాన్ని ప్రశ్నిస్తే జైల్లో పెట్టడం, నిరసనలు, ధర్నాలు చేపట్టాలంటే అనుమతులు లేకుండా అడ్డుకోవడం ఎన్నడూ లేదని వాపోయారు. ముస్లింమైనార్టీలకు నష్టం జరుగుతుంటే ముస్లిం పెద్దలు నోరు మెదపకపోవడం బాధాకరమన్నారు. ముస్లిం మైనార్టీలు చేస్తున్న ఉద్యమాన్ని నీరుగార్చేందుకు కుట్రలు చేయడం తగదన్నారు. ఇటీవల కాశ్మీర్ లోని పైహల్గంలో జరిగిన ఉగ్రదాడిలో మ ృతి చెందిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి అధ్యక్షులు ఏ.రాజశేఖర్, జేఏసీ కన్వీనర్ మౌలానా జవాద్ అహ్మద్, అంజుమన్ కమిటి అధ్యక్షులు మోమిన్ రసూల్, కో-కన్వినర్స్ ముల్లా షబ్బీర్ అహ్మద్, లాయర్ సయ్యద్ సిద్ధిఖ్ అహ్మద్, హిదాయత్ అలి ఖాన్, ఇలియాస్ ఖాన్, టైలర్ సయ్యద్, మొహమ్మద్ రఫీ, సాబిర్ హుసేన్, సయ్యద్ నూరుల్లా,హాఫీజ్ షఫీ, హుస్సేన్, ఖాదర్ వలీ, మొహమ్మద్ ఖాన్, మౌలానా జాకీర్, మహబూబ్ బాషా, నురే నబీ, అజాం బేగ్, ఖాతీబ్ సలాం, మొహమ్మద్ గౌస్, తో పాటు పలు ముస్లిం మత పెద్దలు, నాయకులు, యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# వివాహ వేడుకలలో వైఎస్ఆర్పి ఇన్చార్జి అధ్యక్షురాలు బుట్ట రేణుక,





**ఎమ్మిగనూరు పల్లె వెలుగుప్రిల్ 30** ఎమ్మిగనూరు పట్టణంలోని విశాల గార్డెన్ నందు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కనకవీడు కె.ఆర్ లక్ష్మీకాంత్ రెడ్డి మనవడు చి"సాయి సంతోష్ రెడ్డి వివాహ మహోత్సవ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి విరుపాక్షి రెడ్డి,రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్,చేనేత

జిల్లా అధ్యక్షులు యం.కె శివ ప్రసాద్ , జిల్లా అధికార ప్రతినిధి కే సునీల్ కుమార్,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డి.నజీర్ అహమ్మద్ నందవరం మండల అధ్యక్షుడు శివారెడ్డి గౌడ్, మండలం ప్రధాన కార్యదర్శి పేట శ్రీనివాస్ రెడ్డి,హాలహర్వి కె ఆర్ రామకోటేశ్వర రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు ఓటకోటకొండ నరసింహులు,పట్టణ ప్రధాన కార్యదర్శి గద్దం అంజి పట్టణ కార్యదర్శి గౌరవయ్య మహబూబ్ బాషా, కౌన్సిలర్ బజారి,మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ అబ్రార్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ పై పడ్డ బారీ వృక్షం

**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 30 పల్లె వెలుగు** రుద్రవరం మండలం హరినగరం గ్రామంలో బుధవారం సాయంత్రం వీచిన గాలికి వేపచెట్టు ట్రాక్టర్ పై పడినట్లు గ్రామస్థులు తెలిపారు. హరినగరం ప్రధాన రహదారిలో రైతు పంటపొలాలో పని నిమిత్తం ట్రాక్టర్ ను చెట్టుకుండా ఉంచి వెళ్ళాడు. బుధవారం సాయంత్రం వీచిన గాలికి చెట్టు విరిగి ట్రాక్టర్ పై పడగా ట్రాకర్ ముందుభాగం నుజ్జు నుజ్జు అయినట్లు స్థానికులు తెలిపారు.



## అనుమతులు ఉన్న ఎరువులు మందులు విత్తనాలు మాత్రమే విక్రయించాలి

### వ్యవసాయ సహాయక సంచాలకులు బి ఆంజనేయులు

**కొత్తపలి పల్లె వెలుగు:** పీలైజర్ దుకాణదారులు ప్రభుత్వ అనుమతులు పొందిన ఎరువులను, మందులను, విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని ఆత్మకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు బి ఆంజనేయ సూచించారు. బుధవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో మండలంలోని విత్తన, పురుగుమందుల, ఎరువుల డీలర్లకు మండల వ్యవసాయ అధికారి మహేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం నిర్వహించారు. ఈ సందరరేగా ఏడిఏ ఆంజనేయ మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్ కు రైతులకు ప్రభుత్వం నుండి అనుమతులు ఉన్న ఎరువులు, మందులు, విత్తనాలను కాకుండా ఇష్టానుసారంగా వికరిస్తే వారి లైసెన్సులు రద్దుచేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా ప్రతి డీలరు బిల్లు,స్టాక్, రిజిస్టర్ల నిర్వహణ తప్పులు లేకుండా నిర్వహించాలన్నారు. విత్తనాల రాక గురించి ఎప్పటి కప్పుడు అధికారులకు, రైతులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. విత్తనాలు, ఎరువులు, మందుల వివరాలను డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్సాక్షన్ నందు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఏ ఈ ఓ నాగశ్రీ, ఎంపిఇఓ వాజిద్, డీలర్లు పాల్గొన్నారు.



## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం



**జూపాడుబంగ్లా ఏప్రిల్ 30 పల్లె వెలుగు)** మండల పరిధిలోని భాస్కరాపురం గ్రామంలో బోయ మద్దిలేటి అనే వ్యక్తి అనారోగ్యంతో మ ృతి చెందాడు.విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గోవిందు మద్దిలేటి పార్థివదేహానికి నివాళులు అర్పించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. గోవిందు ఆధ్వర్యంలో మ ృతి చెందిన బోయ మద్దిలేటి కుటుంబానికి సర్పంచ్ యూత్ ఆధ్వర్యంలో 5000 వేలరూపాయలు, బోయ జయరాముడు,5000 వేల రూపాయలు మొత్తం పది వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మ ృతుని కుటుంబానికి అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కుటుంబానికి అండగా ఉంటామని ప్రభుత్వం నుంచి రావాల్సిన సహాయం అందేల చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాబు,అంకన్న,వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.


## చాగలమర్రిలో ఘనంగా ఇండియన్ క్రికెటర్ రోహిత్ శర్మ పుట్టినరోజు వేడుకలు.





**పల్లె వెలుగు /చాగలమర్రి న్యూస్** నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో ఇడమడక వాసులు తరుణ్ , కార్తీక్ ఆధ్వర్యములో యాచకులకు బుధవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.అదే విధంగా వ ృద్ధాశ్రమంలో వ ృద్ధుల ఆధ్వర్యములో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.రోహిత్ శర్మ అభిమాని కార్తీక్ మాట్లాడుతూ దాదాపు 17 సంవత్సరాలు తరవాత ఇండియా క్రికెటర్ టీమ్ కు %u%20 వరల్డ్ కప్ అందించారు.అదే విధంగా దాదాపు 6 సంవత్సరాలు తరువాత ఇండియాకు ఛాంపియన్ ట్రోఫీ అందించారు.అంతేకాకుండా సెల్ొలెస్ బ్యాటింగ్ తో ఎన్నో మ్యాచులు వంటిచేత్తో గెలిపించారు.2029వ సంవత్సరంలో జరిగే వరల్డ్ కప్ లో మన ఇండియా టీం సత్తా చాటి రోహిత్ శర్మ కెప్టెన్సీ చేతులమీదుగా కప్ అందించాలని తన అభిమానులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో కార్తీక్ , తరుణ్ , పంగా సురేంద్ర, కనగాని సురేంద్ర , ప్రదీప్ , రఘు , అభిమానులు పాల్గొన్నారు.


## వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కుడా చైర్మన్, కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్



**సి బెళగల్ పల్లె వెలుగు ఏప్రిల్ 30తారీకు** సి బెలగల్ మండల పరిధిలోని బురాన్ దొడ్డి గ్రామానికి చెందిన సంజీవరెడ్డి ఆహ్వానం మేరకు వారి కుమారుడి మహోత్సవ కార్యక్రమానికి కోడుమూరు స్నేహ వినాయక ఫంక్షన్ హాల్ నందు పెళ్లికి హాజరైన మాజీ కుడా చైర్మన్, కోడుమూరు నియోజవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి , కోడుమూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ నూతన దంపతులను ఆశీర్వదించి వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. వారితోపాటు సి బెలగల్ మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, రవి రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్, కోడుమూరు నియోజవర్గ డాక్టర్స్ విందు అధ్యక్షులు హరున్ వెంకటేష్, మద్దిలేటి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పెద్దమ్మ జాతర





**బనగానపల్లె ఏప్రిల్ 30 పల్లె వెలుగు** అవుకు మండలం గోకులదిన్నె గ్రామంలో బుధవారం పెద్దమ్మ జాతర అత్యంత వైభవంగా జరిగింది. తెల్లవారుజాము నుండి అమ్మవారిని అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మేళ తాళాలతో పెద్ద ఎత్తున గ్రామం అంతా పండుగ వాతావరణం నెలకొంది. జాతర సందరరేగా మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాలరెడ్డి, కాటసాని రమాకాంత్ రెడ్డి, కాటసాని నరసింహారెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు.

## పహల్గామ్ దాడి.. జాతీయ భద్రతా సలహా బోర్డుపై కేంద్రం కీలక నిర్ణయం

దేశ భద్రతా యంత్రాంగాన్ని పటిష్టం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుంది. జాతీయ భద్రతా సలహా బోర్డు (ఎన్ఎస్ఏబీ)ను కేంద్ర ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. ఈ బోర్డుకు నూతన ఛైర్మన్గా రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ ('రా') మాజీ అధిపతి అలోక్ జోషిని నియమిస్తూ నిర?యం తీసుకుంది. ఇటీవలే జమ్మూకశ్మీర్లోని పహల్గామ్లో ఉగ్రవాదుల దాడి జరిగిన నేపథ్యంలో, దేశ భద్రతకు సంబంధించిన ఈ కీలక నియామకం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# మే 1వ తేదీ నుండి కళారాధన ఉచిత శిక్షణా శిబిరం

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 30 . పల్లె వెలుగు:**):కళారాధన సాంస్కృతిక సంస్థ, నంద్యాల ఆధ్వర్యంలో గత 23 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత లలిత కళలు,క్రీడల వేసవి శిక్షణ శిబిరం ఈ సంవత్సరం మే ఒకటవ తేదీ నుండి మే 31 వ తేదీ వరకు లి"కళా సాధన -20 25"పేరిట నంద్యాల కే.ఎన్.ఎం. మున్సిపల్ స్కూల్ ఆవరణలో నిర్వహించడం జరుగుతుంది.ఈ సందరరేగా కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదన రావు,డాక్టర్ రవి కృష? క్యాంపు కోఆర్డినేటర్ పత్తి రంగనాథ్ లు శిక్షణ శిబిరంలో శిక్షణ ఇచ్చే కోచ్ లతో ఏర్పాట్లపై బుధవారం కళారాధన కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ శిక్షకులు క్రమశిక్షణతో బాలలకు కళలలో సాధన చేయించాలని, వారిలో లలిత కళల పట్ల ఆసక్తిని పెంపొందించి వారిలో ఉన్న సృజనాత్మక శక్తుల్ని గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. శిక్షణ శిబిరం లో శాస్త్రీయ నృత్యం,ఆధునిక నృత్యం, శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం,వాద్యసంగీతంలోగిటార్,కీబోర్డ్,మిమిక్రీ,వెంట్రిలాక్విజం,చిత్రలేఖనం,చక్కటి చేతివ్రాత ,హస్తకళలు, సోప్ కార్వింగ్,ఫ్యాబ్రిక్ పెయింటింగ్,పద్య పఠనం, సంస్కృత శ్లోకాలు,కవితా గానం,కవితా రచన, చదరంగం,కరాటే, టైక్వాండో, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలలో 22 మంది కోచ్ లతో శిక్షణా శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.మే 31 వ తేదీన ముగింపు ఉత్సవం లో శిక్షణ పొందిన బాలబాలికల ప్రదర్శనలు రూపొందించాలని సూచించారు



శిబిరంలో పాల్గొన్న ప్రతి వారికి ప్రశంసా పత్రం అందజేస్తామని,శిబిరంలో శిక్షణ పొందడానికి,ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు ఇవ్వడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరంలేదనీ, అవసరమైన అన్ని ఏర్పాట్లు కళారాధన చేస్తుందని,ఈ రకంగా పూర్తి ఉచితంగా, ఇన్ని అంశాలలో, ఇంతమంది శిక్షకులతో గత 25 సంవత్సరాలలో కోవిడ్ సమయంలో రెండు సంవత్సరాలు మినహాయించి 23 సంవత్సరాలు క్రమం తప్పకుండా నిర్వహించిన సంస్థ భారత దేశంలో కళారాధన మాత్రమేనని అన్నారు. వేసవి సెలవులను బాలలు, యువత సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. కళలు, క్రీడలు బాలల మానసిక,వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు మెరుగవుతాయని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో కళారాధన యువజన విభాగం అధ్యక్షుడు మరియు శిబిరం ప్రోగ్రాం కోఆర్డినేటర్ రంగనాథ్, కోచ్ లు గణేష్ ,కళ్యాణి, లలితా సరస్వతి, సుభాషిని, ప్రజ్వల, మానస,రజాక్, సుదర్శనం, బాలక ృష?, నాగేంద్ర, రాజేంద్ర,బాల స్వామి,శివకుమార్, సతీష్ ,మధు, రాజా, తరుణ్, సీతారాం,రాజ్ కుమార్, సత్యనారాయణ, రామసుబ్బయ్య, వెంకట రాజు, ఫణి సాయి, దామోదర్, సమీర్, శబరి, నిలయ్ రాజ్ పాల్గొన్నారు. ఇతర వివరాలకు ఫోన్లో సంప్రదించాలని సూచించారు.నెంబర్లు:8309735050,9959307424.

# వైయస్ షర్మిలను హౌస్ అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య



**కొత్తపల్లి పల్లె వెలుగు:** కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల ను హౌస్ అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ఎంపీ మద్దిలేటి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఇంటి నుండి పార్టీ కార్యాలయానికి వెళ్తున్న సమయంలో పోలీసులు అడ్డుకోవడం బాధాకరమన్నారు. రాజధాని ప్రాంతం విజయవాడలోనే ఇలాంటి ఘటన చోటు చేసుకోవడం కూటమి ప్రభుత్వ పిరికితనానికి అసమాధితకు నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో సమస్యల మీద మాట్లాడే వ్యక్తులపై హౌస్ అరెస్టులు, నిర్బంధాలు చేయడం సరైన చర్యకాదన్నారు. అధికారంలో ఉన్న చంద్రబాబు ప్రభుత్వం నిర్బంధాలు, హౌస్ అరెస్టులు చేయడం ప్రజలు గమనిస్తున్నారన్నారని, ఇలాగే చేస్తే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి బుద్ధిచెపుతారన్నారు. రాష్ట్ర ప్రవభుత్వం ఇప్పటికైనా స్పందించి నిర్బంధాలు హౌస్ అరెస్టు లు చేయకుండా చూసుకోవాలని తెలిపారు.

# నిరుప్రయోగంగా పడి ఉన్న నీటి ట్యాంకర్స్ ను శుభ్రపరచి కాలనీ వాసులకు , నీటి కొరతను తీర్చిన ఎమ్మెల్యే కోట్ల.



**బేతంచెర్ల ఏప్రిల్ 30 పల్లె వెలుగు:.** బేతంచెర్ల నగర పంచాయతీ 5 వార్డు నందు ( పిండి జిన్ను లైన్) లో గత 5 సంవత్సరాల నుండి నిరుప్రయోగంగా పడి ఉనన్న నీటి ట్యాంకర్లున్నాయన్న విషయాన్ని,డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ద ృష్టికి తీసుకెళ్లగా,వెంటనే స్పందించి సంబంధిత అధికారులను పంపించి, ట్యాంకర్స్ ను శుభ్రం చేయించి రంగులు వేసి, ట్యాంకర్స్ కు నీటిని వదలడం జరిగింది.స్థానిక టిడిపి నాయకులు మాట్లాడుతూ పెద్దాయన డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,బేతంచెర్ల మండలంలో ఎక్కడకూడా నీటి సమస్య తలెత్తకుండా, ఎప్పటికప్పుడు సమస్యను తెలుసుకుని సమస్యను తీరుస్తున్నారని వారన్నారు. నాటి పాలకులు, 5 సంవత్సరాల కాలంలో, ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, నీటి రాజకీయాలు చేశారని, కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా సమస్యలు తెలుసుకుని, ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, ముందుకెళ్తున్న , ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డికి,కాలనీ కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం నాయకులు, జాకిరుల్లా బేగ్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి, వంశీకృష?, సిద్ధిక్, షాకీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా పనిచేస్తున్నవారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**పాములపాడు ఏప్రిల్ 30 పల్లె వెలుగు::-** కర్నూలు పట్టణంలోని, ధర్నా చౌక్ దగ్గర, మరియు పాములపాడులోని, ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల దగ్గర, తాలుకా కేంద్రాలలోని సిహెచ్సి కేంద్రాల దగ్గర, డి ఎం హెచ్ ఓ, జిల్లా కలెక్టర్ ల కార్యాలయాల దగ్గర రాష్ట్రవ్యాప్తంగా ఏపీఎంసీఏ యూనియన్ కర్నూలు జిల్లా అధ్యక్షురాలు చందన, నంద్యాల జిల్లా కార్యదర్శి- కే.ఉమాదేవి, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్- కే.రేణుకాదేవి ల ఆధ్వర్యంలో మిగతా సిహెచ్ఓ లతో కలిసి ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్(సిహెచ్ఓ) లు గా పనిచేస్తున్న మా యొక్క సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ధర్నా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సందరరేగా సి హెచ్ ఓ ల (ఏపీ ఎంసీఏ)యూనియన్ కర్నూలు జిల్లా అధ్యక్షురాలు-చందన, నంద్యాల జిల్లా కార్యదర్శి- కే.ఉమాదేవి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కే.రేణుకా దేవి లు మాట్లాడుతూ ఏపీ ఎంసీఏ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల, నియోజవర్గ, జిల్లా కేంద్రాలలో ఏప్రిల్- 28వ తేదీ నుంచి ధర్నా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మేము 2019 గ్రామీణ ప్రాంతాల్లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు గా పని చేస్తూ గత రెండు సంవత్సరాలుగా జీతబత్యాల విషయంలో తీవ్ర నిరాశను ఎదుర్కొంటున్నామన్నారు. 2023లో ఎన్ హెచ్ ఉద్యోగులందరికీ 23% వేతన సవరణ ఇచ్చినప్పటికీ అప్పుడు మాకు వేతన సవరణ చేయకపోగా, ప్రతినెలా ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలు ఇవ్వడంలో చేసిన తీవ్ర జాప్యం వలన మేము మా కుటుంబాలు ఆర్థికమైన ఇబ్బందులలోకి నెట్టి వేయబడ్డామన్నారు. అలాగే 2023, జులై నుంచి ఆన్లైన్ విధానంలో చెల్లింపులు జరిపిన పి.బి.ఐ లో ఉన్నటువంటి అవకతవకలు వలన కూడా మేము చాలా నష్టపోయి ఉన్నామన్నారు. కావున ఈ పరిస్థితులలో మా అసోసియేషన్ ఏపీఎంసీఏ తరపున మేము తలపెట్టిన నిరసన కార్యక్రమం ద్వారా కింద తెలుపబడిన మా యొక్క ముఖ్యమైన సమస్యలను త్వరగా పరిష్కరించగలరని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేశారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని ఎన్ హెచ్ఎం ఉద్యోగులతో సమానంగా 23% వేతన సవరణ జరగాలని, పని ఆధారిత ప్రోత్సాహకాలను క్రమబద్ధీకరించాలని,ఈపీఎఫ్ఓ పునరుద్ధరించాలని, క్లినిక్ అద్దె బకాయిలను వెంటనే చెల్లించి, క్రమబద్ధీకరించాలన్నారు. నిర్దిష్టమైన జాబ్ చార్ట్ అందించాలని, ఎఫ్ఆర్ఎస్ నుండి సిహెచ్ఓ లను మినహాయింపు ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ - ఇంక్రిమెంట్, ట్రాన్స్ఫర్, ఎక్స్గ్రేషియా, పితృత్వ సెలవులు మొదలగునవి అమలు చేయాలన్నారు. పైన పేర్కొన్న అంశాలను మీరు సహృదయంతో అర్థం చేసుకొని పరిష్కారం చూపి, మా యొక్క జీవితాలను బాగుపరచగలరని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి మా 10,000 మంది ఉద్యోగులను మేము గత 15 రోజులుగా నిరవధిక సమ్మెలు చేస్తున్న కూడా, ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల ద్వారా, ప్రజా ప్రతినిధుల ద్వారా, మరియు మీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా మా సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకొని వెళతారని కోరుకుంటున్నాము అన్నారు. ఈ



నిరసన కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న సిహెచ్ వోలు, మరియు పాములపాడు మండలంలో పనిచేస్తున్న ఇస్కాల సిహెచ్ఓ- హెచ్టి.సింధూర, మిట్టకందాల సిహెచ్ఓ- జి.రత్నమ్మ, రుద్రవరం సిహెచ్ఓ- కేసి.మమత, జూటూరు సిహెచ్ఓ- ఎం.మాళవిక, చెలిమిళ్ళ సిహెచ్ఓ కే.ప్రియాంక, భానుముక్కల సిహెచ్ఓ- ఎం.సృజన శ్రీ, వేంపెంట సిహెచ్ఓ- ఎం.నాగ భారతి, తుమ్మలూరు సిహెచ్ఓ- ఎన్.శిరీష, భానకచేర్ల సిహెచ్ఓ- పి.ప్రమీల, పాల్గొనడం జరిగింది.

# జమ్మలమడుగు లో స్పీడ్ వే ట్యూషన్ లో వేసవి హంగామా....!!!




**జమ్మలమడుగు పల్లె వెలుగు: ప్రతినిధి ఏప్రిల్ 30** :జమ్మలమడుగు లోని స్పీడ్ వే ట్యూషన్ (సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్)ఆధ్వర్యంలో వేసవి హంగామా చదువు తో అనే కార్యక్రమం పేరుతో మే 1 నుండి 31వ తారీఖు వరకు వేసవి సెలవుల్లో 1వ తరగతి నుండి 10వ తరగతి చదువుచున్న పిల్లలతో నిర్వహించుటకు వినోద కార్యక్రమాలను రూపొందించిందని స్పీడువే ట్యూషన్ డైరెక్టర్స్ చింతకుంట సురేంద్ర తెలియచేశారు.ఇందులో స్పోకెన్ ఇంగ్లీష్,పాటలు నేర్పించడం, సైన్స్ కథలు మరియు ఐఐటి లాంటి అనేక కార్యక్రమాలతో పిల్లల అభిరుచిని, నైపుణ్యాన్ని మెరుగుపరిచే విధంగా నిర?యించింది.ఈ కార్యక్రమం జమ్మలమడుగు లోని రేడియన్స్ హై స్కూల్ క్యాంపస్ లో మధ్యాహ్నం 3గంటల నుండి 6:30గంటల వరకు నిర్వహించబడుతుంది అని తెలియజేశారు.కావున ఇందులో చేరదలచిన వారు కింద సూచించబడిన కాంటాక్ట్ నెంబర్లు 8886898483, 9912868483ను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవలసినదిగా కోరారు.

# ఆర్యవైశ్యుల అభివృద్ధే సీఎం చంద్రబాబు లక్ష్యం



## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అమరావతి : చీఫ్ బ్యూరో ఏప్రిల్ 30 పల్లె వెలుగు:** రాష్ట్రంలో ఆర్యవైశ్యుల అభివృద్ధే సీఎం చంద్రబాబునాయుడి లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. బుధవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను రాష్ట్ర ఆర్య వైశ్యుల కార్పొరేషన్ చైర్మన్ దూండీ రాకేశ్ సహా పలువురు డైరెక్టర్లు కలిసి, వినతిపత్రం అందజేశారు. ఈ సందరరేగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఆర్థికంగా, రాజకీయంగా కూడా పెద్దపీట వేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఆర్యవైశ్యుల కార్పొరేషన్ ను ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. 2018-19లో ఆర్యవైశ్యుల అభివృద్ధికి సీఎం చంద్రబాబు రూ.30 కోట్ల మేర నిధులు కేటాయించారన్నారు. 2024-25, 2025-26 బడ్జెట్లో ఆర్యవైశ్యులకు భారీగా నిధులు కేటాయించారన్నారు. ఆర్యవైశ్యుల్లోని పేదలకు ఆర్థిక భరోసా కల్పించడానికి సహకార క్రెడిట్ సొసైటీ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. సీఎం ఆదేశాల మేరకు త్వరలో ఏపీ ఆర్యవైశ్య కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఏపీ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ మాదిరిగా ఏపీ ఆర్యవైశ్య కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటిని ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఏపీ ఆర్యవైశ్య కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా ఆర్యవైశ్యులకు రుణ సదుపాయం కల్పించి వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎంఎస్ఎంఈలో భాగంగా చిన్న,



మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటులో ఆర్యవైశ్యులకు పెద్దపీట వేయబోతున్నామన్నారు. ఆర్యవైశ్యుల కార్పొరేషన్ సభ్యులు తెలిపిన సీఎం చంద్రబాబు ద ృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. అంతకుముందు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ పాలక మండలి తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి మంత్రి సవితకు వినతిపత్రమందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండీ రాకేశ్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన జిల్లా పంచాయతీ అధికారికి వీడ్కోలు పలికిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 30 .పల్లె వెలుగు:)**:జిల్లా పంచాయతీ అధికారి షేక్ జమీఉల్లా పంచాయతీరాజ్ వ్యవస్థలో సుదీరకాలం క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీలోని నేషనల్ పీజీ కళాశాలలోని సమావేశపు హాలులో ఏర్పాటుచేసిన జిల్లా పంచాయతీ అధికారి షేక్ జమీఉల్లా పదవీ విరమణ వీడ్కోలు సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థల్లో కొలువుతీరిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యమని... పంచాయతీరాజ్ వ్యవస్థలో సుదీరకాలం క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి జిల్లా పంచాయతీ అధికారి షేక్ జమీబుల్లా పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. నంద్యాల జిల్లాలో జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి విస్తృత సేవలు అందించారన్నారు. ప్రధానంగా శ్రీశైలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు, ఉగాది ఉత్సవాలు, గత నాలుగు నెలల నుండి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన స్వరా?ంధ్ర - స్వఛ ేఆంధ్ర కార్యక్రమాల్లో పాల్గొని పారిశుధ్య చర్యలు ముమ్మరం చేసి ముందుండి నడిపించారని కలెక్టర్ తెలిపారు. జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి, డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, డిఎల్డిఓ శివారెడ్డి తదితరులు జిల్లా పంచాయతీ అధికారి జమీ ఉల్లా చేసిన సేవలను కొనియాడారు.అనంతరం పదవీ విరమణ పొందిన జిల్లా పంచాయతీ అధికారికి జిల్లా కలెక్టర్, తదితర అధికారులు పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు.




# బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 30 పల్లె వెలుగు:)**:ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పరిశీలించారు. బుధవారం నంద్యాల పట్టణం కేసి కెనాల్ కాంపౌండ్ లోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయంలో రక్త నిల్వ కేంద్ర ఏర్పాటు కోసం పునరుద్ధరించిన భవనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల జిల్లా కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రక్త నిల్వ కేంద్ర ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని

ఈ మేరకు పునరుద్ధరించిన భవనాన్ని కలెక్టర్ పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను త్వరలో ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సంబంధిత ఇంజనీర్, రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బందిని ఆదేశించారు. రక్త నిల్వ కేంద్రానికి అవసరమయ్యే నూతన పరికరాలను, రక్తం నిల్వ చేసే యంత్రాలను కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కమిటి వైస్ చైర్మన్ మారుతి కుమార్, కోశాధికారి నాగేశ్వర రావ్, కమిటి సభ్యులు ఉస్మాన్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.





# హిందూ, ముస్లిం భాయి భాయి..పాకిస్తాన్ డౌన్ డౌన్..




## జామియా మసీదు పీఠాధిపతి సాదిక్ పాషా ఖాద్రి

**జమ్మలమడుగు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 30** కాశ్మీర్ లోని పెహల్గాం ప్రాంతం లో సంతోషం కోసం విహార యాత్రకు వచ్చిన పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు దొంగ చాటుగా వచ్చి అమానుషంగా దాడి చేసి 28 మందిని చంపడం పిరికిపంద చర్య అని జమ్మలమడుగు జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్ షా షాదిక్ పాషా ఖాద్రి పేర్కొన్నారు. ఈరోజుపట్టణంలోని తాడిపత్రి రోడ్డులో వైయస్సార్ పార్టీ మైనార్టీ రాష్ట్ర అధికార జాయింట్ సెక్రెటరీ మరియు 1వ వార్డు కౌన్సిలర్ ముల్లా జానీ ఆధ్వర్యంలో పాకిస్థానీ ఉగ్రవాదులు ఫెయిల్గామ్ లో పర్యాటకులను అతి దారునంగా చంపిన విషయంపై ఖండిస్తూ పాకిస్తాన్ డౌన్డౌన్ అంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జామీయా మసీదు పీఠాధిపతి మాట్లాడుతూ భారతదేశంలో హిందూ ముస్లిం భాయి భాయి అంటూ సోదర భావంతో ఎలాంటి విద్వేషాలు లేకుండా జీవిస్తున్నారని, అలాంటి భారతదేశంలో పాకిస్తానీ ఉగ్రవాదులు దొంగచాటుగా వచ్చి ఒక్కసారిగా అమాయక ప్రజలపై దాడి చేసి చంపడం ఎంతో నీచమైన చర్యఅన్నారు. అనంతరం మైనార్టీనాయకులు ముల్లా జానీ మాట్లాడుతూ ఎప్పటికీ భారత దేశంలో పుట్టిన ముస్లింలు ఇక్కడే పుట్టారని ఇక్కడే చస్తారని, దేశం కోసం పోరాటం చేయ వలసి వస్తే




ఎప్పటికైనా భారత దేశంలోని ముస్లింలు ముందు వరుసలోఉంటారని తెలిపారు. పాకిస్తాన్ నీచులు చేసిన పిరికి పంద చర్య ఖండిస్తున్నామని భవిష్యత్తులో ఇలాంటిపనులు చేస్తే చెప్పుతో కొట్టినట్టు బుద్ధి చెబుతామని తెలిపారు. అనంతరం పాకిస్తాన్ డౌన్ డౌన్, హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ నినాదాలు చేస్తూ పాకిస్తాన్ పేరు పై పెట్రోల్ పోసి తగల బెట్టారు. ఈకార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు




## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరంచీఫ్ బ్యూరో: ఏప్రిల్ 30,పల్లె వెలుగు** జిల్లాలో మే 4న నీట్ యూజీ– 2025 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాలు నుండి నీట్ పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లపై నీట్ యూజీ అధికారులు, సూపరింటెండెంట్లు, విద్యా శాఖా అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం రెండు సెంటర్లను తాడేపల్లిగూడెంలో ఏర్పాటుచేసి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో నిట్ లో ఒక పరీక్ష కేంద్రం, శశి ఇంజనీరింగ్ కళాశాలలో ఒక పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ పరీక్షల్లో మొత్తం 2100 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం 2.00 గంటల నుండి 5.00 గంటల వరకు ఆఫ్ లైన్ విధానంలో జరుగుతుందని చెప్పారు. ఉదయం 11.00 గంటల నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటులు చేయాలని పోలీసు శాఖ వారిని ఆదేశించారు. కస్టోడియన్ బ్యాంకుకు వచ్చిన పరీక్ష పేపర్లను సూపరింటెండెంట్లు, పోలీసు సహకారంతో తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. పోలీసు సిబ్బంది పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులు ఆదేశించారు. దివ్యాంగ విద్యార్థులకు పరీక్ష కేంద్రంలో వీల్ చైర్లను, సహాయకులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నీట్ యూజీ నియమ నిబంధనలను తప్పక పాటించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలకు హాజరగు అభ్యర్థులు సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతి లేవని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు మౌలిక వసతులైన టాయిలెట్స్, త్రాగునీరు ఉండేలా చూసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్.టి.సి బస్సులు తగు విధంగా ఉదయము సాయంత్ర వేళల్లో అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఏఎన్ఎం, 108 వాహనాన్ని అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద గుమికూడకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.



పరీక్ష కేంద్రము సమీపంలో ఎక్కడ కూడా జిరాక్స్ కేంద్రాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద మహిళా పోలీస్ ను కూడా నియమించాలన్నారు.

తాడేపల్లిగూడెం పరిధిలో రెండు పరీక్ష కేంద్రాలు

1) నిట్ కళాశాలలో ఎస్ ఆర్ కె అకడమిక్ కాంప్లెక్స్, ఎంఎంఎం అకడమిక్ కాంప్లెక్స్.

2) శశి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజనీరింగ్ కళాశాలలో నికోల తెస్లా బిల్డింగ్ బ్లాక్ నెంబర్.22, అలాన్ టూరింగ్ బిల్డింగ్ బ్లాక్ నెంబర్.23. గూగుల్ మీట్ లో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, డిఇఓ ఇ. నారాయణ, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.శివన్నారాయణ రెడ్డి, పోలీసు డిపార్ట్మెంట్ నోడల్ అధికారులు ఎస్పైలు పి.నాగరాజు, జె వి ఎన్ ప్రసాద్, కె శ్రీనివాస్, ఆర్ బెన్నీ రాజు, సూపరింటెండెంట్స్ డాక్టర్ మాచవరపు రాముడు, డాక్టర్ జె క ృష?మూర్తి, డాక్టర్ క ృష? చైతన్య, డాక్టర్ ఆర్ సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు...

# పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీ



## -ఏపీయూడబ్ల్యుజే- ప్రైవేటు పాఠశాలల సంయుక్త నిర్ణయం

**నంద్యాల ప్రతినిధి:: ఏప్రిల్ 30 పల్లె వెలుగు** రానున్న విద్యాసంవత్సరంలో పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీని అందిస్తామని నంద్యాల జిల్లా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అంగీకరించాయి. ఏపీయుడబ్ల్యుజే నంద్యాల జిల్లా కమిటి ఆధ్వర్యంలో రామక ృష?, డిగ్రీ కళాశాల మినీ ఆడి టోరియంలో బుధవారం జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ (ఏపీపీఎస్) మరియు ఆంధ్రప్రదేశ్ అన్ఎయిడెడ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ఏపీయుఎస్ఎంఏ) ప్రతినిధులతో పాటు వివిధ పాఠశాలల యాజమాన్యాలు హాజరయ్యాయి. ముందుగా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు చలంబాబు మాట్లాడుతూ పాత్రికేయులకు ఏలాంటి జీత భత్యాలు ఉండవని, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ అధికారులు ఇచ్చే ప్రకటనల కమీషన్లు మాత్రమే ఉంటాయని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా పని చేస్తున్న పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలని కోరారు. ఏపీపీఎస్ఏ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్. రాయలసీమ అధ్యక్షుడు దండె



దస్తగిరి, పడకండ్ల సుబ్రహ్మణ్యం, భాస్కర్, దస్తగిరిలు మాట్లాడుతూ బడ్జెట్ పాఠశాలల్లో పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీని అందిస్తున్నామన్నారు. ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వచ్చిన ఏపీయుడబ్ల్యుజే ప్రతిపాదనను బడ్జెట్ పాఠశాలల యాజమాన్యాలు స్వాగతిస్తున్నాయని అన్నారు. బడ్జెట్ పాఠశాలలను ఎంతో కష్టంతో యాజమాన్యాలు నడుపుతున్నాయని, పాత్రికేయులు సహ ృదయంతో సహకరించాలని కోరారు. కుటుంబ సభ్యులే బడ్జెట్ పాఠశాలలను నిర్వహిస్తున్నాయన్న విషయాన్ని గమనించాలని అన్నారు. ఏపీయుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షుడు మధుబాబు మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలతో పాటు కార్పోరేట్ పాఠశాలలు పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీని అందించాలని కోరారు. ప్రతి ఏడాది కొన్ని యాజమాన్యాలు పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీ విషయంలో స్పష్టత ఇవ్వకపోవడం వల్ల పాత్రికేయులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫీజు రాయితీ విషయానికి వచ్చే సరికి కొన్ని యాజమాన్యాలు సరైన సమాధానాలు కూడా ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. ఏపీయుడబ్ల్యుజే విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ గణియా రాజకుమారి సానుకూలంగా స్పందిస్తున్నారని అన్నారు. గత డీఈవో సుధాకర్ రెడ్డి, ప్రస్తుత డీఈవో జనార్ధన్ రెడ్డి లు పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీని అందించే అంశంపై స్పష్టతలేని ప్రొసిడింగ్స్ ఇవ్వడం వల్ల గత ఏడాది



పాత్రికేయుల పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారులతో మాట్లాడేందుకు ప్రయత్నించినా అందుబాబులోకి రాకపోవడం దారుణమని అన్నారు. ఈ ఏడాది ఒక ప్రణాళిక బద్ధంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం నిర?యించాలని జిల్లా కమిటీ నిర?యం మేరకు సమావేశాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. కార్పోరేట్ పాఠశాలలైన నారాయణ, చైతన్య, భాష్యం, అలాగే ఎస్ డిఆర్, గుడ్ షెపర్డ్ ఎల్ కేఆర్ యాజమాన్యాలు పాత్రికేయుల పిల్లల ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. ఏపీయుడబ్ల్యుజే సభ్యుల పిల్లలు చదివే పాఠశాలల యాజమాన్యాలకు తమ అసోసియేషన్ తరుపున దరఖాస్తు అందించాలన్న బడ్జెట్, కార్పోరేట్ పాఠశాలల యాజమాన్యాల ప్రతిపాదనల మేరకు ఆయా యాజమాన్యాలకు అందిస్తామని అన్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలల్లో కొంత మేర ఉచిత విద్య అందించాల్సి ఉంటుందని, ఆ జాబితాలో పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీ అందిస్తే పాత్రికేయుల కుటుంబాల్లో వెలుగులు నింపినవారు అవుతారన్నారు. ఈ సమావేశంలో ఏపీయూ డబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి ఉస్మాన్, విజయ్ కుమార్, నారాయణ పాండే, కాంట్రాక్టర్ ఆరీఫ్, నాగేశ్వరరెడ్డి, దైవాదీనం, నెరవాటి రోహిత్, బోగేశ్వరరెడ్డి, వాసవి రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

# నటుడు మోహన్ బాబుకి సుప్రీంలో దక్కని ఊరట

నటుడు, శ్రీ విద్యానికేతన్ సంస్థల వ్యవస్థాపకుడు మోహన్ బాబుకి సుప్రీంకోర్టులో బిగ్ షాక్ తగిలింది. ఎల్లుండి కోర్టు విచారణకు మోహన్ బాబు హాజరు కావలసిందేనని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. 2019లో ఫీజు రేయింబర్స్ మెంట్ కోసం తిరుపతిలో మోహన్ బాబు ధర్నా చేసిన సంగతి తెలిసిందే. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ధర్నా చేయడంపై వివాదం నెలకొంది. ఎన్నికల కోడ్కు విరుద్ధంగా ధర్నా చేశారని ఏపీ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు.

**హాజరు కావాల్సిందే**

2021లో పోలీసులు చార్జిషీట్ను దాఖలు చేశారు. అయితే, ఈ చార్జిషీట్ను కొట్టేయాలని నటుడు మోహన్ బాబు సుప్రీంను ఆశ్రయించారు. అయితే, మోహన్ బాబు పిటేషన్ను విచారించిన జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాసనం.. ఛార్జ్ షీట్ను కొట్టేయడానికి నిరాకరించింది. ఎల్లుండి విచారణకు రావాలని స్పష్టం చేసింది. అయితే, ఎల్లుండి తిరుపతి మెజిస్ట్రేట్ కోర్ట్లో విచారణకు హాజరు కాకుండా మినహాయింపు అయినా ఇవ్వాలని మోహన్ బాబు తరపు న్యాయవాది సుప్రీంలో కోరారు. అందుకు నిరాకరించిన ధర్మాసనం ఎల్లుండి విచారణకి మోహన్ బాబు హాజరు కావాల్సిందేనని తేల్చి చెప్పింది.





# కార్మిక దినోత్సవం మేడే ను జయప్రదం చేయండి



**జమ్మలమడుగు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 30** ప్రపంచ కార్మిక దినోత్సవం మే 1న జరిగే మేడేని జయప్రదం చేయాలని సీఐటీయూ మైలవరం మండల కమిటీ కన్వీనర్ ఏ.వినయ్ కుమార్ తెలిపారు. మైలవరం లో బుదవారం నాడు స్థానిక ఆటో స్టాండ్ నందు మే డే కు సంబంధించినటువంటి కరపత్రాలను మైలవరం ఆటో వర్కర్స్ యూనియన్ ,(సిఐటియు అనుబంధం ) కార్యదర్శి గేబుసా (నన్నే) తో కలిసి కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ 8 గంటల పని విధానాన్ని సాధించుకున్న రోజు గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా కార్మికులందరూ కలిసి జరుపుకునే పండుగ మేడే అన్నారు. అంతటి చరిత్ర కలిగినటువంటి ఎనిమిది గంటల పని విధానాన్ని కేంద్ర ప్రభుత్వం కొత్తగా కార్మిక లో హక్కులు హరించే విధంగా నిర?యాలు తీసుకుని ఎనిమిది గంటల పని విధానాన్ని నిర్వీర్యం చేసి 12 గంటల దినాన్ని అమలు చేయడానికి కేంద్రం కుయుక్తులు పడుతుందన్నారు. కార్మికుల హక్కులను కాపాడుకోవడం కోసం ఎనిమిది గంటల పని విధానాన్ని సిఐటియు అనేక పోరాటాలు కార్మికుల పక్షాన నిలబడి పోరాడడం జరుగుతుందని అన్నారు. అటువంటి చరిత్ర కలిగినటువంటి మేడేని ప్రతి ఒక్క కార్మికుడు జయప్రదం చేయాలని జయప్రదంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా మైలవరం ఆటో స్టాండ్ వద్ద సిఐటియు జెండా ఆవిష్కరణ మే 1న మేడే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ , రవి లు పాల్గొన్నారు.

## శిధిలావస్థకు చేరిన మ్యూజియం ని అభివృద్ధి చేయాలి. డివైఎఫ్ఐ




**మైలవరం పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 30** మైలవరం మండలంలోని చరిత్ర కలిగినటువంటి మ్యూజియం పురావస్తు శాఖ అధికారులు మ్యూజియం ని మరమ్మతులు చేసి అభివ ృద్ధిలో తీసుకొని రావాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విరణాల శివకుమార్ తెలిపారు బుధవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మైలవరం విజయాన్ని సందర్శించారు. ఈ సందరరేగా శివకుమార్ మాట్లాడుతూ చరిత్ర కలిగినటువంటి మ్యూజియం నేడు మూతపడడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. రేపటి తరానికి గత చరిత్ర ఆనవాళ్లు ఈ మ్యూజియం సందర్శన అన్నారు. పురావస్తు కత్తులు నాణ్యాలు ఇతర అనేక ఉంటే మన చరిత్ర ఎంతో తెలుసుకునే అవకాశం ఉంది అన్నారు. మైలవరం మ్యూజియం అధికారుల నిర్లక్ష్యం కారణంగా బూత్ బంగ్లా గా తయారైందన్నారు. కావున అధికారులు పురావస్తు శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి మ్యూజియానికి మరమ్మతులు నిర్వహించి అభివ ృద్ధిలోకి తీసుకొని వచ్చి గత వైభవాన్ని తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకుల లక్ష్మీనారాయణ దాసు పాల్గొన్నారు.

## వీరాయి పల్లెలోశ్రీ శ్రీ పెద్దమ్మ దేవర ఉత్సవం.



**బేతంచెర్ల ఏప్రిల్ 30(పల్లె వెలుగ ).** బేతంచెర్ల మండల పరిధిలోని వీరాయపల్లి గ్రామంలో పెద్దమ్మ దేవర మహోత్సవం బుధవారం గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి,వైఎస్ఆర్సిపి మండల సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రుడు,అధికార ప్రతినిధి మురళి క ృష?, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, సర్పంచులు కోడె వెంకటేశ్వర్లు, తిమ్మయ్య, చిన్న ఎద్దులన్న, వైఎస్ఆర్సిపి నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, బుగ్గన కుమార్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, పిక్కిలి మనోహర్ నాయుడు, చలపతి రెడ్డి, వెంకీ రెడ్డి, తిమ్మయ్య, మద్దిలేటి స్వామి, గుని నాగేశ్వరరావు గ్రామ నాయకులు హాజరయ్యారు. ఈ సందరరేగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గడివేముల మండలం కొర్రపోలురు గ్రామంలో టిడిపి సభ్యత కార్డులు పంపిణీ..

**పల్లె వెలుగు గడివేముల.** నంద్యాల జిల్లా గడివేముల మండల పరిధిలోగల కొర్రపోలూరు గ్రామంలో టిడిపి సభ్యత నమోదు కార్డులు దేశతెలుగుదేశం పార్టీ తరపున నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక స్థానం ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , జాతీయ టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారు కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి, ఎన్నో టీడీపీ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. టిడిపి సభ్యత్వం కలిగిన శ్రేణులుకు భీమా సౌకర్యంతో పాటు, పిల్లల చదువులకు, ఉద్యోగ కల్పన జరుగుతుంది అందుకే పార్టీ సభ్యత కార్డు నమోదు ప్రవేశపెట్టిన చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు తెలుగుదేశం పార్టీని స్థాపించిన రోజు నుంచి కార్యకర్తల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. అంతేగాకుండా సమాజంలో కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలియజేస్తూ ప్రజలకు కార్డులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కొరపోలురు గ్రామ సర్పంచ్ మాలిక్ భాష, మరియు బూత్ కన్వీనర్ షేక్ మహబూబ్ బాషా, టిడిపి నాయకులు శివ శంకర్ రెడ్డి, హసన్ బాషా, దాసరి వెంకటరమణ, కార్యకర్తలు బాలశంకర్,రసూల్ మరియు రఫీ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## ఒంటిమిట్ట ఎంపీపీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నల్లగొండ లక్ష్మీదేవి రాబోయే స్థానిక ఎలక్షన్లో ఒంటిమిట్ట మండలంలో తెలుగుదేశం పార్టీ విజయ ఢంకా మోగిస్తాం. మేడ విజయ శేఖర్ రెడ్డి





**ఒంటిమిట్ట పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 30** కడప జిల్లా రాజంపేట నియోజవర్గం ఒంటిమిట్ట మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఇంచార్జ్ ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన నల్లగొండ లక్ష్మీదేవి ప్రస్తుతం ఉన్న అక్కి లక్ష్మీదేవి అనారోగ్య కారణం వల్ల మూడు నెలలు సెలవు తీసుకోవడంతో ఆయన స్థానంలో నల్లగొండ లక్ష్మీదేవిని ఇన్చార్జి ఎంపీపీగా భర్తతో చేపట్టారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాజంపేట తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యువ నాయకుడు మేడ విజయ శేఖర్ రెడ్డి ఎన్ మధు రెడ్డి పాల్గొన్నారు ఈ సందరరేగా ఆయన నూతనంగా బాధ్యతలు చేపట్టిన నల్లగొండ లక్ష్మీదేవిని ఆమె భర్త నల్లగొండ వెంకటసుబ్బారెడ్డిని సాల్వతో ఘనంగా సన్మానించారు మెడ విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో వైసిపి అధికారంలో ఉన్నప్పుడు టిడిపి నాయకులు ఎంపీడీవో కార్యాలయానికి రాలేని విధంగా వైసిపి నేతలు మండల పాలన సాగించారు రాబోయే రోజుల్లో అటువంటి పరిస్థితులు ఉండవు నాయకులకు కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని విజయ శేఖర్ రెడ్డి తెలియజేశారు భవిష్యత్తులో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో

ఒంటిమిట్ట మండలంలోని అన్ని స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించి ఎంపిపి స్థానాన్ని దక్కించు కోవడం ఖాయమని విజయ శేఖర్ రెడ్డి తెలియజేశారు అలాగే నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీపీ నల్లగొండ లక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రజా సమస్యలకు ముందుంటానని మండల అభివృద్ధికి నా వంతు సహాయాన్ని నేను నెరవేరుస్తానని ఆమె తెలిపారు ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి నారా లోకేష్ గారికి పాదాభివందనాలు తెలియజేశారు మండల టిడిపి నాయకులకు కార్యకర్తలకు మండల ప్రజలకు అభినందన తెలుగు చేశారు అనంతరం నల్లగొండు వెంకట సుబ్బారెడ్డి ఇందు ఏర్పాటు చేశారు

ఎంపీడీవో కులాయి బాబు కార్యాలయ సిబ్బంది పిడుగు సుబ్బారెడ్డి ఎన్. మధుసూదన్ రెడ్డి గజ్జల నాగముని రెడ్డి ఓబుల్ రెడ్డి ఎంపీటీసీ పాషా ఎంవి రమణ పి వెంకటరమణ రఘురాం రెడ్డి కొత్తపల్లి యానాదయ్య దత్తాత్రేయ సుంకేసుల సౌదయ్య వినోద్ రెడ్డి గఫూర్ సుబ్బయ్య ప్రతాపరెడ్డి కత్తి చంద్ర కత్తి ఐశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆవో పా మహిళా విభాగ్ వారి ఆధ్వర్యంలో సిమెంట్ బల్లల ఏర్పాటు



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 30 పల్లె వెలుగు** ఆవోపా మహిళ విభాగ్ వారి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్లో సిమెంటు బల్లలు ఏర్పాటు చేశారు, బైసాని ఉమా రవి ప్రకాష్ వారి వివాహ దినోత్సవ సందరరేగా వారు ఆర్టీసీ బస్టాండ్:8 వేల రూపాయలు విలువగల రెండు సిమెంట్ బల్లలు ఆవోపా మహిళా విభాగం వారి శాశ్విత సేవానిధి ద్వారా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమమునకు దాత బైసాని రవి ప్రకాష్ దంపతులు మహిళా విభాగ అధ్యక్షురాలు సుజాత మరియు కాత్యాయని, శ్రీదేవి, లలిత, లక్ష్మి, యశోద, విజయలక్ష్మి హాజరు అయినారు. అలాగే అవోపాసభ్యులు మరియు ఆర్టీసీ ట్రాఫిక్ ఇంచార్జ్ కె శ్రీనివాసులు హాజరు అయినారు.సుజాత మాట్లాడుతూ ఆర్టీసీబస్టాండ్ ప్రాంగణంలో సిమెంటు బల్లలు ప్రయాణికులకు చాలా ఉపయోగపడతాయని తెలిపారు. ఆర్టీసీవారు అవొపా వారి సేవలను కొనియాడారు. దాత బైసాని ఉమారవిప్రకాష్ వార దాత ృత్వానికి ధన్యవాదాలు తెలిపారు

## కార్మిక దినోత్సవం మేడే ను జయప్రదం చేయండి: సిఐటియు మండల కార్యదర్శి మహబూబ్ ఖాన్



**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 30:** ప్రపంచ కార్మిక దినోత్సవం మే 1న జరిగే మే డే ను జయప్రదం చేయాలని మండల సీఐటీయూ కార్యదర్శి మహబూబ్ ఖాన్ పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ బుదవారం నాడు స్థానిక మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు మే డే కు సంబంధించినటు వంటి స్లోకన్స్ వినిపిస్తూ, ర్యాలీ కార్యక్రమం జరుగుతుందని, మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరవుతారని ఆయన తెలిపారు.సమయం ఉదయం 8 గంటల పని విధానాన్ని సాధించుకున్న రోజు గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా కార్మికులందరూ కలిసి జరుపుకునే పండుగ మేడే అన్నారు. అంతటి చరిత్ర కలిగినటువంటి 8 గంటల పని విధానాన్ని కేంద్ర ప్రభుత్వం కొత్తగా కార్మిక లో హక్కులు హరించే విధంగా నిర?యాలు తీసుకుని 8 గంటల పని విధానాన్ని నిర్వీర్యం చేసి 12 గంటల దినాన్ని అమలు చేయడానికి కేంద్రం కుయుక్తులు పడుతుందన్నారు. కార్మికుల హక్కులను కాపాడుకోవడం కోసం 8 గంటల పని విధానాన్ని సిఐటియు అనేక పోరాటాలు కార్మికుల పక్షాన నిలబడి పోరాడడం జరుగుతుందని అన్నారు. అటువంటి చరిత్ర కలిగినటువంటి మేడేని ప్రతి ఒక్క కార్మికులు ఉదయం 8 గంటలకే హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అమరాపురం మండలం సిఐటియు మండల కార్యదర్శి, మహబూబ్ ఖాన్ పిలుపునిచ్చారు.

## రైతుల నుంచి ఇంతవరకు 1.84 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు..

**ధాన్యం సేకరణ 2.20 లక్షల మెట్రిక్ టన్నులకు పెంపు..**

**ఓపెన్ మార్కెట్ నందు 677 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు..**

**రైతు సేవాకేంద్రాల్లో అధనంగా 11,82,696 గోనె సంచులు అందుబాటు..**

**జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి.**



**ఏలూరు,చీఫ్ ఏప్రిల్,30 పల్లె వెలుగు :** రైతుల నుంచి ఇంతవరకు 1.84 లక్షల మెట్రిక్ టన్నుల రబీ ధాన్యం కొనుగోలు చేసినట్లు జిల్లాజాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో రబీ ధాన్యం కొనుగోలు, సిఎంఆర్ రైస్ పై రైస్ మిల్లుల యాజమాన్యాలతో, పౌర సరఫరాల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ రబీ 2024-25 రైతుల నుండి ధాన్యం సేకరణలోభాగంగా తొలుత 1.50 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని నిర్ధేశించారని, అయితే జిల్లా యంత్రాంగం వారి సూచనల మేరకు ధాన్యం దిగుబడి ఎక్కువ వున్నందున జిల్లా టార్గెట్ ని 2.00 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచడం జరిగిందన్నారు. తదుపరి జిల్లా వ్యవసాయ అధికారి, ఏలూరు వారి నివేదిక ప్రకారం ధాన్యం దిగుబడి ఎక్కువ వున్నందున జిల్లా యంత్రాంగం మరో 20 వేల మెట్రిక్ టన్నులకు అధనపు లక్ష్యాన్ని కేటాయించడం జరిగిందన్నారు. దీంతో ఏలూరు జిల్లా యొక్క లక్ష్యం 2.00 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 2.20 లక్షల మెట్రిక్ టన్నులుగా నిర?యించడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలోని ఓపెన్ మార్కెట్ నందు 677.400 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారన్నారు. ఓపెన్ మార్కెట్లో ధాన్యం కొనుగోలును పెంచాలని జాయింట్ కలెక్టర్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. రైతులకు గిట్టుబాటు ధర అందించాలని, లేని యడల రైస్ మిల్లుల యాజమాన్యం పై తగు చర్యలు తీసుకోబడతాయన్నారు. ప్రస్తుతం జిల్లాలో వున్న అన్నీ రైతు సేవాకేంద్రాల ద్వారా 44,53,250 గోనె సంచులను రైతులకు సరఫరా చేసి జిల్లాలో 1.84 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రైతులు కోరిక మేరకు పెంచిన లక్ష్యనికి అనగా ప్రస్తుతానికి 0.36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి గాను 9,00,000 గోనె సంచులను అవసరమై వుందన్నారు. కానీ రైతు సేవాకేంద్రాల వద్ద అదనంగా 11,82,696 గోనె సంచులు రైతులకు అందుబాటులో వుంచడం జరిగిందన్నారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రైతులకు తగిన ఏర్పాట్లు జిల్లా యంత్రాగం చేసివుందని, దానికి గాను టార్పాన్లు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.జిల్లా యొక్క టార్గెట్ లో సిఎంఆర్ రైస్ ను 15,000 మెట్రిక్ టన్నులను ఎఫ్ సిఐ గోడౌన్ కు, మిగిలిన 1,32,400 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ రైస్ ను సివిల్ సప్లైయిస్ కార్పోరేషన్ గోడౌన్ లకు తరలించాలన్నారు. ప్రభుత్వం వారు నిర?యించిన సమయంలో అందించిన ఎడల సదరు రైస్ మిల్లుల యాజమాన్యం పై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయన్నారు.

సమావేశంలో జిల్లా పౌర సరఫరాల మేనేజరు పిఎస్ఆర్ మూర్తి, డిఎస్ఓ ప్రతాప్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకిదేవి, పలువురు రైస్ మిల్లుల అసోషియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు..

## రుద్రవరంలో బాల్య వివాహం.. కేసు నమోదు చేసిన పోలీసులు.



**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 30 పల్లె వెలుగు :** రుద్రవరం మండల కేంద్రంలోని అటవీ ప్రాంతంలో గల గుట్టకొండ నరసింహస్వామి ఆలయంలో బుధవారం బాల్య వివాహం చేస్తున్నారన్న సమాచారం అందుకున్న ఆళ్లగడ్డ తేజేశ్వరి సంఘటన స్థలాన్ని చేరుకున్నారు. బాల్య వివాహాన్ని అడ్డుకొని ఆత్మకూరు మండలం కూరుకుంద గ్రామానికి చెందిన మైనర్ బాలిక ను మరియు రుద్రవరం గ్రామానికి చెందిన అబ్బాయినీ మరియు ఇరువురి కుటుంబ సభ్యులను విచారించి వెంటనే రుద్రవరం పోలీస్ స్టేషన్ ముందు హాజరు పరిచి వారిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ పిర్యాదు పై అబ్బాయి, అతని తల్లి దండ్రుల పై మరియు అమ్మాయి తల్లిదండ్రుల పై రుద్రవరం ఎస్సై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందరరేగా ఆళ్ళగడ్డ %జణూా% తేజేశ్వరి మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని అలా ఎవరు చేసిన చేయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఆదర్శ పాఠశాల రుద్రవరం యందు ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు..



**కార్పొరేట్ కళాశాల ధీటుగా రుద్రవరం ఆదర్శ పాఠశాల...**

**'ఇంటర్' ప్రవేశాలకి ఆఖరు తేది మే 22**

ఆదర్శ పాఠశాల రుద్రవరం యందు 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు నోటిఫికేషన్ వెలువడింది.ప్రవేశ ప్రక్రియకు సంబంధించి మే 22 చివరి తేది,కావున పదవ తరగతి అర్హత ఉన్న విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. పదోతరగతి పాసైన అందరూ విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు. దూర ప్రాంతాల విద్యార్థినిలకు హాస్టల్ సదుపాయం కూడా కలదు. మే 22 లోపు త్వరగా ఆన్లైన్లో అప్లికేషన్ పూర్తి చేయగలరు. ఓసి, బిసి అభ్యర్థులు 200 రూపాయలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 150 రూపాయలు ఆన్లైన్లో చెల్లించి, దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేయగలరు.మన కళాశాల యందు ఎంపీసీ, బైపిసి, సీఈసీ, ఎం.ఈ.సి గ్రూపులు కలవు. ప్రవేశములు పదో తరగతి మార్కులు ఆధారంగా ,రూల్స్ ప్రకారం ఎంపిక చేయబడును.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఇంటర్ ఫలితాలు మంచిగా ఉన్నాయి,మన దగ్గర మంచి ఫ్యాకల్టీ ఉన్నది, కావున రుద్రవరం మండలంలోని పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు అందరూ ఈ సదా అవకాశాన్ని ఉపయోగించుకోవాలి అని అన్నారు.945,931,928,922,916,ఇలా మంచి మార్కులు చాలా మంది పిల్లలకి వచ్చాయి. కార్పొరేట్, ప్రవేట్ ధీటుగా మన దగ్గర ఫ్యాకల్టీ,ఇన్రా్? ఉంది. రుద్రవరం మండలంలోని ప్రతి ఒక్కరు, 10 పాసైన అందరూ తప్పకుండా మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. మే 22 లోపు దరఖాస్తు చేసుకోగలరు. వివరములకు ప్రిన్సిపాల్ నెంబర్ 9849215838,ఆఫీసు సిబ్బంది నిర్మల మేడమ్ నెంబర్ 9052577016 కూడా సంప్రదించగలరు.



## నంద్యాల లో పాకిస్తాన్ కు సమందించిన వ్యక్తులు ఉన్నటు మాకు టీవీ ఫ్టూజ్ దొరికింది.....

**మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి:** నంద్యాల లో పట్టణం లో ఉన్న %చీ+ూ,ం% కాలనీ లో రాష్ట్రీయ ధర్మ రక్షా దళ్ జిల్లా ఆధ్వర్యంలో 30/04/2025 ఉదయం 11 గంటలకు సమయం లో పాకిస్తాన్ కి వెతిరేకంగా పాకిస్తాన్ జెండాల స్టిక్కర్స్ రొడ్స్ పై అతికించడం జరిగింది....30/04/2025 సాయంత్రం 3:55 నుంచి 4:10 నిముషాల మధ్యకాలం లో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి పాకిస్తాన్ జెండా స్టిక్కర్స్ తొలిగించడం జరిగింది... వాటికీ సమందించిన వీడియోస్ సీసీటీవీ లో రికార్డింగ్ ఆయయ్...

## అబ్బీపురం గ్రామంలో వైభవంగా దేవర మహోత్సవం



**మహానంది ఏప్రిల్ 30 పల్లె వెలుగు ):-** మహానంది మండలం అబ్బీపురం గ్రామంలో బుధవారం పెద్దమ్మతల్లి దేవర మహొత్సవం ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి,విశేష పూజలు నిర్వహించారు.మహిళలు పెద్ద ఎత్తున బోనాలు,కాయాకర్పూరాలు సమర్పించారు.గ్రామం అంతా బంధువర్గాలతో కిటకిటలాడింది.ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా మహానంది ఎస్సై ఎన్.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మహానంది పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.



## విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా



**నంద్యాల క్రైమ్. ఏప్రిల్ 30 .పల్లె వెలుగు ):**నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు ఎనోర్స్మెంట్ వర్క్ లో భాగంగా జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా నేరాలు నియంత్రించుటకు శాంతి భద్రతల పరిరక్షణకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు.ఈ సందరరేగా జిల్లా పోలీసు అధికారులు వారి వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో వాహనాల తనిఖీలు నిర్వహించారు.అనుమానితులను విచారించి వారి వేలిముద్రాలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పోలీస్ అధికారులు మరియు సీసీఎస్ టీం బృందాలు పరిశీలించడం జరుగుతుంది.సైబర్ క్రైమ్ నేరాలపై మరియు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు.ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు.సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు.పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు.రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై తీసుకునే చర్యలలో భాగంగా జరిమానాలు విధించడం జరిగింది.





## తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి నూతన గృహ నిర్మాణ భూమి పూజ

**పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల**

**అమరాపురం పల్లె వెలుగు ) ఏప్రిల్ 30:** మడకశిర పట్టణంలో ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గురిబండ మండలం మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి వారి నూతన గ ృహ భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరైనారు. మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ రథసారతులు గా పార్టీ బలోపేతానికి క ృషి చేస్తూ స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు పాలనలో మడకశిర పారిశ్రామిక వాడగా అభివ ృద్ధి దూసుకుపోవడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న నాయకులుగా గుర్తింపు. డాక్టర్ శ్రీనివాస్ మూర్తి కుటుంబం పై భగవంతుడు ఆశీస్సులు నిండుగా ఉండాలని కోరుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలోనికి హాజరైన గుండుమల కు దంపతులు డాక్టర్ మంజు వాణి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి లు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేసినట్లు వారు తెలిపారు.



# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

**జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**19 ట్రాన్స్పోర్ట్ వాహనాలకు రూ.1.93 కోట్ల మేర రాయితీలు మంజూరు.**

వైఎస్ఆర్ జిల్లా,చీఫ్ బ్యూరో హీరోఏప్రిల్ 30: పల్లె వెలుగు పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుందని, జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి)సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరిమాట్లాడుతూ... జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్త ృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు ఆయన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివ ృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ద ృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రీయల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివ ృద్ధికి దోహద పడేలా.. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు.కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రాత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు.



పరిశ్రమల ప్రమోషన్ కు సంబంధించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపణపై అవగాహన పెంపొందించాలన్నారు.పారిశ్రామిక అభివ ృద్ధి పాలసీ (ఐ.డి.పి.) 2023-27 ద్వారా ఎస్సి, ఎస్టీ కేటగిరీకి సంబంధించి 19 ట్రాన్స్పోర్ట్ వాహనాల ఇన్వెస్మెంట్ సబ్సిడీ కింద రూ 1.93 కోట్ల రాయితీ మంజూరుకు కమిటీ ఆమోదం తెలుపగా.. ట్రాన్స్పోర్ట్ వెహికలకు సంబంధించి తనిఖీ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, ఏపీఐఐసీ జెడ్ ఏం శ్రీనివాసమూర్తి, మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సురేష్, ఐపివోలీడ్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ జనార్దన్,డిప్యూటీ కమిషన్ ఆఫ్ లేబర్ శ్రీకాంత్ నాయక్,డిక్కీ కోఆర్డినేటర్ శివ శంకర్, ఏపీఐఐసీ ప్రతినిధులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు,అగ్నిమాపక డిడిఆర్ఎఫ్ అధికారులు,డిటిఓ అధికారులు, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడీసీఎల్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## కార్మిక దినోత్సవాన్ని ఘనంగ నిర్వహిద్దాం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య



బనగానపల్లె ఏప్రిల్ 30 పల్లె వెలుగు కార్మిక దినోత్సవం మే డే ను ఘనంగా నిర్వహిద్దామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య పిలుపునిచ్చారు మే డే ను కార్మికులు నియోజవర్గ కేంద్రాల్లో, మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. బుధవారం పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో పి . సుంకయ్య పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పి .సుంకయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు, హాస్పిటల్, మున్సిపల్, వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో కార్మికులకు, స్కీం వర్కర్లైన ఆశ, అంగన్వాడీ మధ్యాహ్న భోజన పథకం, స్కూల్ ఆయా స్లిప్పర్స్, నంద్యాల జిల్లా కేంద్రంలో ఎస్పీవై రెడ్డి ఆగ్రో కెమికల్ ఫ్యాక్టరీ , జిల్లావ్యాప్తంగా ఉన్న విజయ పాల డైరీ లో పనిచేస్తున్న కార్మికులకు పని భద్రత కల్పించి తొలగించిన కార్మికులను ఉద్యోగంలోకి తీసుకొని కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శివ బాలక ృష?, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, నంద్యాల రైతు సంఘం అధ్యక్షుడు సోమన్న, ఆటో యూనియన్ నాయకులు నాగాంజనేయులు, రమేష్, జిలాన్, తదితరులు పాల్గొన్నారు.

## కంచి కామకోటి పీఠం నూతన పీఠాధిపతికి మహానందీశ్వరుని ప్రసాదాలు



మహానంది ఏప్రిల్ 30 ) పల్లె వెలుగు:- జగద్గురు శ్రీ కంచి కామకోటి మూలామ్నాయ సర్వజ్ఞ పీఠంలో బుధవారం 71,వ పీఠాధిపతిగా శిష్యస్వీకారం చేసిన సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామివారికి,శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహా స్వామిజీలకు మహానందీశ్వర స్వామివారి ప్రసాదాన్ని ఆలయ వేదపండితులు,ఈవో అందజేశారు.బుధవారం కంచి పీఠంలో శిష్య స్వీకారోత్సవంలో మహానంది క్షేత్రం నుంచి ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి,ఏఈఓ మధు,వేదపండితులు రవిశంకర్ అవధాని,హనుమంతు శర్మలు హాజరై పీఠాధిపతులకు శ్రీ కామేశ్వరీ మహానందీశ్వరుల ప్రసాదము,జ్ఞాపిక భక్తితో అందజేశారు.

# ప్రతి ఉద్యోగి జీవితంలోపదవి విరమణ సహజం





**విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకుని పదవి విరమణ పొందిన ఎస్ ఐ లక్ష్మారెడ్డి ఎస్సై లక్ష్మారెడ్డి దంపతులను గజమాల తో సత్కరించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివ ృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క**

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 30(పల్లె వెలుగు ములుగు జిల్లా కేంద్రంలోని డి ఎల్ ఆర్ గార్డెన్ జరిగిన పదవి విరమణ కార్యక్రమానికి హాజరైన మంత్రి ఎస్ఐ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన లక్ష్మా రెడ్డి నీ శాలువా గజమాల తో సత్కరించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివ ృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందిన లక్ష్మారెడ్డి ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు.ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు సర్వీస్ పూర్తి చేసిన ఎస్.ఐ సేవలను ఈ సందరరేగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో సూర్తీవంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు..



నాగల్ గిద్ద మండలం ఏప్రిల్/30/ పల్లె వెలుగు నాగల్ గిద్ద మండలం కేంద్రంలో బసవేశ్వర జయంతి వేడుకలు జరుపుకుంటున్న ద ృశ్యం... .బసవేశ్వర జయంతి వేడుకలను బుధవారం నాగల్ గిద్ద మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందరరేగా ఆయన చితపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేశ్వర రావు ఇన్చార్జి తాసిల్దార్ శివక ృష? మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్ పి ఎ ఎస్ సి చైర్మన్ శ్రీకాంత్ మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగిశెట్టి పటేల్ మాజీ ఎంపిటిసి సంజీవ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఖైదీలకు జైలు శాఖ మరో అడుగు ముందుకేసింది






ఖైదీలకు పదో తరగతి విద్య %--% తెలంగాణ జైళ్ల శాఖ, (ఎన్ఐఓఎస్) సంయుక్త కార్యక్రమం

హైదరాబాద్: ఖైదీల పునరవాస దిశగా తెలంగాణ జైళ్ల శాఖ మరో అడుగు ముందుకేసింది. డా. సౌమ్య మిశ్రా, ఐపీఎస్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ నేత ృత్వంలో, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (ఎన్ఐఓఎస్) తో భాగస్వామ్యంతో ఖైదీలకు పదో తరగతి చదువుల అవకాశం కల్పించారు.

ఇదివరకు 'థమ్ ఇన్ - సైన్ అవుట్' వంటి అక్షరాస్యత కార్యక్రమం, బి.ఆర్.ఏ ఓ యు ద్వారా ఉన్నత విద్యవైపు అడుగులు వేసిన జైళ్ల శాఖ, ఇప్పుడు ఎన్ఐఓఎస్ తో 2024లో ఒప్పందం చేసుకుని సెకండరీ కోర్సును ప్రారంభించింది. 2024%--%25 విద్యా సంవత్సరానికి మొత్తం 108 మంది ఖైదీలు చేరారు:చర్లపల్లి: 73 నిజామాబాద్: 20 కరీంనగర్: 5 మహబూబ్నగర్: 2 మహిళా జైలు, హైదరాబాద్: 8 పాఠ్యాంశాల్లో ఐదు ప్రధాన సబ్జెక్టులు ఉంటాయి: సామాజిక శాస్త్రం (213), ఆర్థిక శాస్త్రం (214), బిజినెస్ స్టడీస్ (215), ఇంగ్లీష్ (202), రెండవ భాష (తెలుగు, ఉర్దూ లేదా హిందీ). కోర్సులు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో అందుబాటులో ఉన్నాయి. పాఠ్యపుస్తకాలు, వీడియో క్లాసులు, గైడ్లు, ఇతర చదువుకు అవసరమైన వనరులు ఖైదీలకు అందించబడతాయి. పరీక్షలు అక్టోబర్ 2025లో జరగనున్నాయి. ఫలితాలు జనవరి 2026లో వెలువడుతాయి. సర్టిఫికెట్లు ఫిబ్రవరి 2026లో పంపిణీ చేస్తారు. కార్యక్రమం ప్రారంభోత్సవంలో ఖైదీలు తమ భావోద్వేగాలను పంచుకున్నారు. నిజామాబాద్ జైలు నుంచి ఓ ఖైదీ, "ఐదో తరగతి వరకే చదివాను. ఎవరూ చదువు ముఖ్యం అని చెప్పలేదు. పరిస్థితులు సహకరించలేదు," అని వివరించాడు. మహబూబ్నగర్ ఖైదీ మాట్లాడుతూ, "జైలుకు వచ్చే ముందు ఆరో తరగతి వరకు మాత్రమే చదివాను. ఒకసారి కౌన్సిలర్ పోటీలో నిలబడ్డా, పదో తరగతి సర్టిఫికేట్ లేకుండా అనర్హుడిని చేశారు. ఇప్పుడు జైలులో ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని చదువు పూర్తి చేసి, రాజకీయాల్లోకి రావాలన్న లక్ష్యంతో ఉన్నాను," అని చెప్పారు. హైదరాబాద్ మహిళా జైలులోని ఖైదీ, "బయట ఎవ్వరూ ఉత్సాహపర్చలేదు. కానీ డి జీ మా కోసం తల్లి లా పని చేస్తున్నారు. ఇప్పుడు పదో తరగతి చదవడానికి చక్కటి అవకాశం ఇచ్చారు. ఇది నా జీవితాన్ని మార్చే అవకాశం," అని పేర్కొంది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందరరేగా జరిగిన సభలో, ఎన్ఐఓఎస్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ శ్రీ పరంప్రీత్ సింగ్ మాట్లాడుతూ, "తెలంగాణ జైళ్ల శాఖ ముందుచూపుతో అడుగులు వేస్తోంది. విద్య ద్వారానే పునరావాసం సాధ్యమవుతుంది," అని పేర్కొన్నారు. ఆయన బ ృందం సభ్యులు శ్రీ అభిషేక్ ప్రతాప్ సింగ్ (ఈ డి పి సూపర్వైజర్), .ఎన్. రాజు (అసిస్టెంట్) పాల్గొన్నారు. డా. సౌమ్య మిశ్రా, ఐపీఎస్, మాట్లాడుతూ, "రీఫార్మేషన్, రీహ్యాబిలిటేషన్, రీ-ఇంటిగ్రేషన్ %--% ఈ మూడు 'ఆర్'లతో ఖైదీల జీవితాలను మార్చాలని మేము క ృషి చేస్తున్నాం. చదువే మార్పుకు శక్తివంతమైన ఆయుధం," అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఇతర ప్రముఖులు వై. రాజేష్, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ ఎన్. మురళీ బాబు, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, ఎం. సంపత్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ (వరంగల్ రేంజ్) మరియు ఇతర సీనియర్ జైలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అనిల్ హెల్త్ కేర్ హాస్పటల్ ను ప్రారంభించిన మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క ...



ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 పల్లె వెలుగుములుగు జిల్లా కేంద్రములో అనిల్ ప్రైవేట్ హాస్పటల్ ను ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివ ృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క . ఈ సందరరేగా మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ప్రైవేట్ వైద్యం అందుబాటులో ప్రవేట్ హాస్పటల్ ఉండాలి ములుగు జిల్లా వెనుకబడిన జిల్లా ఈ ప్రాంతం లో ఉన్న ప్రజలకు మెరుగైన వైద్యం కోసం పటానాలకు వెళ్లి చికిత్స చేసుకుంటున్నారు

మన ములుగు జిల్లా లో నే మెరుగైన వైద్యం అందిస్తే పటానాలకు పోకుండా వైద్యం చేసుకోవచ్చు అని మంత్రి సీతక్క అన్నారు ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## మై హెల్త్ హాస్పిటల్ రెండవ శాఖను ప్రారంభించిన డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మరియు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ,



హైదరాబాద్ పల్లె వెలుగు 30 హైదరాబాద్: తార్నాకాలో మై హెల్త్ హాస్పిటల్ రెండవ శాఖను డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మరియు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు , సికింద్రాబాద్ ఎమ్మెల్యే తలసాని పద్మారావు , ఎమ్మెల్యేలు ముత్త గోపాల్ , కలేరు వెంకటేష్ , టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో మై హెల్త్ హాస్పిటల్ ప్రత్యేక పాత్ర పోషిస్తుందని అభినందించారు. తార్నాకా ప్రాంత ప్రజలకు అధునాతన వైద్యసదుపాయాలను అందించడం ద్వారా ప్రజారోగ్యాన్ని పెంపొందించడంలో హాస్పిటల్ విశేష క ృషి చేస్తుందని ఆమె పేర్కొన్నారు.



# ములుగు జిల్లా కేంద్రంలో ఆదివాసుల సంఘాల భారీ ర్యాలీ





**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 పల్లె వెలుగు** ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయాలనంటూ బ్యారీ ర్యాలీ నిర్వహించిన సంఘాలు. అనంతరం క్యాంపు కార్యాలయంలో మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం సమర్పించిన ఆదివాసి సంఘాల నేతలు.మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్కను విజ్ఞప్తి చేసిన ఆదివాసి సంఘాల నేతలు.తక్షణం కేంద్ర బలగాలను ఉప సంహరింప జేసి ఆఫరేషన్ కగార్‌ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేసిన సంఘాలుఆదివాస సంఘాల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క.ఈ రోజు ములుగులో ఆదివాసి, గిరిజన,. బహుజన ప్రజా సంఘాలు బ్యారీ ర్యాలి నిర్వహించాయి. ఛతీస్‌ఘడ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ ప్రాంతాలు మధ్య భారతంలో భాగంగా ఉన్నాయి.షెడ్యూల్ 5 ప్రాంతాలు అయిన ఏరియాలో విస్తారంగా ఆదివాసులు నివాసం ఉంటున్నారు.గత సంవత్సర కాలంగా కేంద్ర బలగాలు పెద్ద ఎత్తున అక్కడ మోహరించినట్లు, ఆదివాసి సంఘాలు నా ద ృష్టికి తీసుకొచ్చాయి.కేంద్ర బలగాలు భారీ ఎత్తుగా మోహరించి ఆదివాసి జీవన ఆధారమైన అడవికి వెళ్లకుండా వారి ఇంట్లో నుంచి బయటికి రాకుండా బంధించడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు.బలగాలు మోహరించడం వల్ల ఆదివాసులకు తాగడానికి నీళ్లు, తినడానికి తిండి లేకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.ఆదివాసుల జీవన ఆధారం కోల్పోయే విధంగా ఈ బలగాలు వ్యవహరించడం వారి రోజు వారి పనికూడ చేయనియకుండా భయభ్రంతులకు గురి చేస్తున్నారు. మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలు జరిపి ఆదివాసుల జీవనానికి ఇబ్బంది లేకుండా చూడాల్సిన అవసరం ఉంది వేసవిలో ప్రక ృతిలో లభించే ఫలాలు ఆదివాసులు సేకరించి జీవనం గడుపుకుంటారు. కానీ, ఇప్పుడు కేంద్ర బలగాలు మోహరించడం వల్ల వారు ఇండ్ల నుంచి కూడా బయటికి రాకుండా వారి ఆర్థిక పరిస్థితిని దెబ్బతీసే విధంగా ఉంది.ఆదివాసుల జీవనంపై దెబ్బతీసి, వారి మానసిక ఇబ్బందులను కేంద్ర ప్రభుత్వం గుర్తించి బలగాలను వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఆపరేషన్ కగార్ వల్ల ఆదివాసులు మానసికంగా, ఆర్థికంగా దెబ్బతిన పరిస్థితి ఉంది. ఆదివాసుల ఆధారపడి ఉన్న అడవికి వెళ్లనీయకుండా, జీవన విధానంపై వారిని ఆర్థిక ఇబ్బందులకు గురి చేసే విధంగా ఉంది ఆదివాసుల జీవితాలపై వారి జీవనాన్నపై ఆపరేషన్ కంగారి దెబ్బతీసే విధంగా ఉంది దీనిని తక్షణమే ఆపాల్సిన అవసరం ఉంది



## శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయ ముఖద్వారం ప్రారంభోత్సవం



శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయ ముఖద్వారం ప్రారంభోత్సవం సందరరేగా ముఖ్య అతిథులుగా నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి నిర్మాణ దాతలు సిల్వేరు రామస్వామి గౌడ్ ధర్మపత్ని అలివేలు మంగ మరియు కుటుంబ సభ్యుల ఔదార్యంతో మరో దక్షిణ కాశీగా పేరుగాంచిన రామలింగేశ్వర స్వాములవారి కి మొక్కుకున్నందుకు అన్ని రకాలుగా వారికి దేవుని అనుగ్రహం వలన పుణ్యకార్యాలు చేయాలని ఆలోచనతో ఈ నిర?యం తీసుకోవడం జరిగింది. ఈరోజు ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నవారు పి సి బి మెంబర్ బాలాజీ పీసీసీ మెంబర్ ఆయిల్ శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూత్రిలాల్ నాయక్ మాజీ సర్పంచి భూపతి రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ దేవాలయ చైర్మన్ సందీప్ రెడ్డి పర్వత్ రెడ్డి సంజీవ్ కుమార్ యాదవ్ అరుణ్ నాయక్ కొయ్యల పుల్లయ్య పురుషోత్తం తక్కలపల్లి శేఖర్ శ్రీనివాస్ యాదవ్ క ృష? శివరాజు రమేష్ ఎర్ర శీను దేవాలయ కమిటీ మెంబర్స్ పూజారులు ఈవో తదితరులు పాల్గొనడం జరిగింది

## పదవ తరగతి ఫలితాల్లో మండలంలోని రెండవ స్థానం సాధించిన చైతన్య హై స్కూల్




**వెల్దండ,మే,01పల్లె వెలుగు** వెల్దండ మండలం చైతన్య హై స్కూల్ కరస్పాండెంట్ దశరథం గౌడ్ మాట్లాడుతూ పాఠశాల 2017 లో స్థాపించి నాటినుండి నేటి వరకు క్రమశిక్షణ,విద్య బోధన చేస్తూ,తనదైన శైలిలో మండల, జిల్లా స్థాయి ర్యాంకులు సాధిస్తుందని తెలిపారు.బుధవారం రోజున వెలువడిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో వెల్దండ మండలంలో రెండవ స్థానాన్ని సాధించిన చైతన్య హై స్కూల్ విద్యార్థి బొద్ద%శీ% వర్షిత 502/600 అలాగే కంటం హరిణి 498/600 తో ప్రభంజనం స ృష్టించారని తెలిపారు,పాఠశాలలో మొత్తం 15 మంది విద్యార్థులలో 15 ఉత్తీర?త సాధించిన విద్యార్థులు అలాగే ప్రతి సంవత్సరంలాగే ఈ విద్యా సంవత్సరం లో మంచి ర్యాంకులను సాధించామని ధీమా వ్యక్తం చేశారు, అనంతరం మండల స్థాయి సాధించిన విద్యార్థులకు కరస్పాండెంట్ దశరథం గౌడ్ మరియు ప్రిన్సిపల్ భీమమ్మ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు

## ఎస్ఎస్సి ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని , విద్యార్థులకు శుభాకాంక్షలు.



**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 30బీ( పల్లె వెలుగు )** బుధవారం వెలువడిన ఎస్ ఎస్ సి ఫలితాలలో మంచి మార్కులు సాధించినందుకు ములుగు మండలములోని పాఠశాలల ఉపాధ్యాయ బ ృందానికి, ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులందరికీ ములుగు మండల విద్యాశాఖ తరపున శుభాకాంక్షలు అంటూ ములుగు ఎంఈఓ వజ్జ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ నుండి ఎస్ వర్షిత్ జాకారం 575/600 ప్రథమ స్థానం , ప్రభుత్వ పాఠశాలల తరపున ఇస్లావత్ నందిని కేజీబీవీ ములుగు 562/600 మార్కులు రాగా ప్రైవేట్ పాఠశాలల తరపున చేల గౌతం బ్రాహ్మణి పాఠశాల 571/600 మంచి మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచాయి. వారికి హ ృదయపూర్వక శుభాభివందనాలు తెలిపారు

# సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం

**తెలంగాణ ప్రభుత్వ చర్యల ఒత్తిడితోనే కేంద్రం కులగణనకు అంగీకారం**

**ఒక బీసీ బిడ్డగా..మంత్రిగా ఎంతగానో సంతోష పడుతున్న**

**కేంద్ర క్యాబినెట్ నిర?యంపై రాష్ట మంత్రి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు**

**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 30 పల్లె వెలుగు )**

మన దేశానికి దిక్సూచిగా నాడు బెంగాల్ ఉంటే..నేడు తెలంగాణే అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. సామాజిక ద ృక్పథం కలిగిన తెలంగాణ ప్రభుత్వ ఒత్తిడితోనే కేంద్ర ప్రభుత్వం కులగణనకు అంగీకారం తెలిపిందని ఆమె అన్నారు. ఇది తమ నాయకుడు రాహుల్ గాంధీ ఆశ, ఆశయమని..తమ రాష్ట్ర ప్రభుత్వ పెద్దల క ృషి అని సురేఖ అభిప్రాయపడ్డారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం అంటూ సురేఖ వ్యాఖ్యానించారు. ఈ పరిణామాల పట్ల ఒక బీసీ బిడ్డగా..బీసీ మంత్రిగా ఎంతగానో సంతోష పడుతున్నట్టు ఆమె వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ నిర?యంపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేసే జనాభా లెక్కల్లో కులగణన చేస్తామనడం తెలంగాణ ప్రభుత్వ సంపూర? విజయమని మంత్రి సురేఖ చెప్పుకొచ్చారు. తమ నాయకుడు, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందరరేగా సామాజిక అసమానతలు, కుల రుగ్మతలు తొలగించడానికి దేశవ్యాప్తంగా కులగణన చేయాలని డిమాండ్ చేసిన విషయాన్ని ఈ సందరరేగా సురేఖ గుర్తు చేశారు. రాష్ట్రంలో తమ మా ప్రభుత్వం చేపట్టిన కులగణన ఆధారంగా బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసిందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన ఆధారంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం చేసే జనాభా లెక్కల్లో కులగణన చేస్తామని పేర్కొనడం సంతోషంగా ఉందన్నారు. ఇది ఒక్క విప్లవాత్మకమైన చర్యగా తాను అభివరి?స్తున్నట్టు చెప్పారు. దీని ద్వారా సామాజిక రుగ్మతలు తొలగి అందరికీ సామాజిక న్యాయం జరుగుతుందని ఆకాంక్షిస్తున్నట్టు మంత్రి సురేఖ చెప్పారు.




# ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం..




**మండల టాపర్ గా నిలిచిన జడ్.పి.హెచ్.ఎస్ కాటాపూర్ పాఠశాల**

**ఫలించిన ప్రధానోపాధ్యాయిని వ్యూహం**

**ప్రధానోపాధ్యాయులు బాణాల సుధాకర్ గారిని అభినందించిన ప్రముఖులు**

**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 30 పల్లె వెలుగు )**

–తాడ్వాయి మండలంలోని పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కాటాపూర్ జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రభంజనం స ృష్టించారు. జెడ్పిహెచ్ఎస్ కాటాపూర్ పాఠశాల విద్యార్థిని కాట స్వేత మొత్తం 600 మార్కులకు గాను 555 మార్కులు సాధించి మండలంలో టాపర్ గా, జిల్లాలోనే మూడవ స్థానంలో నిలిచారు. ఎస్.కె నిజాముద్దీన్ 548 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. గండు దీక్షిత 538 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచారు. కాటాపూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 550– 500 మార్కులు సాధించిన విద్యార్థులు ఆరుగురు, మొత్తం 29 మంది విద్యార్థుల్లో 28 మంది ఫస్ట్ క్లాస్ లో పాస్ అయ్యారు. ఒకరు ద్వితీయ శ్రేణిలో పాస్ అయి కాటాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల 100% రిజల్ట్ సాధించి, మండల టాపర్ గా నిలిచింది. ములుగు జిల్లా లో మూడో స్థానంలో నిలిచింది. జడ్.పి.హెచ్.ఎస్, కాటాపూర్ ప్రధానోపాధ్యాయులు బోనాల సుధాకర్ వ్యూహం విజయం సాధించింది. జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు లు సూచనల మేరకు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించారు. విద్యార్థులను చదువుతూ పాటు క్రీడా అన్ని రంగాల్లో ముందుండే విధంగా క ృషి చేశారు. క ృషికి ఫలితంగా కాటాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల మండల టాప్ గా నిలిచినందుకు జిల్లా విద్యాశాఖ, వివిధ శాఖ అధికారులు, మండల జిల్లా ప్రముఖులు మేధావులు అభినందించారు. కాగా తాడ్వాయి మండల వ్యాప్తంగా 4 ఆశ్రమ పాఠశాలలు, 4 జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలు, ఒకటి కేజీబీవీ పాఠశాల మొత్తం 298 విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో పరీక్ష రాయగా 297 మంది విద్యార్థులు పాసై జిల్లాలో అత్యున్నత స్థానం సాధించారు. ఇందిరానగర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఒక్క విద్యార్థి మాత్రమే ఫీల్ అయ్యాడు. మండల విద్యాశాఖ అధికారి రేగా కేశవరావు మండలంలోని అన్ని పాఠశాలలో సందర్శిస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ముఖ్య సూచనలు ఇచ్చేవారు. ఆయన నిరంతర క ృషి వల్లనే మండలం జిల్లాలోనే అత్యంత స్థానంలో నిలిచిందని జిల్లా మండల మేధావులు అభినందించారు.




## ఘనంగా డిప్యూటీ ఎంపీడీవో నాగ ముని పదవి విరమణ వీడ్కోలు



**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 30:** మండల కేంద్రంలోని బుధవారం వెలుగు కార్యాలయం లో డిప్యూటీ ఎంపీడీవో నాగముని పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డి ఎల్ పి ఓ శివ నారాయణ రెడ్డి, ఎంపీపీ ఈరన్న, జడ్పిటిసి సారక్క నరసింహమూర్తి, ఎంపీడీవో రామారావు హాజరైనారు. వారు మాట్లాడుతూప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సేవలు సామాన్య ప్రజలకు అందేలా చేస్తే అలాంటివారు ప్రజల మనసులో స్థిరస్థాయిగా ఉంటారని ఎంపీపీ ఈరన్న తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో నాగ ముని 2023 సెప్టెంబర్ నెల నుండి రెండేళ్లుగా గ్రామపంచాయతీలోని అభివ ృద్ధి పనులు మౌలిక సదుపాయాల కల్పన కోసం క ృషి చేశారని తెలిపారు. ఇలాగే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ పరిధిలో ప్రభుత్వ పథకాలను సామాన్యులకు అందించేలా చూడాలని తెలిపారు. అనంతరం ఎంపీడీవో రామారావు మాట్లాడుతూ 11 పంచాయతీ పరిధిలోని 15 గ్రామ సచివాలయాలలో పంచాయతీ అభివ ృద్ధి పనులు సక్రమంగా జరిగేలా డిప్యూటీ ఎంపీడీవో నాగ ముని క ృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పదవి విరమణ పొందిన నాగ ముని వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బంధాల గ్రామంలో ఘనంగా బొడ్రాయి వేడుకలు

**ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 30( పల్లె వెలుగు )** తాడ్వాయి మండలంలోని బంధాల గ్రామపంచాయతీలో బొడ్రాయి వేడుకలు గత సోమవారం 28 నుండి (రెండు) రోజుల నుండి ఘనంగా నిర్వహిస్తున్నారు. మొదటి రోజు సోమవారం యాగశాల అలంకరణ, నాలుగు దిక్కుల తోరణాలు నిర్మాణం. జ్యోతి ప్రజ్వలన, విగ్నేశ్వర పుణ్యాహవాచనం ప్రసాదాలు కర్పూర హారతి కార్యక్రమాలు నిర్వహించారు. రెండవ రోజు మంగళవారం సుప్రభాత సేవ, నిత్య పూజ కార్యక్రమాలు, నిత్య అగ్ని హెూమాలు, జలాదిస్నానాలు, మంగళ హారతి ఊరేగింపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. నేడు 30 బుధవారం హెూమాలు, వసంతోత్సవం అష్టదిగ్బంధనం, ఊరడి (బలి పూజా) కార్యక్రమాలు నిర్వహించారు. ఒకటవ తారీకు గురువారం నాడు గ్రామ ఆడపడుచులకు అమ్మవారి బోనాలు సమర్పించుట నైవేద్యం ముడుపులు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు. తెల్లవారుజామున నాలుగు గంటలకు అష్టదిగ్బంధనం బలి తిరుగుట కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. గ్రామంలోని వారు బయటకు పోకూడదు బయటివారు లోనికి రాకూడదు అని తెలిపారు. బొడ్రాయి ఉదయమే పేద పండితుల మంత్రోఛరేణల నడుమ బొడ్రాయిని ప్రతిష్టించారు. గ్రామ పెద్దల సమక్షంలో వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు అగ్ని ప్రతిష్టాపన, హెూమం, బొడ్రాయి ఊరేగింపు అభిషేకం తదితర కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. మహిళలు మంగళహారతి తో ఊరేగింపుగా వెళ్లి గ్రామంలో ప్రతిష్టించిన బొడ్రాయి దేవతామూర్తులకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, విగ్రహ దాత ఆగబోయిన రామయ్య, పటేల్ నాలి రామయ్య, దొర ఆకపోయిన సమ్మయ్య, పెద్దమనిషి చింత బుచ్చయ్య, గ్రామస్తులు ఆగబోయిన సమ్మయ్య పోదాం నరసయ్య, మహిళలు కురుసం పుల్లక్క నాలి నాగక, యూత్ అధ్యక్షులు చింత రమేష్, కార్యదర్శి నాలి సాంబశివరావు, గ్రామస్తులు, మహిళలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.









# ఉద్యోగ విరమణ

**శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం** 30 (నంది పత్రిక )దేవస్థానము నందు విధులు నిర్వహిస్తున్న ముగ్గురు ఉద్యోగులు ఈ రోజు (30.04,2025) వయసు రీత్యా ఉద్యోగవిరమణ చేయడం జరిగింది. మహానంది దేవస్థానం నుంచి బదిలీపై ఈ దేవస్థానములో విధులు నిర్వహిస్తున్న పర్యవేక్షకులు శ్రీ ఎ. నాగరాజు, పంపు ఆపరేటర్ శ్రీ డి.సి. హెచ్, పాపయ్య, హెల్పర్ శ్రీ యం. యలమంది వారు ఈ రోజు ఉద్యోగవిరమణ చేసినవారిలో ఉన్నారు. కాగా పర్యవేక్షకులు శ్రీ ఎ. నాగరాజుగారు 35 సంవత్సరాలపాటు, శ్రీ డి.సి. హెచ్. పాపయ్యగారు 42 సంవత్సరాలు మరియు యం. యలమందాగారు 33 సంవత్సరాలపాటు విధులను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఆత్మీయ సత్కారంలో డిప్యూటీ కార్యనిర్వహణాధికారి శ్రీ ఆర్.రమణమ్మ శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలు మరియు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమములో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఐ/సి) మరియు దేవస్థాన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ పి.వి. సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సింహాచలం దర్ఘటన.. బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి నాదెండ్ల

### సింహాచలం క్షేత్రం ఆవరణలో గోడ కూలి ఏడుగురు మృతి
### బాధితులను పరామర్శించిన మంత్రులు నాదెండ్ల, అనిత.. ఎమ్మెల్యేలు రమేష్ బాబు, నాగ మాధవి
### బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని మంత్రుల హామీ



సింహాచలం క్షేత్రం ఆవరణలో గోడ కూలి గాయపడిన వారి కుటుంబాలను మంత్రి నాదెండ్ల మనోహర్, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్ బాబు, లోకం నాగ మాధవి పరామర్శించారు. ఈ సందర్భంగా క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందిస్తామని, అండగా ఉంటామని మంత్రి నాదెండ్ల మనోహర్ భరోసా ఇచ్చారు. పవిత్రమైన సింహాచలంలో ఇలాంటి సంఘటన చాలా దురద ృష్టకరమన్నారు. చనిపోయిన ఏడుగురులో ఇద్దరు జనసేన క్రియాశీలక కార్యకర్తలు ఉండడం పార్టీకి తీవ్ర లోటు అని పేర్కొన్నారు. వీరి మరణం వాళ్ల కుటుంబాలకి తీరని లోటు అన్నారు. మృతుల కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సంఘటనపై పూర్తి విచారణ జరిపిస్తున్నామన్నారు. ప్రభుత్వం తరుపున అన్ని రకాలుగా అండగా ఉంటామని, బాధిత కుటుంబాలని ఆదుకుంటామని ధైర్యం చెప్పారు. అలాగే బాధితులకు జనసేన పార్టీ చీఫ్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అండగా ఉంటారని మంత్రి భరోసా ఇచ్చారు. ఉదయం నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్ని విధాల ఆదుకునేలాగా సమీక్షలు జరిపినట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

# మూడు రాష్ట్రాల్లో ప్రధాని మోదీ పర్యటన.. షెడ్యూల్ ఖరారు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల్లో మూడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. మే 1, 2 తేదీల్లో మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్‌లలో ప్రధాని పర్యటించనున్నారు. ముంబైలో వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)ను పీఎం ప్రారంభిస్తారు. దాదాపు 25 దేశాలకు చెందిన మంత్రుల భాగస్వామ్యంతో గ్లోబల్ మీడియా డైలాగ్ సదస్సు జరుగనుంది. అలాగే కేరళలోని విజింజం అంతర్జాతీయ డీప్ వాటర్ మల్టీపర్పస్ ఓడరేవును ప్రధాని మోదీ జాతికి అంకితం చేయనున్నారు. ఇది భారతదేశపు మొట్టమొదటి పూర్తిస్థాయి కంటైనర్ ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్ట్. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అమరావతిలో 58,000 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు ప్రధాని. ఏపీ బహుళ రోడ్డు , రైలు ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి.. అక్కడ నిర్వహించే బహిరంగ సభలో ప్రధాని మోదీ చేయనున్నారు.



**ఏపీలో ప్రధాని పర్యటన వివరాలు** మే 2న ఏపీలో పర్యటించనున్న ప్రధాని మోదీ.. రాజధాని అమరావతిలో చేపట్టే రూ.49,040 కోట్ల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. హైకోర్ట్, సెక్రటేరియట్, అసెంబ్లీ భవనాలతో పాటు న్యాయమూర్తుల నివాస సముదాయాలకు పీఎం శంకుస్థాపన చేస్తారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఆలిండియా సర్వీసెస్ అధికారుల గృహ సముదాయం నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. రాజధాని ప్రాజెక్టులతో పాటు పెద్ద ఎత్తున కేంద్ర ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు మోదీ. డీఆర్‌డీవో, డీపీఐఐటీ, ఎన్‌హెచ్ఐ, రైల్వేస్‌కు సంబంధించి రూ.57,962 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు ప్రధాని.నాగాయలంకలో దాదాపు రూ.1,500 కోట్లతో నిర్మించే

మిసైల్ టెస్ట్ రేంజ్ కు ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన వైజాగ్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్మించే యూనిటీ మాల్‌కు శంకుస్థాపన రూ.293 కోట్లతో గుంతకల్ వెస్ట్ నుంచి మల్లప్ప గేట్ వరకు చేపట్టిన రైల్వే ప్రాజక్టుకు శంకుస్థాపనఇవి కాకుండా... రూ. 3176 కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులకు కూడా అమరావతి వేదికగా వర్చ్యువల్ పద్ధతిలో శంకుస్థాపనలుఅలాగే రూ.3680 కోట్ల విలువైన పలు నేషనల్ హైవే పనులను ప్రారంభించనున్నారు మోదీరూ.254 కోట్లతో పూర్తి చేసిన ఖాజీపేట – విజయవాడ 3వ లైన్, గుంటూరు గుంతకల్ డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన బుగ్గనపల్లి, కేయూఎఫ్ పాణ్యం లైన్‌లను ప్రధాని ప్రారంభించనున్నారు.మొత్తం రూ.57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను చేయనున్నారు ప్రధాని మోదీ

# బసవేశ్వరుని సంస్కర్త హృదయం



సమసమాజం శోషణకు గురైె సామాజిక వ్యవస్థ బూజుపట్టి, అస్పృశ్యత, జాతి%--%వర్గ%--%వర? విభేదాలు, యజ్ఞ యాగాలు, హోమాలు, నరబలి, స్త్రీ%--%శిశు హత్యలు, బాల్యవివాహాలు, సతీసహగమనం మొదలైన మూఢాచారాలు తాండవిస్తున్న తరుణంలో బసవేశ్వరుడు అనే క్రాంతి పురుషుడు జన్మించారు. క్రీస్తుశకం 1134లో ఇప్పటి కరా?టక రాష్ట్రం, బీజాపూర్ జిల్లా, బాగేవాడి గ్రామంలో శైవ బ్రాహ్మణ కుటుంబంలో అగ్రహారం పెద్ద అయిన మాదిరాజు%--%మాదాంబిక దంపతులకు పుట్టారు. బాల్యం నుంచి మూఢాచారాలను వ్యతిరేకించిన బసవేశ్వరుడు ఎనిమిదవ యేట తండ్రి ఉపనయనం చేయడానికి సిద్ధపడగా, తండ్రి మాటను తిరస్కరించి తన అక్క నాగాంబిక వద్దకు చేరుకున్నారు. అక్కడే గురుకులంలో వేద శాస్త్ర పురాణాలన్నీ అధ్యయనం చేసి దినదిన ప్రవర్ధమానమై ఎదిగిన బసవేశ్వరుడు, బుద్ధిశాలిగా, సాహిత్య, వేద, పురాణ, ఆగమ, సంగీత, గణిత విద్యలన్నింటిలో ప్రావీణుడై పండిత పూర? వ్యక్తిత్వాన్ని సంపాదించారు. ఈ సమయంలో దోషరహితమైన ధార్మిక వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. విద్యాభ్యాసం అనంతరం బిజ్జల చక్రవర్తి దండ నాయకుడైన తన మేనమామ బలదేవర కూతురును వివాహమాడి, స్వయం ఆర్జనతో జీవించే తలంపుతో బిజ్జలుని కొలువులో చేరారు. అపార మేధాసంపన్నుడైన బసవేశ్వరుని నీతి, నిబద్ధత, సమాజసేవను గుర్తించిన బిజ్జల రాజు తన రాజ్యానికి ప్రధానమంత్రిగా ఆయనను నియమించాడు. అనతి కాలంలోనే బసవేశ్వరుడు ఆ రాజ్యంలో నూతన సామాజిక, ధార్మిక సంస్కరణలకు ప్రవేశపెట్టారు. వీటి ప్రచారానికి మంటపాలను నిర్మించి, వాటికి అనుభవ మంటపం అని నామకరణం చేశారు. ఈ మంటపంలో జాతి, కుల, మత, వర్గ, వర?, లింగ భేదాలకు అతీతంగా స్త్రీ%--%పురుషులకు సమాన అవకాశాలు కల్పించారు. మహిళలకు అక్షరాభ్యాసం చేయించి, వేద శాస్త్రాలు నేర్పి, వారికి తన అనుభవ మంటపంలో స్థానం కల్పించారు. ఈ అనుభవ మంటపం నేటి మన పార్లమెంట్ వ్యవస్థతో సమానమైంది, అందుకే బసవేశ్వరుడి అనుభవ మంటపాన్ని మొదటి పార్లమెంటుగా గుర్తించవచ్చు. ఆనాడు బసవేశ్వరుడు అంకురార్పణ చేసిన మహిళల సమాన హక్కులు%--% నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందుండడం, భారత ప్రభుత్వం మహిళలకు రిజర్వేషన్ కల్పించడం%--% ఇప్పటికీ స్ఫూర్తినిస్తున్నాయి.

ఎంతో శ్రేష్ఠమైన బసవ వచనాలు సమస్త ప్రజానీకానికి ప్రేరణగా, మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. బసవేశ్వరుడు తన ఉపదేశాలను ప్రజలకు అందుబాటులో ఉండే రీతిగా వచనాలుగా రాసిన గొప్ప తత్వవేత్త. ఆ వచనాలలోని సూక్ష్మమైన తత్వం సులువుగా బోధపడుతుంది.
మానవతావాదానికి మకుటమైన బసవేశ్వరుడు వచనాలను అన్ని భాషలలో అనువదించి, ఆయన చరిత్రను నేటి తరానికి తెలియజేస్తే సమాజానికి ఒక మంచి సందేశం ఇచ్చినవారం అవుతాం. బసవేశ్వరుడు 64 లక్షలకు పైగా వచనాలు రాసినప్పటికీ, నేడు కొన్ని వేలు మాత్రమే మనకు లభ్యమవుతున్నాయి. సమాజంలో పేరుకుపోయిన వైదిక, సనాతన, మూఢాచారాలను బసవేశ్వరుడు తన రచనల ద్వారా ఖండించారు. ఆ కాలంలో బిజ్జల రాజ్యంలో సాంఘిక సంస్కరణలు అమల్లో భాగంగా వరా?ంతర వివాహాలు చేయడంతో కొందరు ఆయనని తీవ్రంగా వ్యతిరేకించారు. బసవేశ్వరుని నూతన సంవిధానం కొందరికి కంటగింపుగా మారడంతో వారంతా ఏకమై ఆయనను బిజ్జల రాజు చేత దేశ బహిష్కరణ గావించారు. అక్కడి నుంచి కూడల సంగమం చేరుకొని, అక్కడే 1196లో పరమాత్మ సన్నిధికి చేరుకున్నారు. నేడు ఆ కూడల సంగమం వీరశైవ లింగాయతుల పవిత్ర క్షేత్రంగా బాసిల్లుతున్నది. పాల్కురికి సోమనాథుడు తన ఆరాధ్య దైవమైన బసవేశ్వరుడిపై బసవపురాణం రాశాడు. మహాత్మా బసవేశ్వరుల గొప్పతనాన్ని గుర్తించిన భారత ప్రభుత్వం పార్లమెంటు ప్రాంగణంలో బసవేశ్వరుని విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. 2006లో ఐదు రూపాయలు, 100 రూపాయల నాణాలను బసవేశ్వరుని బొమ్మతో ముద్రించి, ఆ మహాత్ముని స్మరించుకుంది. తెలంగాణ వాసి డాక్టర్ నీరజాపాటిల్ ఎంతో కృషి చేసి, మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా లండన్‌లో బసవేశ్వరుని విగ్రహాన్ని ఆవిష్కరింపజేశారు. తెలంగాణ ప్రభుత్వం బసవేశ్వరుని జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నది. ట్యాంక్ బండ్‌పై ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడమే గాక, బసవేశ్వర చరిత్రను పాఠ్యాంశంగా చేర్పించి, నేటి పౌరులకు ఆ మహాత్ముని గొప్పతనాన్ని తెలియజెప్పే ప్రయత్నం చేస్తున్నది అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో బసవేశ్వరుని చిత్రపటాన్ని తప్పనిసరి చేస్తూ కరా?టక ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. మహాత్మా బసవేశ్వరుని దేవునిలా ఊహించకుండా ఒక గురువుగా, సంఘసంస్కర్తగా భావించి, ఆయన ప్రవచనాలను అన్ని ప్రముఖ భాషలలో అనువదించి, చరిత్రను ప్రచురించాలి. బహుముఖ ప్రజ్ఞాశాలి అయినా సాధువు, లోకనాయకుడు, బసవేశ్వరుని విశాల హృదయం మానవతావాదానికి నిదర్శనం. నేడు మనం ఏ విధమైన సాంఘిక సంస్కరణలు ఆశిస్తున్నామో, వాటిలో చాలా వాటిని బసవేశ్వరుడు ఆనాడే అమల్లోకి తెచ్చారు. నాటి ప్రజల్లో విప్లవం తీసుకొచ్చిన బసవేశ్వరుని సామాజిక, సమానత్వ భావన కుల%--%మతాలకు అతీతంగా కులరహిత సమాజం ఏర్పడేదాకా దేశానికి స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. సమాజంలో అసమానతలపై మహాత్మా బసవేశ్వరుడు చేసిన పెనుగర్జనలు నేడు ఏదో ఒక రూపంలో ఘంటానాదాలై మారుమోగుతూనే ఉంటాయి. ఈనాటి సమాజంలో కుల%--%మత%--%వర్గ%--%వర? వివక్ష ఇంకా కొనసాగుతూనే ఉంది ఈ పరిస్థితుల్లో బసవేశ్వరుని సందేశం ఎంతో ప్రాసంగికం.

# ఇన్చార్జి ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన నల్లగొండు లక్ష్మీదేవి





**ఒంటిమిట్ట పల్లె వెలుగు ఏప్రిల్ 30** కడప జిల్లా ఒంటిమిట్ట మండలం ఇంచార్జ్ ఎంపీపీగా నల్గొండ లక్ష్మీదేవి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఉన్న ఎంపీపీ అంకె లక్ష్మీదేవి అనారోగ్యం కారణంగా మూడు నెలలపాటు సెలవు తీసుకోవడంతో ఆమె స్థానంలో నల్లగుండు లక్ష్మీదేవి ఇంచార్జ్ ఎంపిపి గా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాజంపేట యువ నాయకుడు మేడా విజయ శేఖర్ రెడ్డి, డాక్టర్ మధు సూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువు నేతలు నూతనంగా ఎంపీపీ బాధ్యతలు చేపట్టిన లక్ష్మీదేవి, ఆమె భర్త నల్లగొండ వెంకటసుబ్బారెడ్డిని శాలువా పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేడా విజయ్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఎంపీడీవో కార్యాలయం కి టిడిపి నాయకులు రాలేని విధంగా వైసీపీ నేతలు మండల పాలన సాగించారన్నారు. రాబోయే రోజుల్లో అలాంటి పరిస్థితులు ఉండవన్నారు. నాయకులకు, కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని విజయ శేఖర్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటిమిట్ట మండలంలోని అన్ని స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించి తిరిగి ఎంపీపీ స్థానాన్ని దక్కించుకోవడం ఖాయమని విజయ శేఖర్ రెడ్డి వెల్లడించారు, నల్లగొండ లక్ష్మీదేవి మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం, పేద ప్రజల అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తానని అన్నారు. ఒంటిమిట్ట మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో అకుంటత దీక్షతో పని చేస్తానని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పిడుగు సుబ్బారెడ్డి, ఎంపిటిసి భాష, ఎంవి రమణ,డి వెంకటరమణ, రఘురాంరెడ్డి, కొత్తపల్లి యానాదయ్య, దత్తాత్రేయ, సుంకేసుల చౌడయ్య, వినోద్ రెడ్డి, ప్రతాపరెడ్డి, నాగార్జున, గఫూర్ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సిద్ధవటం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీగా న్యాయవాది ఆదినారాయణ



**సిద్ధవటం పల్లె వెలుగు ఏప్రిల్ 30** సిద్ధవటం జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు ఏ జి పి గా ఒంటిమిట్ట గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది జి. ఆదినారాయణరావును సిద్ధవటం కోర్ట్ కేజీపీగా నియమిస్తూ ప్రభుత్వము ఉత్తర్వులను జారీ చేసింది. ఈయన గత 12 సంవత్సరాలుగా న్యాయవాదిగా పనిచేస్తున్నాడు. తెలుగుదేశం పార్టీ లో క్రియాశీలకంగా పనిచేస్తూ న్యాయ విభాగంలో పలు కీలక పదవులను చేసి తెలుగుదేశం పార్టీలో గుర్తింపు పొందారు. ఈయన తెలుగుదేశం పార్టీకి చేసిన పనులను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు సిద్ధవటం కోర్టు ఏజీపీగా నియమించారు. ఈ నియామకానికి సహకరించిన ఉమ్మడి కడప జిల్లా లోని నాయకులు, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ నాపై నమ్మకంతో ఏజీపీ పదవికి వన్నె తెచ్చే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు.

# మాధవరం-1లో ముగిసిన భగవద్గీతా అవగాహన కార్యక్రమాలు

**సిద్దవటం పల్లె వెలుగు ఏప్రిల్ 30** సిద్ధవటం మండలంలోని మాధవరం-1 గ్రామంలోని శ్రీ బద్రావతి సమేత భావనారాయణ స్వామి,శ్రీ కోదండ రామస్వామి ఆలయ ప్రతినిధుల ఆధ్వర్యంలో భగవద్గీత పఠనంపై గత మూడు రోజులపాటు నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు బుధవారం నాటికి ముగిశాయి. అనంతపురం జిల్లా శాంతానంద ఆశ్రమ ఆధ్యాత్మిక గురువు గురు సేవానంద స్వామి,సిద్ధవటం ఏఎస్ఐ సుబ్బరామచంద్ర భగవద్గీత పఠనంపై గత మూడు రోజులుగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీమద్ భాగవతం,అమృత వచనములు మహావిష? సహస్రనామ పారాయణం,గోవింద నామములు వినిపించారు.పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.అనంతరం ఎ. యస్ఐ సుబ్బరామచంద్రకు ఆలయ ప్రతినిధులు సాలువతో ఘనంగా శాలువాతో సత్కరించారు.

# చిన్న బొంపల్లి గ్రామంలో రేషన్ దుకాణాల గురించి టిడిపి వైయస్సార్ ఇరు వర్గాల మధ్య పోటాపోటీ

**మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి** చిన్న బొంపల్లి గ్రామం నందు మధ్యాహ్నం 12 గంటల నుంచి వచ్చిన లారీ లో ఉన్న బియ్యాన్ని 8 గంటల అయిన లోడ్ ను దింపలేదు ఎందుకనగా చిన్న బొంపల్లి గ్రామంలో ఉన్నవారు అంటే బీసీ వర్గీయులు టిడిపి వ్యక్తులైనటువంటి వారు మా ప్రభుత్వం వచ్చింది కాబట్టి మేము కూడా రేషన్ వేస్తాము మా ప్రభుత్వం ఉంది కాబట్టి మాకు ఇవ్వాలని అడుగుతున్నాము. మళ్ళీ వాళ్ళ ప్రభుత్వం వస్తే వాళ్ళే తీసుకోవచ్చని మేము అంటున్నాము అని బిసి నాయకులు మాట్లాడుతున్నారు.ఇది ఇలా ఉండగా వైయస్సార్ వర్గీయులు మాత్రం మేము ఎప్పటినుంచో వేస్తున్నాము అలాగే మా పేర్ల పైన లైసెన్సులు కూడా ఉన్నాయి . అయినా కూడా మీరెందుకు వస్తున్నారని వాళ్లు ప్రశ్నించడం జరిగింది. ఇలాగే ఇరువర్గాల మధ్యన వాదన జరుగుతుండడంతో పోలీసు వారికి ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు మరియు %వా×% సార్ గొడవలు జరుగుతాయేమో అనే భయంతో వద్ద ఉండి ఈ విషయాన్ని తెలుసుకోవాలంటే మీరు %వీ=వా% సార్ దగ్గర గాని ఆర్ డి టి వాళ్ల దగ్గర గాని కూర్చొని ఎవరికి వస్తుందో తెలుసుకోవాలని చెప్పి ఆ బియ్యం లోడును రిటర్న్ తీసుకొని వెళ్లడం జరిగింది. కోసిగి ఎమ్మార్వో దగ్గర లోడ్ ఉంచడం జరిగింది.. ముఖ్యమైనటువంటి వారి రేషన్ డీలర్ చేయాలనుకున్నవారు 1 గొర్లె నారాయణ..2 కొలిమి లక్ష్మన్న.. మిగిలిన నాయకులు తుప్పుల హనుమంతు మాధవరం పెద్ద ఉసేని గొర్లె భీమరాయుడు, దొడ్డి నర్సింహులు, కౌతాళం ఈశ్వర్ రెడ్డి, (మాజీ సర్పంచ్ )కందుకూరు నరసింహులు, దిద్ది ఆంజనేయ్య,తుప్పల రాజశేఖర్..

# పంట పొలాలలోఇంకుడు గుంటలు పండ్ల తోటల పెంపకం పై అవగాహన

**సి బెలగల్ పల్లె వెలుగు ఏప్రిల్ 30వ తారీకు** సి బెలగల్ మండలం ఎంపీడీవో కార్యాలయం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జె ఈ మాట్లాడుతూ ప్రతి రైతు పొలంలో పంట కుంటలు త్రవ్వుకోవాలని మండలానికి సుమారు 250 ఫారం ఫండ్లు ఉన్నాయని దీనికి సంబంధించి రైతులను ముందుకు తీసుక రావాలన్నారు చిన్నా సన్న కారు అనగా 5 ఎకరాల లోపు రైతులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సబ్సిడీ అందజేస్తుందన్నారు.2025 26 ఆర్థిక సంవత్సరంలో 18 రకాల పండ్ల తోటల పెంపకంపై అవగాహన కల్పించాలని క్షేత్ర సహాయకులకు టెక్నికల్ అసిస్టెంట్లకు అగ్రికల్చర్ హార్టికల్చర్ అసిస్టెంట్ ల కు జేఈ రంగస్వామి సూచించారు మామిడి, సపోటా, చిని, జామ, తైవాన్ జామ ,అంజీర, నిమ్మ, నేరేడు డ్రాగన్ ఫ్రూట్, మల్లె సాగు ,గులాబీ సాగు, మునగ, దానిమ్మ,ఆయిలాపామ్ వంటి పంటలకు అవకాశం కలదని తెలియజేశారు. ఆసక్తి గల రైతులు గ్రామంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ లను, అగ్రికల్చర్/ హార్టికల్చర్ సిబ్బందిని కానీ ఉపాధి హామీ కార్యాలయంలో గాని సంప్రదించవలెనని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ సహాయ సిబ్బంది పాల్గొన్నారు



# హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో కీలక మార్పులు..

**హైదరాబాద్‌లో పలు పోలీస్ స్టేషన్ల పేర్లను మారుస్తూ నిర్ణయం**

**ప్రముఖ ప్రాంతాల గుర్తింపునకు అనుగుణంగా స్టేషన్ల పేర్లు**

**టోలిచౌకిలో 72వ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు**

**కమిషనరేట్ పరిధిలో 146 మంది సీఐలను బదిలీ చేస్తూ సీపీ ఉత్తర్వులు**

హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పాలనా సౌలభ్యం, ప్రజలకు సులువుగా అర్థమయ్యేందుకు వీలుగా కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. పలు పోలీస్ స్టేషన్ల పేర్లను మార్చడంతో పాటు, కొత్తగా ఒక పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. ఇదే సమయంలో, కమిషనరేట్ వ్యాప్తంగా పెద్ద ఎత్తున సర్కిల్ ఇన్‌స్పెక్టర్లను (సీఐలను) బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు.




**ప్రముఖ ప్రాంతాల పేర్లతో పోలీస్ స్టేషన్లు** నగరంలోని ప్రఖ్యాత ప్రాంతాల పేర్లను ప్రతిబింబించేలా కొన్ని పోలీస్ స్టేషన్లు, డివిజన్ల పేర్లను మార్చినట్లు సీపీ సీవీ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం, ఇప్పటివరకు సచివాలయం పోలీస్ స్టేషన్‌గా ఉన్న పేరును 'లేక్ పోలీస్ స్టేషన్'గా మార్చారు. అదేవిధంగా, హుమాయున్‌నగర్ పోలీస్ స్టేషన్‌ను 'మెహదీపట్నం పోలీస్ స్టేషన్'గా, షాహినాయత్‌గంజ్ పోలీస్ స్టేషన్‌ను 'గోషామహల్ పోలీస్ స్టేషన్'గా మారుస్తున్నట్లు ఆయన వెల్లడించారు. వీటితో పాటు, టోలిచౌకి ప్రాంతంలో 72వ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌ను కొత్తగా ఏర్పాటు చేసినట్లు సీపీ పేర్కొన్నారు.

**35 ఏళ్ల తర్వాత పునర్వ్యవస్థీకరణ** సుమారు 35 సంవత్సరాల తర్వాత హైదరాబాద్ కమిషనరేట్‌లో పోలీస్ స్టేషన్ల పునర్వ్యవస్థీకరణ చేపట్టినట్లు సీవీ ఆనంద్ తెలిపారు. ఇప్పటివరకు నగరంలో 71 లా అండ్ ఆర్డర్, 31 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు ఉన్నాయని ఆయన వివరించారు. గత రెండేళ్లుగా పోలీస్ స్టేషన్ల హద్దుల విషయంలో కొన్ని సమస్యలు, లా అండ్ ఆర్డర్ మరియు ట్రాఫిక్ ఠాణాలపై ప్రజల్లో గందరగోళం నెలకొన్నాయని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో సమగ్ర నివేదికను ప్రభుత్వానికి పంపించగా, మార్పులకు ఆమోదం లభించిందని తెలిపారు. పోలీస్ స్టేషన్ల పూర్తి వివరాలు, వాటి పరిధిని హైదరాబాద్ సిటీ పోలీస్ అధికారిక వెబ్‌సైట్‌లో త్వరలో అందుబాటులో ఉంచుతామని సీపీ స్పష్టం చేశారు.

**146 మంది సీఐల బదిలీ** హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీ పరిపాలనా ప్రక్షాళన జరిగింది. మొత్తం 146 మంది సీఐలను బదిలీ చేస్తూ కమిషనర్ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విభాగాలతో పాటు ఇతర విభాగాల్లో పనిచేస్తున్న సీఐలు ఈ బదిలీల జాబితాలో ఉన్నారు. కమిషనరేట్ పరిధిలో పాలనను మరింత మెరుగుపరిచే చర్యల్లో భాగంగా ఈ బదిలీలు చేపట్టినట్లు తెలుస్తోంది.

## సైనిక శక్తిలో పాకిస్థాన్ కంటే భారత్ ఎంత ముందు ఉందంటే.. ఎవరి సత్తా ఎంత?

జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడుల కారణంగా 26 మంది పర్యాటకులు మ ృతి చెందడంతో భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ నేపథ్యంలో, ఇరుదేశాల సైనిక బలాబలాలు చర్చనీయాంశమయ్యాయి. నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పంద ఉల్లంఘనలకు భారత్ సమర్థవంతంగా బదులిస్తున్న తరుణంలో, ఇరు పొరుగు దేశాల సైనిక బలగాల పోలిక ప్రాధాన్యత సంతరించుకుంది.

**సైన్యం, బడ్జెట్‌లో భారత్ ఆధిక్యం** ప్రఖ్యాత స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ గణాంకాల ప్రకారం, భారత్‌లో ప్రస్తుతం 14.75 లక్షల మంది క్రియాశీల సైనిక సిబ్బంది, 16.16 లక్షల పారామిలిటరీ పోలీసులు ఉన్నారు. 2025 సంవత్సరానికి గాను భారత్ రక్షణ బడ్జెట్ 81 బిలియన్ డాలర్లుగా ఉంది. దీనికి పూర్తి విరుద్ధంగా, పాకిస్థాన్‌లో కేవలం 6.6 లక్షల క్రియాశీల సైనిక సిబ్బంది మాత్రమే ఉన్నారు. భారత్‌తో పోలిస్తే ఇది సగానికి తక్కువ. ఆ దేశ పారామిలిటరీ బలగాల సంఖ్య 2.91 లక్షలు. పాకిస్థాన్ 2025 రక్షణ బడ్జెట్ కేవలం 10 బిలియన్ డాలర్లు మాత్రమే కావడం గమనార్హం.

**ఆయుధ సంపత్తిలోనూ అంతరమే** సైనిక సిబ్బందిలోనే కాకుండా, ఆయుధ సంపత్తి విషయంలోనూ భారత్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తోంది. భారత్ వద్ద 1,437 యుద్ధ విమానాలు, 995 హెలికాప్టర్లు, 7,074 సాయుధ పోరాట వాహనాలు, 11,225 శతఘ్నులు ఉన్నాయి. మరోవైపు, పాకిస్థాన్ వద్ద 812 యుద్ధ విమానాలు, 322 హెలికాప్టర్లు, 6,137 ఏఎఫ్‌వీలు, 4,619 శతఘ్నులు ఉన్నట్లు సిప్రి డేటా తెలుపుతోంది. అయితే, సాయుధ పోరాట వాహనాల విషయంలో ఇరు దేశాల మధ్య అంతరం మరీ ఎక్కువగా లేదని ఈ నివేదిక పేర్కొంది.

**అణ్వస్త్ర సామర్థ్యంలో వ్యత్యాసాలు** అణ్వస్త్ర నిరోధక శక్తి విషయంలో, భారత్ ప్రధానంగా భూమి ఆధారిత ప్రయోగ వేదికలపై ఆధారపడుతుంది. అంతేకాకుండా, గగనతలం నుంచి అణుబాంబులను ప్రయోగించే సామర్థ్యం భారత్‌కు ఉంది. జలాంతర్గాముల ద్వారా అణుదాడి చేసే సామర్థ్యాన్ని కూడా అభివ ృద్ధి చేస్తోంది. భారత్ వద్ద మధ్యంతర శ్రేణి బాలిస్టిక్ క్షిపణులు ఉండగా, ఖండాంతర శ్రేణి క్షిపణిని పరీక్షిస్తోంది. పాకిస్థాన్ కూడా భూమి, గగనతలం ఆధారిత అణుదాడి సామర్థ్యాలను కలిగి ఉంది. మధ్య, స్వల్ప, సమీప శ్రేణి బాలిస్టిక్ క్షిపణులు పాక్ అమ్ములపొదిలో ఉన్నాయి. జలాంతర్గామి నుంచి ప్రయోగించగల అణు సామర్థ్యంగల క్రూయిజ్ క్షిపణుల కొనుగోలు కోసం పాకిస్థాన్ ప్రయత్నిస్తోంది.

**గ్లోబల్ ర్యాంకింగ్స్‌లో భారత్‌దే పైచేయి** ప్రపంచ దేశాల సైనిక శక్తిని అంచనా వేసే 'గ్లోబల్ ఫైర్‌పవర్ ఇండెక్స్' (జీఎఫ్‌పీ) వార్షిక సమీక్ష కూడా భారత్ ఆధిక్యాన్ని స్పష్టం చేస్తోంది. జీఎఫ్‌పీ 'పవర్‌ఇండెక్స్ స్కోర్'లో భారత్ 0.1184 స్కోర్‌తో మెరుగైన స్థితిలో ఉంది. ఈ సూచీలో 0.00 స్కోరు అత్యుత్తమం. 145 దేశాల సైనిక శక్తి ర్యాంకింగ్‌లో భారత్ 4వ స్థానంలో ఉంది. ఇదే సూచీలో పాకిస్థాన్‌కు 0.2513 స్కోరుతో 12వ స్థానంలో ఉంది. అంటే ప్రపంచ సైనిక శక్తి ర్యాంకింగ్‌లో భారత్ కంటే పాకిస్థాన్ మూడు రెట్లు వెనుకబడి ఉంది.

**2019 తర్వాత బలపడిన ఇరు దేశాలు** ఇరు దేశాల మధ్య చివరిసారిగా 2019 ఫిబ్రవరిలో తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. జమ్మూ కాశ్మీర్‌లోని పుల్వామాలో సీఆర్‌పీఎఫ్ కాన్వాయ్‌పై జరిగిన ఆత్మాహుతి దాడికి ప్రతీకారంగా, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ వైమానిక దాడులు నిర్వహించింది. ఈ ఘటన తర్వాత ఇరు దేశాలు తమ సైనిక సామర్థ్యాలను మరింత పెంచుకున్నాయి. సిప్రి నివేదికల ప్రకారం, భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ఆయుధ దిగుమతిదారుగా కొనసాగుతోంది. ప్రధానంగా రష్యా నుంచి ఆయుధాలు కొనుగోలు చేస్తున్నప్పటికీ, అమెరికా, ఫ్రాన్స్, ఇజ్రాయెల్ వంటి దేశాల నుంచి కూడా దిగుమతులను విస్తరించింది. అలాగే, విమాన వాహక నౌకలు, జలాంతర్గాములు, హెలికాప్టర్లతో సహా దేశీయంగా ఆయుధ ఉత్పత్తి సామర్థ్యాన్ని కూడా భారత్ గణనీయంగా పెంచుకుంటోంది.

## కేంద్ర ప్రభుత్వం ఆలోచనను స్వాగతిస్తున్నాం: అసదుద్దీన్ ఒవైసీ

**ఎప్పటినుంచో ఉన్న డిమాండ్ అన్న అసదుద్దీన్**

**వెనుకబడిన వర్గాలకు న్యాయమైన వాటా దక్కాలని వ్యాఖ్య**

**కుల గణనకు కాంగ్రెస్ ఎప్పుడూ వ్యతిరేకమేనన్న బండి సంజయ్**

**తెలంగాణ ప్రభుత్వ కుల గణన సర్వే తప్పుల తడక అని విమర్శ**

**కేంద్రం నిర్వహించే కుల గణన శాస్త్రీయంగా ఉంటుందని వ్యాఖ్య**

**జనాభా ప్రకారం రిజర్వేషన్లలో న్యాయం జరుగుతుందని హామీ**



కులగణన అంశంపై మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. కుల గణన చేపట్టాలనే కేంద్ర ప్రభుత్వ ఆలోచనను ఆయన స్వాగతించారు. ఇది చాలా కాలంగా ఉన్న డిమాండ్ అని, ప్రస్తుత పరిస్థితుల్లో ఇది అత్యవసరమని ఆయన అన్నారు. 2021 నుంచి తాను కూడా కుల గణన చేపట్టాలని కోరుతున్నట్లు గుర్తు చేశారు. స్వతంత్ర భారతదేశంలో ఇలాంటి ప్రయత్నం జరగడం ఇదే మొదటిసారని, కుల గణన అమలులో చొరవ చూపిన ముఖ్యమంత్రులను తాను అభినందిస్తున్నానని తెలిపారు. అయితే, దళిత ముస్లింలకు ఎస్సీ హోదా ఇవ్వడాన్ని, వెనుకబడిన ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని బీజేపీ వ్యతిరేకించిందని ఆరోపించారు. వెనుకబడిన వర్గాలకు విద్య, ఉపాధి అవకాశాల్లో వారి జనాభా ప్రకారం న్యాయమైన వాటా లభించాలని అసదుద్దీన్ ఒవైసీ డిమాండ్ చేశారు.

**కాంగ్రెస్ కులగణనకు వ్యతిరేకి: బండి సంజయ్** కాంగ్రెస్ పార్టీ కుల గణనకు సంపూర? వ్యతిరేకి అని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. హైదరాబాద్‌లో బండి సంజయ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తన పాలనా కాలంలో జనాభా లెక్కల్లో కులాల వారీగా గణన ఎందుకు చేపట్టలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ పార్టీ కుల గణనకు వ్యతిరేకి అనడానికి ఇదే నిదర్శనమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే అంతా తప్పుల తడక అని ఆయన విమర్శించారు. అయితే, ప్రధాని మోదీ నేత ృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించబోయే కుల గణన అత్యంత శాస్త్రీయ పద్ధతిలో జరుగుతుందని పేర్కొన్నారు. ఈ గణన ద్వారా కులాల వారీగా కచ్చితమైన జనాభా లెక్కలు తెలుస్తాయని, తద్వారా జనాభా ఆధారంగా రిజర్వేషన్లలో అందరికీ న్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టడం మోదీ సర్కార్ ఘనతేనని ఆయన చెప్పారు.

## నాసిక్‌లో సినిమా స్టైల్‌లో ఖైదీ పరారీ...

నాసిక్‌లో ఓ హత్య కేసు నిందితుడు అత్యంత నాటకీయ రీతిలో పోలీసుల కళ్లుగప్పి పరారైన ఘటన కలకలం రేపింది. అయితే, పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి 12 గంటల్లోనే అతడిని తిరిగి అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే, భద్రకాళీ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఓ హత్య కేసులో నిందితుడైన క్రిష్ షిండేను పోలీసులు ఏప్రిల్ 29న కోర్టులో హాజరుపరిచారు. విచారణ అనంతరం న్యాయస్థానం అతడికి నాలుగు రోజుల పోలీస్ కస్టడీ విధించింది. రిమాండ్ ఉత్తర్వులు వెలువడిన కొద్ది క్షణాలకే క్రిష్ షిండే తనను పట్టుకున్న ఓ పోలీసు కానిస్టేబుల్‌ను బలంగా పక్కకు నెట్టివేసి కోర్టు ప్రాంగణం నుంచి వేగంగా బయటకు పరుగెత్తాడు. బయట అప్పటికే సిద్ధంగా ఉంచిన ఓ ద్విచక్ర వాహనంపై వెనుక ఎక్కి క్షణాల్లో అక్కడి నుంచి ఉడాయించాడు. ఈ అనూహ్య పరిణామంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే అతడిని వెంబడించారు. కొందరు పోలీసులు కాలినడకన, మరికొందరు బైక్‌లపై వెంబడించినప్పటికీ ఫలితం లేకపోయింది. ఈ ద ృశ్యాలన్నీ అక్కడి సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఓ పోలీసు అధికారి అతడిని పట్టుకునేందుకు ప్రయత్నించి కింద పడిపోయినట్లు కూడా ఫుటేజీలో కనిపించింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసుల భద్రతా వైఫల్యంపై విమర్శలు వెల్లువెత్తాయి. అయితే, పరారైన నిందితుడు క ృష? షిండేను పోలీసులు 12 గంటల వ్యవధిలోనే తిరిగి అరెస్ట్ చేశారు. నిందితుడు పారిపోయేందుకు సహకరించిన బైక్ నడిపిన వ్యక్తిని కూడా గుర్తించే పనిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

## గొప్ప సామాజిక విప్లవకారుడు బసవన్న: కేసీఆర్

**సామాజిక అభ్యుదయవాది బసవేశ్వరుని జయంతి నేడు**

**సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని కేసీఆర్ కితాబు**

**ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమన్న కేసీఆర్**



కుల, వర?, లింగ వివక్షను వ్యతిరేకించి పోరాడిన సామాజిక అభ్యుదయవాది, వీరశైవ లింగాయత్ ధర్మ వ్యవస్థాపకుడు బసవేశ్వరుని జయంతి నేడు. ఈ సందరాన్నీ పురస్కరించుకుని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరేగా ఆయన చేసిన సామాజిక సేవను స్మరించుకున్నారు. ధార్మిక ప్రవచనాలు, వచన సాహిత్యం, వాటి కార్యాచరణ ద్వారా సమానత్వం కోసం పాటుపడిన గొప్ప సామాజిక విప్లవకారుడు బసవన్న అని కేసీఆర్ కొనియాడారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడిన దార్శనిక పాలకుడిగా ప్రజల మన్ననలు అందుకున్నారని అన్నారు. బసవేశ్వరుని ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని చెప్పారు.

## బీఆర్ఎస్ ప్రభంజనం ఖాయం... రాసిపెట్టుకోండి: మాధవరం కృష్ణారావు



రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభంజనం స ృష్టించడం ఖాయమని, ఈ విషయాన్ని రాసిపెట్టుకోవాలని కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం క ృషా?రావు అన్నారు. వరంగల్‌లో ఇటీవల జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం కావడంతో కాంగ్రెస్ నాయకుల్లో భయం పట్టుకుందని ఆయన అన్నారు. కూకట్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వరంగల్ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు లక్షలాదిగా తరలివచ్చారని, దేశంలోనే ఇటువంటి భారీ సభ జరగలేదని క ృషా?రావు అన్నారు. ఈ సభ విజయాన్ని చూసి ఓర్వలేకే కాంగ్రెస్ మంత్రులు బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ ప్రసంగం వినేందుకు వస్తున్న వేలాది వాహనాలను అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు పథకం ప్రకారం అడ్డుకున్నారని దుయ్యబట్టారు. ఎన్నికల సమయంలో అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కానీ వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే తులం బంగారం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, ఆ పార్టీ చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని క ృషా?రావు జోస్యం చెప్పారు.

# మంత్రి నాదెండ్ల చొరవతో తీరిన గిరిజనుల దాహార్తి

**మంత్రి ఆదేశాలతో ఇంటింటికీ త్రాగునీరు సరఫరా చేస్తున్న అధికారులు**

**పులిరాముడిగూడెంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం**

**ఆర్ఓ ప్లాంట్‌కు మంత్రి నాదెండ్ల మనోహర్ హామీ**

ఇటీవల ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ రెండు రోజుల పాటు గిరిజన ప్రాంతాలలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. ఇక, ఈనెల 23న బుట్టాయిగూడెం మండలం పులిరాముడిగూడెం పర్యటించగా అక్కడి ప్రజలు తమకు త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉందని, పరిష్కరించాలని మంత్రిని కోరారు. ఈ విషయంపై మంత్రి స్పందిస్తూ వెంటనే ఆ ప్రాంత గిరిజనుల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూడాలని, అంతవరకూ ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలంటూ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిని, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను మంత్రి నాదెండ్ల ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ముందుగా వెంటనే ఇంటింటికి రక్షిత త్రాగునీటిని ప్రతీరోజు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారంగా గ్రామ పంచాయతీలో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుకు రూ. 2.50 లక్షలు మంజూరు చేసింది. త్వరలోనే పనులు ప్రారంభించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అంతేకాక గిరిజన ప్రాంతాలతో పాటు జిల్లాలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి రూ. 9.71కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. వీటిలో గ్రామ పంచాయతీలకు 15వ ఫైనాన్స్ కింద రూ. 5.01 కోట్లు, మండల ప్రజా పరిషత్తులకు రూ. 2.70 కోట్ల నిధులు ఉన్నాయి. వాటి ద్వారా హ్యాండుపంపుల మరమ్మత్తులు, రక్షిత మంచినీటి పథకాల మరమ్మత్తులు కొనసాగుతున్నాయి. పోలవరం నియోజకవర్గ గిరిజన ప్రాంతాల్లో వాటర్ ట్యాంకుల ద్వారా తాగునీరు అందించేందుకు 15వ కమిషన్ గ్రాంట్ కింద రూ. 41.55 లక్షలు, అలాగే మండల ప్రజా పరిషత్ ఫైనాన్స్ నిధుల కింద రూ. 20 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఇక, ఇచ్చిన మాట ప్రకారం తమ సమస్యను మంత్రి నాదెండ్ల పరిష్కరించడం పట్ల గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గిరిజన ప్రాంతాలలో త్రాగునీటి సమస్యకు లక్షలాది రూపాయలు మంజూరు చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ అసలు, సిసలైన ప్రజాప్రతినిధి అని కొనియాడుతున్నారు. మంత్రికి తమ గ్రామ ప్రజలు జీవితాంతం రుణపడి ఉంటామని, పులిరాముడుగూడెం ప్రజలు క ృతజ్ఞతలు తెలియజేశారు.




## చిన్న బొంపల్లి గ్రామంలో రేషన్ దుకాణాల గురించి టిడిపి వైయస్సార్ ఇరు వర్గాల మధ్య పోటాపోటీ

**మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి** కర్నూలు జిల్లా కోసిగి మండలం చిన్న బొంపల్లి గ్రామం నందు మధ్యాహ్నం 12 గంటల నుంచి వచ్చిన లారీ లో ఉన్న బియ్యాన్ని రాత్రి 8 గంటల అయిన లోడ్ ను దింపలేదు ఎందుకనగా చిన్న బొంపల్లి గ్రామంలో ఉన్నవారు అంటే బీసీ వర్గీయులు టిడిపి వ్యక్తులైనటువంటి వారు మా ప్రభుత్వం వచ్చింది కాబట్టి మేము కూడా రేషన్ వేస్తాము మా ప్రభుత్వం ఉంది కాబట్టి మాకు ఇవ్వాలని అడుగుతున్నాము. మళ్ళీ మీ ప్రభుత్వం వస్తే మీరే తీసుకోవచ్చని మేము అంటున్నాము అని బిసి నాయకులు మాట్లాడుతున్నారు. ఇది ఇలా ఉండగా వైయస్సార్ వర్గీయులు మాత్రం మేము ఎప్పటినుంచో వేస్తున్నాము. ఇంతకు ముందు కూడా పార్టీలు మారిన మేమే వేసాము. అలాగే మా పేర్ల పైన లైసెన్సులు కూడా ఉన్నాయి . అయినా కూడా మీరెందుకు వస్తున్నారని వాళ్లు ప్రశ్నించడం జరిగింది. అలాగే ఇరువర్గాల మధ్యన వాదన జరుగుతుండడంతో పోలీసు వారికి ఈ విషయం తెలిసింది వెంటనే కోసిగి స్టేషన్ పోలీసులు మరియు %వా×% సార్ వాళ్ళు గొడవలు జరుగుతాయేమో అనే భయంతో వారు బొంపల్లి గ్రామానికి వచ్చి ఇక్కడ ఏమి జరిగిందో విచారణ చేసి ఈ విషయాన్ని తెలుసుకోవాలంటే మీరు %వీ=వా% సార్ దగ్గర గాని ఆర్ డి టి సార్ వాళ్ల దగ్గర గాని కూర్చొని ఎవరికీ నిర?యిస్తే ఎవరికి వస్తుందో తెలుసుకోవాలని చెప్పి ఆలోడ్ ఇక్కడే ఇప్పుడు క్రిందకు దింపితే గొడవలు వస్తాయని అలోచించి బియ్యం లోడును రిటర్న్ తీసుకొని వెళ్లడం జరిగింది. అలాగే ఆ లోడ్ను కోసిగి ఎమ్మార్వో దగ్గర లోడ్ ఉంచడం జరిగింది.. ముఖ్యమైనటువంటి బీసీ వర్గం రేషన్ వేయాలనుకున్నవారు 1 గొర్లె నారాయణ..2 కొలిమి లక్ష్మన్న.. మరియు మిగిలిన నాయకులు తుప్పల హనుమంతు మాధవరం పెద్ద ఉసేని గొర్లె భీమరాయుడు, దొడ్డి నర్సింహులు, కౌతాళం ఈశ్వర్ రెడ్డి, (మాజీ సర్పంచ్ )కందుకూరు నరసింహులు, దిద్ది ఆంజనేయ్య,తుప్పల రాజశేఖర్..

## కులగణనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

దేశంలో కులగణన నిర్వహణపై కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర?యం తీసుకుంది. తదుపరి చేపట్టబోయే జాతీయ జనాభా లెక్కల సేకరణతో పాటే కులాల వివరాలను కూడా సేకరించనున్నట్లు స్పష్టం చేసింది. బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం అనంతరం, తీసుకున్న నిర?యాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష?వ్ మీడియాకు వివరిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఎంతోకాలంగా చర్చనీయాంశంగా ఉన్న కులగణన అంశంపై కేంద్రం తన వైఖరిని స్పష్టం చేసింది. అధికారిక జనాభా గణాంకాల సేకరణ ప్రక్రియలోనే కులాల వారీగా వివరాలను నమోదు చేయాలని ప్రభుత్వం నిర?యించినట్లు మంత్రి తెలిపారు. ఇదే సమయంలో, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సొంతంగా చేపడుతున్న కులాల సర్వేలపై ఆయన స్పందించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న సర్వేలలో పారదర్శకత కొరవడిందని కేంద్రం అభిప్రాయపడినట్లు మంత్రి అశ్వినీ వైష?వ్ పేర్కొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com